వానులే గత వారం కోవెలు పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



WANTED DISTRIBUTORS
Introducing VANA
The Purest Sip of Life
₹12
Launching Soon in Stores Near You!
Packed & Marketed by Timberlane Water Products Pvt Ltd
For Distribution enquiry and Bulk Orders pls call +91 98490 55388
timberlanewaterproducts@gmail.com



విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

4-3-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 31 పేజీలు: 10+4 వెల: 6.50




లాస్ ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో ఉత్తమ నటుడిగా అడ్రియన్ బ్రాడీ, ఉత్తమ నటి మైకీ మ్యాడిసన్ ఆస్కార్ అవార్డులు అందుకున్న దృశ్యం

## 'అనోరా'కు ఆస్కార్ అవార్డుల పంట

2లో

ఉత్తమ చిత్రం సహా ఐదు అవార్డులు సాధించిన రష్యన్ చిత్రం

లాస్‌ఏంజెల్స్‌లో డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా వేడుకలు

# గ్రీన్ ఎనర్జీకి పెద్దపీట

### తిరుపతిలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం చంద్రబాబు

### రూ. 1000 కోట్ల పెట్టుబడి, 2 వేల మందికి ఉపాధి

### యేడాదికి 25 టన్నుల ఉత్పత్తి సామర్థ్యం



సోమవారం తిరుపతిలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్‌ను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రీన్ ఎనర్జీ రంగంలో ఉత్తమోత్తమ ప్రయోజనాలు సాధించే దిశలో కార్యచరణను చేపట్టామని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.ఈ రంగంలో భారీగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ఇప్పటికే రూ.లక్షల కోట్లు పెట్టుబడికి బడా పారిశ్రామిక సంస్థలు ముందుకు వస్తున్నాయన్నారు. ఈ క్రమంలో హీరో ఫ్యూచర్ ఎనర్జిస్ మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. తిరుపతిలోని రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్‌లో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లి నివాసం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. హీరో ఫ్యూచర్ ఎనర్జిస్ చేపట్టిన ఈ ప్రాజెక్ట్...పారిశ్రామిక అవసరాల కోసం పీఎన్జీ, ఎల్పీజీతో గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్‌కు సరికొత్త విధానాన్ని అనుసరిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సాంకేతికత కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తుందని, భారతదేశ శక్తి పరివర్తనకు కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుందని వివరించారు. తిరుపతిలో ప్రవేశపెట్టబడిన స్కేలబుల్ మోడల్‌ను ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇంకా దేశవ్యాప్తంగా ఇతర పరిశ్రమల్లోనూ అనుకరించవచ్చని చెప్పారు. ప్రభుత్వం రాష్ట్రంలో >>2



# ఖుషీ.. ఖుషీగా

### ప్రకృతిని ఆస్వాదిస్తూ.. వన్యప్రాణుల ఫొటోలు తీస్తూ..

### గుజరాత్‌లోని 'గిర్' జంగిల్ సఫారీలో విహరించిన ప్రధాని

**అహ్మదాబాద్, మార్చి 3:** ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా ప్రధానిమోడీ గుజరాత్‌లోని జునాగఢ్ జిల్లాలో ఉన్న గిర్ జాతీయ ఉద్యావనంలో జంగిల్ సఫారీ కొనసాగించారు. ప్రస్తుతం గుజరాత్ పర్యటనలో ఉనన మోడీ ఆదివారం రాత్రి గిర్ జాతీయ ఉద్యానవనంలో ఉన్న రాష్ట్ర అటవీశాఖ అతిథిగృహం సింగ్ సదన్‌కు చేరారు.రాత్రి విశ్రాంతి తీసుకుని సోమవారం ఉదయం జంగిల్ సఫారీకి వెళ్లారు. >>2

సోమవారం గుజరాత్‌లోని గిర్ జంగిల్‌లో సింహాలను కెమెరాలో బంధిస్తున్న ప్రధాని మోడీ



గాదె శ్రీనివాసులు నాయుడు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు!

### ఉత్తరాంధ్రలో కూటమి బలపరచిన అభ్యర్థికి షాక్

### పిఆర్‌టియు అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు ఎన్నిక

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితంలో జాప్యం

**విజయవాడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతిని:** ఎపిలో రెండు పట్టభద్రుల శాసనమండలి,ఒక ఉపాధ్యాయ నియోజకవర్గ ఎంఎల్‌సీ స్ధానానికి ఎన్నికల ఓట్లు లెక్కింపు అనుహ్యఫలితాలను ఇచ్చింది.ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎన్నికలో కూటమి బలపర్చిన ఎపిటిఎఫ్ అభ్యర్ధి, పిడిఎఫ్ అభ్యర్ధి ఓటమి పాలయ్యారు, ఇక్కడ పీఆర్టీయు అభ్యర్ధి గాదె శ్రీనివాసులనాయుడు గెలుపొందారు.ఇది కూటమికి ఉహించని షాక్. ఇప్పటికి వరకు లభించిన సమాచారాన్ని గుంటూరు -కృష్ణా ఉమ్మడి జిల్లాలో జరిగిన ఎన్నికల్లోను టిడిపి అభ్యర్ధి నిమ్మగడ్డ రాజేంద్ర ప్రసాద్ ప్రస్తుతం ఎంఎల్‌సి భారీ అధికంగా ఉన్నారు.

ఉమ్మడి గోదావరి పట్టభద్రుల నియోజక వర్గ ఫలితాలు బాగా ఆలప్యం అయ్యేటట్లు ఉంది. ఏపీలోని మూడు శాసనమండలి స్థానాలకు గత 27న ఎన్నికలు జరిగాయి. కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల్లో 69.57 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం ఓటర్లు 3,47,116 మంది ఉండగా, 2,41,502 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్నికల్లో 69.50 పోలింగ్ నమోదైంది. మొత్తం 3,14,984 మంది ఓటర్లకుగానూ 2,18,902 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 92.40 శాతం పోలింగ్ నమోదైంది.

మొత్తం 22,493 మంది ఓటర్లకుగానూ 20,783 మంది ఓటు వేశారు. అత్యధికంగా 5,529 ఓటర్లు కలిగిన విశాఖపట్నం జిల్లాలో 4,829 మంది ఓటు వేశారు. ఇక్కడ 87.34 శాతం పోలింగ్ నమోదైంది. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లోనూ ఓట్ల లెక్కింపు ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభం కానుంది. తొలుత ఒక్కో అభ్యర్థికి లభించిన మొదటి ప్రాధాన్యత ఓటును లెక్కిస్తారు. 50 శాతం ప్లస్ 1 ఓట్లు వచ్చిన వారిని విజేతగా ప్రకటిస్తారు. అలా జరగకపోతే ద్వితీయ ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. తదుపరి ఎలిమి నేషన్ రౌండ్ ఆరంభమవుతుంది. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు >>2



## రాష్ట్రంలో పోసానిపై 17 కేసులు

### కస్టడీ కోరుతూ కడప కోర్టులో పిటిషన్

**రాజంపేట అర్బన్, మార్చి3 ప్రభాతవార్త :** సినీ నటుడు పోసాని కృష్ణ పై రాష్ట్రవ్యాప్తంగా 17 కేసులు నమోదయ్యాయి. ఒకే రోజు మూడు పోలీస్ స్టేషన్‌ల నుంచి పిటి వారెంట్ తో ఆయన్ను అదుపులోకి తీసుకునేందుకు సోమవారం ప్రయత్నించారు. అయితే జైల్లశాఖ ఉన్నతాధికారులు పల్నాడు జిల్లా నరసరావుపేట పోలీసుల అదుపులోకి ఇవ్వాలని ఆదేశించారు. సోమవారం ఉదయం పోసాని అదుపులోకి తీసుకునేందుకు అనంతపురం, >>2

# త్వరలో 16,347 టీచర్ పోస్టులు



సోమవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

### మెగా డిఎస్సీ నిర్వహిస్తామన్న మంత్రి లోకేష్

### స్కూళ్ల ప్రహరీ గోడలకే రూ. 3వేల కోట్లు ఖర్చు

**విజయవాడ మార్చి 3 ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా పాఠశాలల్లో ప్రహరీల నిర్మాణం, డిఎస్సీపై సభ్యులు ద్వారా 16347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి త్వరలోనే ప్రకటన విడుదల చేస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా స్కూళ్ల ప్రహరీ గోడలను పూర్తిచేయాలంటే రూ.3 వేల కోట్లు ఖర్చు అవుతుంది. మన బడి-మన భవిష్యత్తు నినాదంతో ఉపాధి హామీ కింద దశల వారీగా వాటిని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం. డ్రగ్స్ వద్దు బ్రో అనే క్యాంపెయిన్‌ను ఈ ప్రభుత్వం చేపట్టింది. ప్రతి పాఠశాల కాలేజీల్లో ఈగల్ బృందాలను ఏర్పాటు చేస్తున్నాం. పేరెంట్-టీచర్ మీటింగ్‌లో ఇచ్చిన స్టార్ రేటింగ్ ఆధారంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు వేస్తున్నాం. గత ప్రభుత్వం హయాంలో 117 జీవోతో నిరుపేదలకు విద్యను దూరం చేశారు. దీంతో 12 లక్షల మంది విద్యార్థులు విద్యకు దూరమయ్యారు. దీనికి ఓ ప్రత్యామ్నాయంపై సభ్యులతో చర్చించాలని నిర్ణయించాం.

సభ్యుల సలహాలు తీసుకుని ముందుకు వెళతాం రంపచోడవరం నియోజక వర్గంలో 80 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. పాఠశాలల వద్ద సిసిటివిలు లైటింగ్ ఏర్పాటుచేస్తాం. లెర్నింగ్ ఎక్స్‌లెన్స్ ఆఫ్ ఎపి కింద సిఎస్ఆర్ నిధులు తెచ్చి అభివృద్ధి చేయాలనుకుంటున్నాం. డిప్యూటీ >>2

## 3 రాజధానులపై పునరాలోచిస్తాం - మాజీ మంత్రి బొత్స

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధానిపై తమ పార్టీ విధానాన్ని పునరాలోచించుకుంటామని శాసన మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రకటించారు. గతంలో మూడు రాజధానులకు తాము కట్టుబడి ఉన్నామని ప్రకటించిన మాటనిజమేనన్నారు. అప్పటి సందర్భం మేరకు అలా మాట్లాడానన్నారు. అప్పట్లో ఉన్న పరిస్థితులను బట్టి తాము మూడు రాజధానుల వైపు వెళ్లామని బొత్స అన్నారు. రాజధానిపై ఇప్పుడు మా విధానం ఏమిటనేది చర్చించి త్వరలో చెబుతామని స్పష్టం చేశారు. ఈ అంశంపై పార్టీలో సమగ్రంగా చర్చించి తమ నిర్ణయాన్ని వెల్లడిస్తామని బొత్స తెలిపారు. అమరావతి శ్మశానంలా ఉందని గతంలో తాను వ్యాఖ్యానించిన మాట వాస్తవమేనన్న బొత్స, ఆరేళ్ల క్రితం అప్పటి సందర్భాన్ని బట్టి ఆ రోజు నేను అలా మాట్లాడానని అన్నారు. టిడిపి హయాంలో అమరావతి కోసం రూ.6000 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదని దీంతో అమరావతి వల్లకాడులా మారిందన్నారు. ఈ క్రమంలో >>2

# రాష్ట్రంలోని పేదలందరికీ ఇళ్ల స్థలాలు

### గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇస్తాం

### ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షల ఆర్ధిక సాయం: మంత్రి అనగాని



**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో పేదలందరికి నిర్దేశిత నిబంధనలను అనుసరించి ఖచ్చితంగా ఇళ్లల స్ధలాలను అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టంలో ఈ విషయంలో ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన వాగ్దానానికి కట్టుబడి ఉందని తెలిపారు. సోమవారం రాష్ట్ర శాసనమండలిలో వైకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు రాజశేఖర్, హనుమంతురావు తదితరులు అడిగిన ప్రశ్నకు మంత్రి అనగాని సత్య ప్రసాద్ సమాధానమిచ్చారు. అందరికీ ఇళ్ల పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలను అందజేస్తాం. ఇప్పటి వరకు ఇళ్ల పట్టాల కోసం 70, 232 దరఖాస్తులు వచ్చాయి గత ప్రభుత్వం సెంటు స్థలం మాత్రమే ఇవ్వగా మా ప్రభుత్వం రెండు, మూడు సెంట్ల స్థలం ఇస్తోందిఅంతేకాక ఇంటి నిర్మాణానికి 4 లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. జగనన్న ఇళ్ల పథకం పెద్ద కుంభకోణంలా మారిందిలబ్దిదారుల ఎంపికలో పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడ్డారు.

ధనవంతులు, ఉద్యోగులు, పార్టీకార్యకర్తలు, అనుయాయులకు ఇళ్ల పట్టాలు పంచి పెట్టారు. ఇళ్ల పట్టాల కోసం భూముల కోనుగోలు లోనూ పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడ్డారు. ప్రతి పేద వాడికి తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, ఉండడానికి ఇల్లు ఉండాలనేది టిడిపి విధానమని, అందులో భాగంగానే కూటమి ప్రభుత్వం పేదలకు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. గత నెలలో ఇందుకు సంబంధించి జీవో ఇవ్వగా ఇప్పటి వరకు 70,238 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దరఖాస్తుదారులెందరో లెక్క తేలినతర్వాత ప్రభుత్వ భూములు ఉన్న చోట కేటాయింపులు చేస్తామని, ప్రభుత్వ భూములు లేకుంటే >>2

# డిజిటల్ అక్షరాస్యత మరింతగా పెరగాలి

### వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రజలు సమర్థంగా ఉపయోగించాలి

### ఈ నెలాఖరుకు వాట్సప్ ద్వారా 350 సేవలు అందిస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతి పౌరుడూ డిజిటల్ అక్షరాస్యుడిగా మారాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తద్వారా రాష్ట్రాన్ని సంపూర్ణ డిజిటల్ అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా తీర్చి దిద్దాలన్నారు.ఆ దిశగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. పీపుల్స్ పర్సెప్షన్, ఆర్టీజీఎస్ పైన సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ ప్రగతి గురించి సమీక్షించారు. రాష్ట్రంలో ప్రజలందరూ వాట్సాప్ గవర్నెన్స్ సులభంగా ఉపయోగించుకునేలా, ప్రభుత్వం నుంచి ఏ సేవ కావాలన్నా అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా కేవలం తమ ఫోనులో వాట్సాప్‌ద్వారా తమకు కావాల్సిన సేవలుపొందే అవకాశాన్ని ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కల్పిస్తోందన్నారు. దీనిపై ప్రజల్లో ఇంకా కొంత అవగాహన తక్కువగా ఉందని, ప్రజలందరూ సమర్థవంతంగా వాట్సాప్ గవర్నెన్స్‌ను విరివిగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లందరూ ఈ బాధ్యత తీసుకుని తమ జిల్లాలో ప్రజల్లో వాట్సాప్‌గవర్నెన్స్‌ను పెద్ద ఎత్తున ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాలు, సచివాలయ సిబ్బంది ద్వారా ఆయా ప్రాంతాల్లో దీని గురించి ప్రజల్లో అవగాహన పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. వాట్సాప్‌ద్వారా అర్జీలు ఇవ్వొచ్చువాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలు కేవలం ప్రభుత్వం నుంచి సేవలు పొందడమే కాదని, ఫిర్యాదులు, అర్జీలు కూడా పెట్టుకోవచ్చని సిఎం చంద్రబాబు అన్నారు. నిరక్షరాస్యులు కేవలం తమ ఫిర్యాదును వాయిస్ ద్వారా కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వానికి తెలిపే సదుపాయాన్ని త్వరలో కల్పించబోతున్నామని తెలిపారు. వాట్సాప్‌లో క్యూఆర్ కోడ్ ద్వారా కూడా ప్రజలు వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగించుకునే సదుపాయం కల్పించే చర్యలు కూడా వేగంగా చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. డేటా లేక్ ఏర్పాటు చేయడంలో ప్రపంచ వ్యాప్తంగా అనుసరిస్తున్న అత్యుత్తమ ప్రమాణాలను పాటించాలన్నారు.

**నెలాఖరుకు 350 సేవలువాట్సాప్ ద్వారా**

వాట్సాప్ ద్వారా ప్రస్తుతం 200 రకాలైన సేవలు ప్రజలకు అందిస్తున్నామని ఐటీ మరియు రియల్ టైమ్ గవర్నెన్స్ కార్యదర్శి భాస్కర్ కాటంనేని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నెలాఖరులోపు మరో 150 అదనపు >>2

## పుతిన్ కంటే వసలవాదులతోనే ప్రమాదం: డొనాల్డ్ ట్రంప్

5లో



సోమవారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో భేటీ అయిన బెల్జియం రక్షణ మంత్రి థియోఫ్రాంకెన్

# పవన్, చంద్రబాబు కీలక భేటీ

**విజయవాడ,మార్చి 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌లు నేడు కీలక భేటీ నిర్వహించారు. అసెంబ్లీలోని ముఖ్యమంత్రి చంద్రబాబు ఛాంబర్ కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లారు. అసెంబ్లీ హాల్ నుంచి ఇరువురు నేతలు సిఎం ఛాంబర్‌కు వెళ్లారు. రాష్ట్ర బడ్జెట్, వివిధ శాఖలకు కేటాయింపులపై సమావేశంలో చర్చించారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను బ్యాలెన్స్ చేస్తూ కేటాయింపులు ఉన్నాయని పవన్ అభిప్రాయపడ్డారు. మే నుంచి ప్రారంభించే తల్లికి వందనం, అన్నదాత పథకాలపై భేటీలో చర్చకు వచ్చాయి. ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల ఎన్నికపైనా ఇద్దరు నేతల మధ్య చర్చ జరిగింది. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపైనా సమావేశంలో చర్చించినట్లు సమాచారం. అసెంబ్లీలోని చంద్రబాబు ఛాంబర్‌లో ఇరువురు నేతల భేటీ దాదాపు గంట పాటు జరిగింది. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై వారి మధ్య కీలక చర్చ జరిగింది. ఎమ్మెల్సీ ఆశావహులు అసెంబ్లీ లాబీల్లో చక్కర్లు కొడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ పేషీల వద్ద ఆశావహుల కోలాహలం కనిపించింది. పీఠాపురం వర్మ, కెఇ ప్రభాకర్, జవహర్ తనయుడు ఆశిష్, గవిరెడ్డి రామానాయుడు, పీతల సుజాత, మహ్మద్ నజీర్ లు అసెంబ్లీ లాబీల్లో చక్కర్లు కొట్టారు. ఎపిలో 5 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. ఎమ్మెల్సీలైన జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, అశోక్ బాబు, బీటీ నాయుడు, యనమల రామకృష్ణుడుల పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది.

# అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు సీట్ల కేటాయింపుపై ప్రకటన చేసిన డిప్యూటీ స్పీకర్

**విజయవాడ మార్చి3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు,మంత్రులకు స్పీకరు చింతకాయల అయ్యన్న పాత్రుడు సీట్లను కేటాయించారు.సభలో జీరో అవర్ జరుగుతున్న సమయంలోఈ మేరకు సీట్ల కేటాయింపుపై డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ప్రకటన చేశారు. ట్రెజరీ బెంచ్‌గా ముందు వరుసలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇతర మంత్రులకు క్రమంలో సీట్లను కేటాయించారు. అనంతరం ప్రభుత్వం చీఫ్ విప్, విప్‌లకు సీట్లను కేటాయించారు. సీనియారిటీ ప్రాతిపదికన ఎమ్మెల్యేలకు సీట్ల కేటాయింపు చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైకాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్షనేత జగన్‌కు ప్రతిపక్ష బెంచీలో ముందు వరుసలో సీటును కేటాయించారు.

## అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో

# రాష్ట్ర బడ్జెట్ : విప్ యార్లగడ్డ

## విద్యాశాఖకు రూ.31,805 కోట్లు కేటాయింపు

**గన్నవరం(కృష్ణా), మార్చి 3, ప్రభాతవార్త :** అభివృద్ధిలో అట్టడుగుకు చేరిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం శాయాశక్తులా కృషిచేస్తుందని, అందులో భాగంగా రాష్ట్రంలో కుంటు పడిన అభివృద్దిని ముందుకు నడిపిస్తూ అదే సమయంలో పేదలకు సంక్షేమ పథకాల అమలులో ఏమాత్రం లోటు లేకుండా తమ ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించటం తమ ప్రభుత్వ పని తీరుకు నిదర్శనమని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై సోమవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనకబడిన రాష్ట్రాన్ని అనుభవజ్ఞుడైన సిఎం చంద్రబాబు తన దైన శైలీలో ముందుకు తీసుకువెళుతున్నారని, సంక్షోభం నుండి అవకాశాలను సృష్టించటం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యగా ఆయన అభివర్ణించారు. గత ఐదేళ్లు అర్దికమంత్రి పిట్టకథలు చెబుతూ కాలం వెళ్లదీయగా, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.3,23,359కోట్లతో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని, ఇందులో అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగేలా నిధులు కేటాయించటం అభినందనీయమన్నారు. గత ఐదేళ్లలో తీవ్రంగా నష్టపోయిన విద్యా శాఖకు రూ.31,805కోట్లు, గ్రామీణాభివృద్ధిశాఖకు రూ.18,847కోట్లు కేటాయించటం సంతోషకర మన్నారు. బిల్లుల కోసం గ్రామ సర్పంచ్‌లు రోడ్లెక్కిన దుస్థితిని తొలగించేందుకు తమ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పుష్కలంగా నిధులు కేటాయించినట్లు వెంకట్రావ్ చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన తెలుగు భాషాభివృద్ధికి తమ ప్రభుత్వం రూ.10కోట్లు కేటాయించిందని తెలిపారు. మాతృబాష అభివృద్ధికి నిధులు కేటాయించటం తెలుగు ప్రజలందరికీ సంతోషకరమన్నారు. ఈబడ్జెట్‌లో పారిశ్రామిక అభివృద్ధికి, వ్యవసాయరంగానికి నిధులు కేటాయించి రాష్ట్రాబివృద్ధికి కృషిచేస్తున్నట్లు వివరించారు. కాగా గత ప్రభుత్వం జిల్లాల పునర్విభజన హేతుబద్దంగా జరగలేదని, వాటిని సరిచేయాల్సిన బాద్యత తమ ప్రభుత్వంపై ఉందన్నారు. ఉదాహరణకు విజయవాడలో కలిసి పోయి ఉన్న పెనమలూరును కృష్ణాజిల్లాలో చేర్చటం, విజయవాడకు ఆనుకుని ఉన్న గన్నవరం నియోజకవర్గంలో కొంతబాగం కృష్ణాజిల్లా, కొంతబాగం ఎన్‌టిఆర్ జిల్లాలో ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు సభ దృష్టికి తెచ్చారు. ఆదేవిధంగా గన్నవరంలో ఉన్న విమానాశ్రయం పేరు విజయవాడ విమానాశ్రయంగా ఉండగా ఇది కృష్ణాజిల్లాలో ఉండటంతో భద్రతా పరంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని యార్లగడ్డ చెప్పారు. గత ప్రభుత్వంలో తాను కెడిసిసి చైర్మన్‌గా పనిచేసిన కాలంలో బ్యాంకు టర్నోవర్‌ను రూ.5,200కోట్ల నుండి రూ.8వేల కోట్లకు తీసుకువెళ్లటంతోపాటు, వెయ్యిమందికి కొత్తగా ఉద్యోగాలు కల్పించానని, మరో వెయ్యిమందికి ఇంటర్నషిప్ అవకాశం కల్పించి బ్యాంకు అభివృద్ధికి కృషిచేస్తే తనను చైర్మన్ పదవి నుండి తొలగించారని వాపోయారు. పిఏసిఎస్‌లలో పనిచేసే కార్యదర్శులు జీవితాంతం ఒకే చోట పనచేస్తున్నారని, దీని వలన అవనీతి పెరిగిపోతుందని వారిని బదలీలు చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌కు కొత్తగా రిజిస్ట్రేషన్ చట్టం తీసుకురావాలని తద్వారా వెయ్యికోట్ల ఆదాయం వస్తుందని తెలిపారు. కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులకు తెలంగాణాలోని శాసనసభను చేసే అవకాసందర్శించే అవకాశం కల్పించాలని యార్లగడ్డ కోరారు.

# గ్రీన్ ఎనర్జీకి పెద్దపీట

>> గ్రీన్ ఎనర్జీని ముందుకు తీసుకుని వెళ్లేందుకు కీలకంగా తీసుకుంటున్న చర్యలకు మంచి స్పందన లభిస్తున్నాయి. మన ప్రభుత్వం ఏది చేసినా దూరదృష్టితో చేపడుతున్నారు. రాష్ట్రం పారిశ్రామీకరణ దశలో ముందుకు వెళ్లడం వలన భారీ పెట్టుబడులు లభిస్తాయన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధనలో పేర్కొన్నట్టుగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో ఏపీని ప్రపంచ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి ఇది తొలి అడుగు అవుతుందన్నారు. రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 కింద 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని, క్లీన్ ఎనర్జీలో 10 ట్రిలియన్ రూపాయల పెట్టుబడిని సాధిస్తామనే విశ్వాసం ఉందన్నారు. శిలాజ ఇంధనాలపై ఆంధ్రప్రదేశ్ ఆధారపడటం తగ్గించడానికి, 2070 నాటికి భారతదేశం యొక్క నెట్‌జీరో లక్ష్యానికి మద్దతు ఇవ్వడానికి, ముడి చమురు దిగుమతులను తగ్గించడానికి, ఇంధన భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు. గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌తో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ జైత్రయాత్ర మొదలు కావాలని కోరుకుంటున్నాను. రాష్ట్రంలో వాణిజ్యానికి ఉన్న అనుకూల విధానాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి హీరో ఫ్యూచర్ ఎనర్జీస్‌కు సహకారం అందిస్తాయి, అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఎన్నో వనరులు,వినియోగించుకోండి**

విస్తారమైన తీరప్రాంతం, లోతైన సముద్ర ఓడరేవులు, బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌తో ఆంధ్రప్రదేశ్ దేశీయ, ప్రపంచ మార్కెట్ అవసరాలను తీర్చడానికి, గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతులకు కేంద్రంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ అనువైందని ముఖ్యమంత్రి అన్నారు. రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో రెండు వేల మందికి ఉపాధి కల్పించేలా ప్లాంట్ నెలకొల్పడంతో తిరుపతి, చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని చెప్పారు. ప్రాజెక్టుతో ఎన్నో లాభాలురూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ద్వారా రెండు వేల మందికి ఉపాధి కలుగుతుంది. ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తుంది. దీనిని ఏడాదికి 54 టన్నులకు పెంచుకునే అవకాశం ఉంది. ఏడాదికి 206 టన్నుల కార్బన్ డైఆక్సైడ్ ఉద్గారాల తగ్గింపుతో పాటు, వాతావరణంలోకి ఏడాదికి 190 నుంచి 195 టన్నుల ఆక్సిజన్ విడుదల అవుతుంది. మొత్తంమ్మీద 8 శాతం నుంచి 10 శాతం ఉద్గార తగ్గింపు సాధ్యమవుతుంది.

**హీరో ఫ్యూచర్ ఎనర్జీస్**

2012లో స్థాపించిన హీరో గ్రూపు పునరుత్పాదక ఇంధన విభాగం హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ పవన, సౌర, హైబ్రిడ్ ఇంధన వనరుల ఉత్పత్తిపై దృష్టి పెట్టి పర్యావరణ పరిరక్షణకు ప్రయత్నిస్తోంది. భారతదేశం, యుకె, ఉక్రెయిన్, వియత్నాం, బంగ్లాదేశ్‌లో 1.9 బిజూ సామర్థంతో ప్రాజెక్టులను నిర్వహిస్తూ రూ.1,460 కోట్ల వార్షిక ఆదాయం సాధిస్తూ ఈ రంగంలో అవకాశాలను అందిపుచ్చుకుంటోంది. ప్రపంచ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా, 2030 నాటికి సామర్థ్యాన్ని 30 బిజూకి పెంచడానికి 20 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు సంసిద్ధంగా ఉంది.

**రాక్‌మాన్ ఇండస్ట్రీస్**

1960లో స్థాపించిన హీరో గ్రూప్‌లో భాగమైన రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్ అల్యూమినియం డైకాస్టింగ్ భాగాలు, అధునాతన కార్బన్ సంబంధిత ఆటో భాగాల తయారీదారు. లుధియానా, హారిద్వార్, చెన్నై, బవాల్, సూరత్, వడోదర, తిరుపతి ప్లాంట్లతో రూ.2,390 కోట్ల వార్షిక ఆదాయం కలిగి ఉంది. ఏరోస్పేస్, హై ఎండ్ ఆటోమోటివ్ రంగాల్లోకి ప్రవేశించింది. ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ ఎండీ, చైర్మన్ రాహుల్ ముంజల్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ గ్లోబల్ సీఈవో శ్రీవాత్సన్ అయ్యర్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ ఎండీ ఉజ్వల్ ముంజల్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ సిఇఒ కౌసిక్ మన్నా, ఒహ్మియం సిఇఒ ఆర్నే బాలంటైన్ పాల్గొన్నారు.

# మరింతగా పెరగాలి

>> సేవలు కల్పిస్తామని తద్వారా వాట్సాప్ ద్వారా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు 350కి చేరుతాయన్నారు. తదుపరి దశలో మొత్తం 500 సేవలు కల్పిస్తామన్నారు. మే నెలలో మొదటి దశ డేటా లేక్ ఏర్పాటు పూర్తి చేస్తామని వివరించారు. అలాగే రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సును పెద్ద ఎత్తున ఉపయోగించుకుని ఒన్ స్టేట్ ఒన్ యాప్ విధానంలో ప్రజలకు అన్ని సేవలు కేవలం ఒక ప్లాట్‌ఫాంలో లభించేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

అన్నా క్యాంటీన్లలో భోజనం రుచికరంగా ఉందని ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమీక్ష సమావేశంలో పీపుల్స్ పర్సెప్షన్‌పై సిఎంకు అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. అన్న క్యాంటీన్ల నిర్వహణపై 90 శాతం ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అధికారులు తెలియజేశారు. అలాగే పింఛను పంపిణీపైన కూడా ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఎక్కడైతే ప్రజలు అసంతృప్తి ఎక్కువగా వ్యక్తం చేశారో అక్కడ సమస్యలు ఏంటీ అనేది తెలుసుకుని వాటిని పరిష్కరించాలన్నారు.



సోమవారం గుజరాత్‌లోని గిర్ నేషనల్ పార్క్ వద్ద ఎకోగైడ్లు, ట్రాకర్లతో ముచ్చటిస్తున్న ప్రధాని మోడీ

# ఖుషీ.. ఖుషీగా

>> మోడీ సఫారీ దశలో ఉండగానే నేషనల్‌పార్కులో సింహాలు సూర్యరశ్మిని ఆస్వాదిస్తూ కనిపించాయి. ఆ దృశ్యాలను తనచేతిలోని కెమెరాలో బంధిస్తూ ముందుకు సాగారు. మధ్యలో ఒక చోట జీపును ఆపించి ప్రధానమంత్రి పలాష్ పువ్వుకోసారు. వసంతకాలంలో మాత్రమే ఈపువ్వులు విరబూస్తాయి. ఈ విశేషాలు చెపుతూ వన్యప్రాణులను సంరక్షించి వాటి వైవిద్యాన్ని కాపాడాలని ప్రధాని మోడీ సోషల్ మీడియాలో ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈభూమిపై జీవవైవిధ్యం,వన్యప్రాణులు కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. ఈ రోజు ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా ఈ భూమి అద్భుత జీవవైవిధ్యాన్ని కాపాడటానికి మన అంకితభావాన్ని ప్రకటిద్దాం అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని ప్రధాని అన్నారు. ఈ జాతుల భవిష్యత్తును రక్షించాలి. వన్యప్రాణులను రక్షించడంలో భారత దేశంచేస్తున్న కృషినిచూసి తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. గిర్ జాతీయ ఉద్యానవనంలో ఆసియా సింహాలకు సంబంధించిన ప్రాజెక్ట్ లయన్ కోసం కేంద్రప్రభుత్వం రూ.2900 కోట్లు మంజూరుచేసింది. ఈనిధిద్వారా ఆసియా సింహాల సంరక్షణ పనులు జరుగుతాయి. ప్రస్తుతం ఆసియా సింహాలు కేవలం గుజరాత్‌లోనే ఉన్నాయి. ఇవి తొమ్మిది జిల్లాల్లోని 53 తాలూకాల్లో సుమారు 30వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నివసిస్తున్నాయి. జునాగఢ్ జిల్లాలోని న్యూపిపాలియాలో వన్యప్రాణులకోసం జాతీయ రిఫరెల్‌సెంటర్‌కూడా నిర్మిస్తున్నారు. వన్యప్రాణులను ట్రాక్‌చేయడానికి గిర్ నేషనల్‌పార్కులో ఒక పర్యవేక్షణ కేంద్రం ఆసుపత్రిని నిర్మించారు. లయన్ సఫారీ ఆస్వాదించిన తర్వాత జాతీయ వన్యప్రాణి బోర్డు ఏడో సమావేశానికి ప్రధాని మోడీ అధ్యక్షత వహించారు.

# 3 రాజధానులపై పునరాలోచిస్తాం

>>అక్కడికి వెళ్లి ఏం చేస్తామని గతంలో తాను మాట్లాడానని బొత్స అన్నారు. రాగద్వేషాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు వ్యవహరించాలని, అధికార పార్టీకే పని చేయాలని సాక్షాత్తూ సిఎం మాట్లాడటం సరైంది కాదని బొత్స అన్నారు. సోషల్ మీడియాలోనూ ప్రచారం జరుగుతోందని, సిఎంఒ నుంచి స్పందన ఇవ్వాలని తాను కోరితే స్పందించలేదని తెలిపారు. రుషికొండలో అవినీతి జరిగిందని అంటున్నారని మరి అలాంటప్పుడు రుషికొండ భవనం కట్టిన కాంట్రాక్టర్‌కు ఎందుకు బిల్లులు చెల్లించారో చెప్పాలని డిమాండ్ చేశారు. రుషికొండలో అవినీతి అక్రమాలు జరిగాయనుకుంటే విచారణ జరపాలని బొత్స డిమాండ్ చేశారు.

# త్వరలో 16,347 టీచర్ పోస్టులు

>> సిఎం పవన్ కల్యాణ్ ఎలా సిఎస్ఆర్ ద్వారా అభివృద్ధి చేస్తున్నారో అలా మనం కూడా చేద్దాం అని లోకేశ్ పిలుపునిచ్చారు. మెగా డిఎస్సీపై వైఎస్సార్సీ సభ్యులు అడిగిన ప్రశ్నపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ ఆ పార్టీ సభ్యులు హాజరుకానప్పటికీ తాను సమాధానమిస్తానని సభాపతి స్థానంలో ఉన్న డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజుకు తెలిపారు. దీనిపై రఘురామ స్పందిస్తూ టివిలో అయినా వైకాంగ్రెస్‌పార్టీ సభ్యులు సమాధానం చూసుకుంటారని చెప్పగా అలా చేస్తే టివిలు పగిలిపోతాయి అని లోకేశ్ నవ్వుతూ వ్యాఖ్యానించారు.

# అనూహ్య ఫలితాలు!

>> తొలుత వెలువడనున్నాయి. పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓట్లు ఎక్కువగా ఉన్నందున ఫలితాలు అలస్యం అయ్యే అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పది మంది బరిలో ఉన్నా ప్రధాన పోటీ యుటిఎఫ్, పలు ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరి, బిజెపి మద్దతునిచ్చిన పిఆర్‌టియు అభ్యర్థి గాదె శ్రీనివాసులనాయుడు, టిడిపి, జనసేన మద్దతునిచ్చిన ఎపిటిఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ మధ్యనే ఉంది. విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీ ఇంజరింగ్ కాలేజీలో కౌంటింగ్ జరగనుంది. తొలి ప్రాధాన్యతా ఓటులోనే ఫలితం వచ్చేస్తే సాయంత్రం నాలుగు గంటల్లోపే విజేత ఎవరో తేలిపోతుందని అధికారులు అంటున్నారు. లేనిపక్షంలో ఫలితం వచ్చే సరికి రాత్రి ఎనిమిది గంటలు దాటచ్చని చెబుతున్నారు. ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెలీ స్థానానికి 35 మంది బరిలో నిలిచారు. ప్రధాన పోటీ పిడిఎఫ్ అభ్యర్థి డి.వీరరాఘవులు, టిడిపి కూటమి అభ్య,ర్థి పి.రాజశేఖరం మధ్య ఉంది. కౌంటింగ్ ఏలూరులోని పిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జరగనుంది. కృష్ణాగుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి మొత్తం 25 మంది బరిలో నిలిచారు. వారిలో ప్రధాన పోటీ పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావు, టిడిపి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మధ్య నెలకొంది. గుంటూరులోని ఎసి కాలేజీలో కౌంటింగ్ జరగనుంది. ఈ రెండు స్థానాల్లో ఫలితాలు అలస్యం అమ్యే అవకాశం ఉందని చెప్తున్నారు.

# వాతావరణ ఆధారిత సంస్కరణలపై కేంద్ర శాఖతో రాష్ట్రం ఒప్పందం

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** వాతావరణ ఆధారిత సంస్కరణలు, జాతీయ స్థాయిలో బలోపేతంపై కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరుగుతున్న 12 వ ఆసియా పసిఫిక్ ఉన్నతస్థాయి ప్రాంతీయ సర్క్యులర్ ఎకానమీ ఫోరం సదస్సులో ఈ ఒప్పందంజరిగింది.కేంద్ర గృహ నిర్మాణం,పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సదస్సుకు పలు దేశాల ప్రతినిధులతో పాటు ఏపీ ప్రతినిధులు హాజరయ్యారు.కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ చేతుల మీదుగా రాష్ట్ర మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్ రెడ్డి చైర్మన్ పట్టాభిరాం ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు.సమీకృత వ్యర్థాల నిర్వహణ,వాతావరణ సంస్కరణలు,పర్యావరణ పరిరక్షణ,సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడంపై ఈ సదస్సులో ప్రధానంగా చర్చిస్తున్నారు.సంస్కరణలు,పర్యావరణ పరిరక్షణ,సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడంపై ప్రధానంగా చమ్మూడు రోజుల పాటు జరుగుతున్న సదస్సుకు రాష్ట్రం నుంచి హాజరైన మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్,స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్ రెడ్డి,స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ రాజస్థాన్ లోని జైపూర్ లో 12 వ ఆసియా పసిఫిక్ ఉన్నతస్థాయి ప్రాంతీయ రెగ్యూల ఎకానమీ ఫోరం సదస్సుకేంద్ర గృహ నిర్మాణం,పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సదస్సుసమీకృత వ్యర్థాల నిర్వహణ,వాతావరణ సంసమూడు రోజుల పాటు జరుగుతున్న సదస్సులో మంత్రి నారాయణ మంగళవారం మొదటి రోజు వేస్ట్ మేనేజ్మెంట్ పై ఎక్కువగా చర్చ జరిగింది.. జపాన్ దేశంలో వ్యర్థాల నిర్వహణ,అక్కడ ఉపయోగిస్తున్న సాంకేతికత పై ఆదేశపు అధికారులతో స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టభిరాంచర్చించి వివరాలు తెలుసుకున్నారు.

# పేదలందరికీ ఇళ్ల స్థలాలు

>> ప్రయివేట్ భూములనయినా సేకరించి ఇళ్ల పట్టాలు ఇస్తామని చెప్పారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వం 30 లక్షల పైగా ఇళ్ల పట్టాలు ఇచ్చిందని చెప్పగా దాన్ని మంత్రి అనగాని ఖండించారు. 22 లక్షల పట్టాలు మాత్రమే ఇవ్వగా అందులో ఏడు లక్షల మంది ఆ పట్టాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ముందుకు రాలేదని, వీరంతా ఎవరని ప్రశ్నించారు. వీరు నిజంగా అర్హులైతే రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ఎందుకు ముందుకు రాలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం సెంటు స్థలం మాత్రమే ఇవ్వగా మా ప్రభుత్వం రెండు, మూడు సెంట్ల స్థలం ఇస్తోందన్నారు. అంతేకాక ఇంటి నిర్మాణానికి 4 లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందిస్తోందని, గత ప్రభుత్వం కేవలం రెండున్నర లక్షల రూపాయలను మాత్రమే, అది కూడా కేంద్ర ప్రభుత్వం నిధులనే ఇచ్చారని చెప్పారు. జగనన్న ఇళ్ల పథకం పెద్ద కుంభకోణంలా మారిందన్నారు. లబ్దిదారుల ఎంపికలో పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడ్డారన్నారు. ధనవంతులు, ఉద్యోగులు, పార్టీ కార్యకర్తలు, అనుయాయులకు ఇళ్ల పట్టాలు పంచి పెట్టారన్నారు. ఇళ్ల పట్టాల కోసం భూముల కొనుగోలు లోనూ పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడ్డారన్నారు. నివాసయోగ్యం కాని భూములను, శశ్మానాలు, డంపింగ్ యార్డులు పక్కనున్న భూములను, వర్షం వస్తే మునిగిపోయే భూములను రెండింతలు, మూడింతలు అధిక ధరలకు ప్రభుత్వంతో కొనిపించారన్నారు. మొత్తం 10,500 కోట్ల రూపాయలతో 26 వేల ఎకరాల ప్రయివేట్ భూములను కొనుగోలు చేశారన్నారు. ఇందులో నుండి వేల కోట్ల రూపాయలు వైసీపీ నేతలు, కార్యకర్తల జేబుల్లోకి వెళ్లాయని ఆరోపించారు. అయితే జగనన్న ఇళ్ల పథకంలో జరిగిన అవకతవకలన్నింటీని నిగ్గు తేలుస్తామని అన్నారు.చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మాత్రం పేదలకు మేలు చేయాలనే లక్ష్యంతోనే అందరికీ ఇళ్ల పథకాన్ని చేపట్టిందని తెలిపారు. అర్హులైన ప్రతి పేద వాడికి ఇంటి పట్టా ఇచ్చి ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

# పోసానిపై 17 కేసులు

>> పలనాడు జిల్లా నరసరావుపేట ,అల్లూరు జిల్లాకు చెందిన పోలీసులు రాజంపేటకు వచ్చారు. రాజంపేట సబ్ జైలు అధికారి మల్రెడ్డిని సంప్రదించారు. ఆయన ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో నరసరావుపేట పోలీసులు ఆయన అదుపులోకి తీసుకొని తరలించారు. మరోవైపు పోసానినీ విచారించేందుకు మూడు రోజుల కష్టడీకి ఇవ్వాలని కడప కోర్టులో ఓబులవారిపల్లి పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. రైల్వే కోడూరు న్యాయమూర్తి సెలవులో ఉండడంతో కడప కోర్టును ఆశ్రయించారు. పోసాని తరఫున న్యాయవాదులు కూడా బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. రెండు పిటిషన్లపై కోర్టు విచారణ బుధవారానికి వాయిదా వేసింది. రాష్ట్రవ్యాప్తంగా పోసానిపై దాఖలైన కేసులను పరిశీలిస్తే ఇప్పట్లో ఆయన పోలీసుల నుంచి తప్పించుకునేటట్లు కనిపించడం లేదు.

## వారం - వర్జ్యం

తేది : 04-03-2025, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
శుక్ల పంచమి మ.3.17
భరణి రా.2.37
వర్జ్యం మ.1.20-2.48
దు.ఉ.8.55-9.42, 2) రా.11.07-11.54
శుభసమయం : ఉ.11.00-11.30, సా.5.15-6.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఊహించని ప్రయాణాలు లాభిస్తాయి.

**మిథునం:** కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**కర్కాటకం:**బంధువులతో ఏర్పడిన వివాదాలు నిదానంగా పరిష్కరించు కొంటారు. ధనలాభం.

**సింహం:** రుణాలు చేయాల్సి పరిస్థితులు ఏర్పడుతాయి. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**కన్య :** పనులలో జాప్యం జరిగిన నిదానంగా పూర్తి చేస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**తుల :** బంధువులతో ఏర్పడిన వివాదాలు చికాకులు పెడతాయి. విలువైన వస్తువులు జాగ్రత్త అవసరం.

**వృశ్చికం:** పనులలో విజయం సాధిస్తారు. ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**ధనుస్సు:** దూరపు బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. కొత్త విద్యలపై ఆసక్తి చూపుతారు.

**మకరం:** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు.

**కుంభం:** దూరప్రయాణాలలో తొందరపాటు వద్దు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం, ఔషధ సేవనం.

**మీనం :** పనులలో జాప్యం జరిగిన పట్టుదలతో పూర్తి చేస్తారు. రుణబాధలు తప్పవు. జాగ్రత్త అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'అనోరా'కు ఆస్కార్ అవార్డుల పంట

**కాలిఫోర్నియా, మార్చి 3:** ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేక్షకులు, అభిమానులు అత్యంత ఉత్కంఠతో ఎదురుచూసే ఆస్కార్ అవార్డుల ప్రధానోత్సవం కాలిఫోర్నియాలోని డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగింది. లాస్‌ఏంజెల్స్‌లోని ఈ థియేటర్ వేడుకలకు తారలతోపాటు టెక్నీషియన్లు అందరూ కూడా హాజరయ్యారు. ఉత్తమ సహాయనటుడితో మొదలైన అవార్డుల ప్రధానోత్సవం ఉత్తమ చిత్రంతో ముగిసింది. ఆస్కార్ వేడుకల్లో 'అనోరా' అనే ప్రేమకథా కావ్యం పేరు మారుమోగిపోయింది. ఉత్తమ చిత్రం, ఉత్తమనటి, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ స్క్రీన్‌ప్లే, ఉత్తమ ఎడిటింగ్ విభాగాల్లో పురస్కారాలను అందుకుంది. రెడ్‌రాకెట్, ది ఫ్లోరిడా ప్రాజెక్ట్ వంటిచిత్రాలను తీసిన సీన్‌బేకర్ 'అనోరా'కు దర్శకత్వం వహించారు. మైకీ మ్యాడిసన్, మార్క్ ఎడిల్జియన్,యురాబోరిసావ్ ప్రధానపాత్రల్లో నటించారు. గత ఏడాది అక్టోబరులో విడుదలయి బాక్సాఫీస్‌వద్ద ఘనవిజయం అందుకుంది.

కథా చిత్రానికి వస్తే అనోరా అనేది ఒక వేశ్యకథ. రొమాంటిక్ కామెడీ డ్రామా నేపథ్యంలోనే తెరకెక్కించారు. రష్యాకి చెందిన కోటీశ్వరుడైన కుర్రాడు చదువుకోడానికి అమెరికా వస్తాడు. అక్కడ 23 ఏళ్ల వేశ్యని కలుస్తాడు. ఆమెతో ప్రేమలో పడిపోతాడు. పెళ్లికూడాచేసుకుంటాడు. ఈ విషయం తెలిసిన కుర్రాడి తల్లి తండ్రులు పెళ్లిని అంగీకరించరు. తమ కుమారుడిని రష్యాకు తీసుకెళ్లిపోతారు. దీనితో వేశ్య ఏంచేసింది. ఆతడిని వదిలేస్తుందా అనేది మిగిలిన స్టోరీ. ఆరుమిలియన్ డాలర్లు అంటే రూ.52కోట్లతో ఈచిత్రం రూపొందిస్తే ఊహించనిరీతిలో 41 మిలియన్ డాలర్లు అంటే సుమారు 358 కోట్లు వసూళ్లు రాబట్టింది. విడుదలకుముందే పలు అవార్డులు, రివార్డులు అందుకుంది. కేన్స్ ఫిలింఫెస్టివల్‌లో ఈచిత్రానికి ప్రశంసలు దక్కాయి. పామ్‌డి ఓర్ అవార్డును సీన్‌బేకర్ అందుకున్నాడు. నేషనల్ బోర్డ్ ఆఫ్ రివ్యూ రూపొందించిన 10 అత్యుత్తమ చిత్రాల జాబితా 2024లో కూడా అనోరా చోటు దక్కించుకోవడం విశేషం. రెండుబ్రిటిష్ అకాడమీ ఫిలిం అవార్డులను కూడా అందుకుంది ఇపుడు ఆస్కార్ వేడుకల్లో సత్తాచాటిప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ఇక వివిధ అవార్డుల స్థాయికి వస్తే ఉత్తమ సహాయనటుడుగా దిరియల్ పెయిన్ చిత్రంలోనటించిన కీరన్‌కైల్ కల్కిన్‌కు దక్కింది. ఉత్తమ సహాయనటిగా ఎమిలియా పెరెజ్ నటి జోసల్దానా, ఉత్తమ స్క్రీన్‌ప్లేకు సీన్‌బేకర్ అనోరా చిత్రా నికి వచ్చింది. ఉత్తమ అడాప్టెన్ స్క్రీనప్లేపరంగా పీటర్‌స్ట్రాగన్‌కు కాంక్లేవ్‌చిత్రంలో వచ్చింది. ఉత్తమ కాస్ట్యూమ్ డిజైన్‌గా పాల్‌తేజ్‌వెల్‌కు విక్డ్ చిత్రంలో లభించింది. ఉత్తమ మేకప్ హెయిర్‌స్టైల్‌లో ది సబ్‌స్టాన్స్, ఉత్తమ ఎడిటింగ్ (సీన్‌బేకర్) అనోరా, ఉత్తమ సినిమాటోగ్రఫీ లాల్‌క్రాలేకు ది బ్రూటలిస్ట్ సినిమాలో లభిం చింది. కాగా ఉత్తమ సౌండ్‌కు డ్యూన్ చిత్రలో పార్ట్2కు లభించింది. ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ డ్యూన్ పార్ట్2, ఉతమత ఒరిజినల్‌సాంగ్ ఎమిలియా పెరెజ్‌కు ఎల్‌మాల్‌లో వచ్చింది. ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిలిం విభాగంలో వాల్టర్ సాల్లెస్‌కు ఐయామ్ స్టిల్‌హియర్ చిత్రానికిగాను లభించింది.ఉత్తమ ఒరిజినల్ స్కోరు డాని యల్ బ్లూబ్‌బెర్గ్‌కు ది బ్రూటలిస్టు చిత్రానికి లభించింది.ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ విక్డ్‌కు రాగా ఉత్తమ లైవ్ యాక్షన్ షార్ట్‌ఫిలింగా ఐయామ్ నాట్ ఏరోబోకు లభించింది. ఇక ఉత్తమడాక్యుమెంటరీ షార్ట్‌ఫిలింగా ది ఓన్లీ గర్ల్ ఇన్‌ది ఆర్కెస్ట్రా, ఉత్తమ డాక్యుమెంటరీ ఫీచర్‌ఫిలిమ్ నో అదర్ ల్యాండ్; ఉత్తమ యానిమేటెడ్ ఫీచర్‌ఫిలిం ఫ్లో, ఉత్తమ యానిమేటెడ్ షార్ట్‌ఫిలిం ఇన్‌ది షాడో ఆఫ్‌ది సైప్రస్‌లకు లభించాయి.



# ఆదివాసీల ప్రయోజనాలకు ఆర్థిక ప్రణాళికలో ప్రాధాన్యత

## - మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

**విజయవాడ,మార్చి 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆదివాసీ,గిరిజన వర్గాల ప్రయోజనాలకు ఏపీ ఆర్థిక ప్రణాళికలో పూర్తి ప్రాధాన్యతను ఇచ్చారని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. ఆమె టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడుతూ 2025- 26 ఆర్థిక సంవత్సరానికి రూ.3,22,359 కోట్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా, గిరిజన సంక్షేమ శాఖకు రూ.8,159 కోట్లు, మహిళా శిశు సంక్షేమశాఖకు రూ.4,332 కోట్లు కేటాయించడం పట్ల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గారు హర్షం వ్యక్తం చేశారు.విద్యకు రూ.31, 805 వైద్యంకు రూ.19,264, వ్యవసాయ రంగానికి రూ.13,487 పెద్ద పీట వేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఇంతటి కష్టకాలంలో కూడా ఇంత మంచి బడ్జెట్, అభివృద్ధికి చిరునామాగా నిలిచిన బడ్జెట్ ను తయారు చేయడం ఒక్క చంద్రబాబు నాయుడు మాత్రమే సాధ్యంమంత్రి మాట్లాడుతూ, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమాన్ని కేంద్రబిందువుగా పెట్టుకుని ప్రజల అభివృద్ధి కోసం సమ తుల్యమైన బడ్జెట్‌ను రూపొందించారని అభినందించారు.గిరిజన సంక్షేమంపై ప్రత్యేక దృష్టి గిరిజన సంక్షేమశాఖకు ఈసారి గణనీయమైన నిధులు కేటాయించడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరింత వేగవంతం అవుతాయని మంత్రి సంధ్యారాణి తెలిపారు. గిరిజనుల ఆర్థిక స్వావలంబన, సాంకేతికత అనుసంధానం, ఉద్యోగావకాశాల పెంపు వంటి రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని ఆమె స్పష్టం చేశారు..మహిళా శిశు సంక్షేమంపై అభినందన మహిళలు, చిన్నారుల భద్రత, అభివృద్ధి కోసం భారీగా నిధులు కేటాయించినందుకు చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. మహిళా సాధి కారత, ఆర్థిక స్వతంత్రత, బాలికల విద్య కోసం ప్రభుత్వం అమలు చేయబోయే పథకాలు రాష్ట్రంలోని మహిళల భవిష్యత్తును మరింత మెరుగుపరుస్తాయని ఆమె తెలిపారు. ఈ బడ్జెట్‌తో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, ప్రజలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గారు తెలిపారు. సంక్షేమ పథకాలను సమర్థంగా వినియోగించుకుని, ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని మంత్రి కోరారు.



## కేడియగం వాహనంపై స్వామి అమ్మవార్ల దివ్యదర్శనం

**శ్రీకాళహస్తి,మార్చి 3 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం స్వామి అమ్మవార్లు కేడియగం వాహనంలో పట్టణ ప్రజలు దర్శనమిచ్చారు.ఉత్సవాలంటే పట్టణంలోని స్థానికులకు ప్రతి రోజూ దేవుని దర్శించుకునే పండగలా భావిస్తారు. అయితే ఆలయంలో కొత్త లైటింగ్‌తో కొత్త అందాలు సంతరించుకుంటున్నాయి. సోమవారం ఉదయం నుంచి ఆలయంలో ధార్మిక కార్య క్రమాలు చేపట్టారు. ఆలయ ఇఒ టి.బాపిరెడ్డి, డెప్యూటి ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డిల పర్యవేక్షణలో కార్యక్రమాలు సజావుగా సాగించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజూ స్వామి అమ్మవార్లు ఉదయం రాత్రి భక్తులకు దర్శనమివ్వటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం స్వామి అమ్మవార్లను అలంకార మండపంలో చక్కగా సూరిగురుకుల్, రాజేష్ గురుకుల్,నిరంజన్ ముస్తాబు చేసారు. ఆలయ ధర్మకర్తల మాజీ మండలి చైర్మెన్ కోలా ఆనంద్‌కుమార్ ముఖ్యఅతిధిగా హాజరు కాగా పూజలు జరిపి హారతులిచ్చి ఉత్సవానికి తరలించారు. పంచమూర్తుల గ్రామోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. ఉత్సవం ముందు కోలాటాలు సాగుతుండగా సంప్రదాయబద్ధంగా ఉత్సవం సాగింది.తేరువీధిలోని వాహనాల మండపం నుంచి ఆలయ ఇన్స్పెక్టర్ హరియాదవ్, రాజాల పర్యవేక్షణలో నాలుగు మాడవీధుల్లో ఉత్సవం సాగింది,

# తిరుమల సమాచారం

## టిటిడికి ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాల విరాళం

**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారిపై భక్తి విశ్వాసంతో దాత రెండు ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలను విరాళం ఇచ్చారు. తిరుపతి ఏఎంఆర్‌డి బిల్డర్స్ ఎండిలు మారుతీ నాయుడు,దేవేంద్ర నాయుడు ఇద్దరు కలసి 2.28 లక్షల రూపాయలు విలువైన రెండు బజాజ్ ఎలక్ట్రిక్ స్కూటర్‌లను విరాళంగా అందజేశారు. ఆలయం ముందు సోమవారం ఉదయం పూజలు నిర్వహించి వాహనాల తాళాలను ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథంకు అందజేశారు.



## పూర్ణాహుతితో శాస్త్రోక్తంగా బాలాలయం



**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతి అలిపిరి పాదాల మండపం శ్రీవేంకటేశ్వర స్వామి, లక్ష్మీ నారాయణ స్వామి ఆలయాల్లో సోమవారం బాలాలయం శాస్త్రోక్తంగా జరిగింది. ఇక్కడే గోదా అమ్మవారి ఆలయంలో అష్టబంధనం కారణంగా మూడురోజులుగా బాలాలయం కార్యక్రమం పూర్ణాహుతితో ముగిసింది. అంతకుముందు ఉదయం 8గంటలక యాగశాల వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, కుంభప్రదక్షణ జరిగింది. ఉదయం మేష లగ్నంలో బాలాలయం సంప్రోక్షణం నిర్వహించారు. ఆలయంలో మహాసంప్రోక్షణ నిర్వహించేవరకు భక్తులు బాలాలయంలో స్వామివారిని దర్శించుకోవచ్చు. గర్భాలయంలో జీర్ణోద్ధారణ కోసం బాలాలయం చేపడతారు. ఆలయంలోని ముఖమండపంలో నమూనాలయం ఏర్పాటుచేసి మూలవర్ల చిత్ర పటాలను ఏర్పాటు చేశారు.

నిత్యకైం కర్యాలన్నీ ఇక్కడే నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒశాంతి, ఎఇఒ ముని కృష్ణారెడ్డి, తిరుమల ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, వైఖానస ఆగమ సలహాదారుడు సీతారామాచార్యులు, రుత్వికులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా సాగుతున్న ఉద్యోగుల క్రీడలు



**తిరుమల, మార్చి3 ప్రభాత వార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ టిటిడిలో పనిచేస్తున్న ఉద్యోగులకు నిర్వహించిన వార్షిక క్రీడాపోటీలు హోరాహోరీగా సాగు తున్నాయి. సోమవారం ఉద్యోగులు ఇండోర్ గేమ్స్‌లో తమ ప్రతిభను చూపెట్టారు. అధికారులు,ఉద్యోగులు తమ హోదాను మరిచి అందరూ ఐక్యంగా,ఉత్సాహంగా ఆటల్లో పాల్గొంటున్నారు. సోమవారం క్రికెట్,టేబుల్ టెన్నిస్,క్యారమ్స్ ,చెస్ వంటి పోటీల్లో పాల్గొన్నారు. టిటిడి బాల్‌బ్యాట్‌మింటన్ విజేతగా చీర్ల కిరణ్ జట్టు నిలిచింది.

# దర్శన టిక్కెట్ ఉంటేనే తిరుమలలో గదులు

## - పారదర్శకంగా విఐపిలకు వసతి కేటాయింపు - నూతన విధానంతో మెరుగైన ఫలితాలు

**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తులకు సామాన్యుల నుండి విఐపిల వరకు సులభంగా వసతి కేటాయింపును మరింత పారదర్శకం చేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయం తీసుకుంది. ఇందుకు కొండకు వచ్చిన భక్తులు ఖచ్చితంగా ఏదేని దర్శన టిక్కెట్ కలిగి ఉంటేనే గదులు కేటాయించేలా ఇప్పటికే వసతి కల్పన విభాగం అప్లికేషన్ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేశారు. గత ఫిబ్రవరి 1వ తేదీ నుండి ఈ నూతన విధానం తిరుమలలో అమలవుతోంది. తిరుమలలో మొత్తం 7,500వరకు గదులు ఉన్నాయి. ప్రముఖులు, ముఖ్యులు బసచేసే పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలో 670గదులు, ముఖ్యులతోబాటు సామాన్యభక్తులు బసచేసే కాటేజీ,విశ్రాంతి గదులు ఎంబిసి పరిధిలో 683గదులు, సిఆర్ఒ, టిబి కౌంటర్‌ల పరిధిలో 6వేల వరకు గదులు ఉన్నాయి. ఈ గదులన్నీ రోజువారీగా భక్తులకు కేటాయిస్తుంటారు. ఈ గదుల్లో 2వేల గదులు ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ బుకింగ్ విధానంలో భక్తులకు కేటాయించారు. మిగిలిన గదులను కరెంట్ బుకింగ్ విధానంలో విఐపిల కోసం కేటాయిస్తున్నారు. అయితే తిరుమలలో గదిని పొందడం సామాన్యభక్తుడికైనా ,విఐపిల కైనా కొంత ప్రతిష్టాత్మకం. కొన్ని పరిస్థితుల్లో విఐపిలకు ముందస్తుగా కేటాయించే గదులను కొందరు పిఆర్ఒల పేరుతో, వారి సిఫార్సులపై పొందిన దళారీలు ఆధార్‌కార్డుల ద్వారా పొంది ,వారి ఆధీనంలో వుంచుకునేవారు. ఈ గదులను రెండు రోజులపాటు ఉపయోగించుకునే వెసలుబాటు ఉంది. కొందరు పెద్దోళ్ళ పేరుచెప్పి పొందిన గదులను రోజుకు ఒక భక్తుడి కుటుంబానికి, లేకపోతే ఇద్దరు ముగ్గురు భక్తులకుటుంబాలకు కలిపి ఈ గదులను అద్దెకు ఇస్తూ దళారీలు పెద్ద ఎత్తున వసూళ్ళకు పాల్పడుతున్నారనేది టిటిడి విజిలెన్స్ వింగ్ అధికారులు గుర్తించారు. ఈ సమయంలో తిరుమలలో గదుల దళారీ వ్యవస్థకు పూర్తిగా అడ్డుకట్టవేసేందుకు టిటిడి ఇఒ శ్యామలరావు,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కొన్ని నిర్ణయాలతో నిబంధనలు అమలుచేశారు. నూతన విధానంలో దర్శన టిక్కెట్ ఉన్న భక్తులు ,విఐపిలు వస్తేనే గదులు కేటాయిస్తున్నారు. పద్మావతి విచారణ కేంద్రం, ఎంబిసి, సిఆర్ఒ, టిబి కౌంటర్లలో ఆధార్‌కార్డు, దర్శన టిక్కెట్ చూపిస్తేనే విఐపిలు ఈ గదులు పొందాల్సి ఉంటుంది. ఈ విధానం ఎంతో మెరుగైన ఫలితాలు ఇస్తున్నట్లు టిటిడి వర్గాలు పేర్కొన్నాయి. టిటిడి కొత్త విధానం వల్ల గదిని పొందిన భక్తులు ఖాళీ చేసిన వెంటనే 20 నిమిషాల వ్యవధిలో మరో భక్తులకు గది కేటాయించే అవకాశం కలుగుతోంది.దీనివల్ల ఆక్యుపెన్సీ శాతం కూడా బాగా పెరిగిందని చెబుతున్నారు. తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య సాధారణ రోజుల్లోనే 90వేలమందివరకు వుంది. వారాంతంరోజుల్లో లక్షమందికిపైగానే భక్తులు వస్తున్నారు. తిరుమలలో ఉన్న గదులు కేటాయింపుకు 50వేలమంది వరకు భక్తులకు వసతి కల్పించే అవకాశం ఉందనేది అధికారుల వాదన. ఆపై తిరుమలకు వస్తే యాత్రికుల వసతి సముదాయాలు పిఎసి 1,పిఎసి 2,పిఎసి 3 లలో విశాలమైన హాళ్ళు, లాకర్లు ,మరుగుదోడ్లు సౌకర్యం, స్నానపుగదులు ఇలా 15వేలమంది వరకు అదనం.

## మొవ్వ సబ్ రిజిస్ట్రార్ సత్యనారాయణ సస్పెన్షన్

**విజయవాడ,మార్చి 3,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ప్రాంతంలోనీ భూమి అక్రమ రిజిస్ట్రేషన్ పై మొవ్వ సబ్ రిజిస్టర్ సత్యనారాయణను ఏపీ ప్రభుత్వం సస్పెండ్ చేసింది.మంగళగిరిలో ఓ రైతుకు వెయ్యి చదరపు గజాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. అయితే ఆ రైతు మరణించారు.మరణించిన రైతు భూమికి .అనుభవ దారిగా ఉన్న ఆయన భార్యకు తెలియకుండా మొవ్వ సబ్‌రిజిస్టర్ రిజిస్ట్రేషన్ చేసారు.ఇందుకు నకిలీ ఆధార్ కార్డును సృష్టించి మొవ్వ సబ్ రిజిస్టర్ సత్యనారాయణ దళారీల ద్వారా రిజిస్ట్రేషన్‌ను చేసారు.ఆధార్ నకిలీ నెంబరుతో ఫిబ్రవరి 20న మొవ్వ లో అక్రమ రిజిస్ట్రేషన్ జరిగింది.ఇది తెలిసి భూమి అనుభవదారి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది.విచారణలో మొవ్వ సబ్ రిజిస్టర్ సత్యనారాయణ అవినీతి వెల్లడయింది.వెంటనే ఉన్నత అధికారుల ఆదేశాలతో మొవ్వ సబ్ రిజిస్టర్ లాగిన్ లోనీ నకిలీ జిపిఏను రద్దు చేసారు.ఈ ఘటనతో పాటుగా మొవ్వ సబ్ రిజిస్టర్ సత్యనారాయణపై పలు ఆరోపణలు ఉన్నాయి,ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న ఈ ఆరోపణలపై జిల్లా రిజిస్ట్రార్ విచారణకు ఆదేశించినట్లు సమాచారం.

## ఆస్తులను పరిరక్షించి, వక్ఫ్ బోర్డ్‌కు ఆదాయాన్ని పెంచుతాం

### రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్



వక్ఫ్ బోర్డ్ ఆస్తులను పరిశీలిస్తున్నఅబ్దుల్ అజీజ్

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** హైదరాబాద్ నగరంలోని బీకే గూడా, ఎస్సార్ నగర్, హిమాయత్ నగర్ లలో గల కర్నూల్ అంజుమన్ ఏ ఇస్లామియా కు సంబంధించిన వక్ఫ్ ఆస్తులను ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పరిశీలించారు. బి.కె గూడా నందు గల 3.40 ఎకరాల వక్ఫ్ భూమిని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, రాగ్ పికర్స్ వారు ఆక్రమించారని ఆయన తెలిపారు. ఆక్రమణకు గురైన వక్ఫ్ భూమిని అబ్దుల్ అజీజ్ పరిశీలించారు. పరిశీలన అనంతరం ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ లో ఏపీ వక్ఫ్ బోర్డ్ కు చెందిన స్థలంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డంపింగ్ యార్డ్ నిర్వహిస్తుందని తెలిపారు. దీనిపై జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి త్వరితగతిన ఇక్కడి నుండి డంపింగ్ యార్డ్ ను తరలిస్తామని పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ తరలించిన అనంతరం ఇక్కడ పెద్ద ఎత్తున ఎంతో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. అలాగే హిమాయత్ నగర్ లో గల పాత షాపింగ్ కాంప్లెక్స్ లను నూతనంగా అభివృద్ధిపరిచి సర్వాంగ సుందరంగా తయారుచేస్తామని తద్వారా వక్ఫ్ బోర్డ్ కు ఆదాయాన్ని పెంచుతామని స్పష్టం చేశారు. వీటికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలను తక్షణమే ప్రారంభించి అందుకు అనుగుణంగా బృహత్తర ప్రణాళిక రూపొందించాలని వక్ఫ్ బోర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అబ్దుల్ ఖాదీర్ కు అబ్దుల్ అజీజ్ సూచించారు.

## రుషికొండ బీచ్‌కు బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ పోయిందని వైఎస్సార్సీ తప్పుడు ప్రచారం :విశాఖ ఎమ్మెల్యే వంశీకృష్ణ

**సచివాలయం,మార్చి 3,ప్రభాతవార్త :** రిషికొండ బీచ్‌కు బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ పోయిందని వైసీపీ సోషల్ మీడియాలో నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విశాఖ ఎమ్మెల్యే విమర్శించారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పై విధంగా తెలిపారు.ఇది కేవలం తాత్కాలిక విషయమేనని,సర్టిఫికేషన్ అప్‌డేట్ మాత్రమేనని,బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ కోల్పోలేదని స్పష్టంచేశారు.వైసిపి హాయాంలో విశాఖ పట్నంలో ఒక్కచిన్న భవనం కూడా నిర్మించలేదని,వాస్తవమైన ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని విమర్శించారు.వైసీపికి 11 అసెంబ్లీ సీట్లు ఇచ్చింది ఇంట్లో కూర్చొని విశ్రాంతి తీసుకోవడానికి కాదని,ప్రజల తరపున పోరాటం చేయాలని హితవు పలికారు.ఇంట్లో కూర్చొని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం కాదు,నిజాయితీ ఉంటే అసెంబ్లీకి రండి అని సవాలు విసిరారు.ప్రతిపక్షహోదా ఇచ్చేది ప్రజలేనని,నాయకులు అసెంబ్లీలో ప్రజా సంక్షేమం గురించి మాట్లాడాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్ర ఉద్యోగులకు ఆర్థికసాయం హామీ మరిచిన చంద్రబాబు : గోపిమూర్తి ఎమ్మెల్సీ

**సచివాలయం,మార్చి 3,ప్రభాతవార్త :** ప్రతిపక్ష నాయకుడిగా చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు రాష్ట్ర ఉపాధ్యాయులు,ఉద్యోగులు ఆందోళన చేసే నేపథ్యంలో అధికారంలోనికి వస్తే ఆర్థికసాయం అందిస్తామని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి మర్చిపోయారని గుర్తుచేశారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..గత ప్రభుత్వం ఈ హామీని నెరవేర్చలేదని,ఇప్పటికి పీఆర్సి విషయం పరిష్కారం కాలేదని విమర్శించారు.ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఇంకా అమలు కాలేదని,గత ప్రభుత్వం నియమించిన పీఆర్సీ కమీషన్‌ను రద్దుచేసిందని తెలిపారు.గత ప్రభుత్వ కాలంలో రాష్ట్ర ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పిఎఫ్ రూపంలో బకాయిలు పేరుకుపోయాయని,ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు ఆ బకాయిలు కోట్ల రూపాయలకు చేరుకున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వానికి ఆర్థిక విషయాలపై స్పష్టత లేదని,వెంటనే పిఆర్సీ కమీషన్‌ను నియమించి, బకాయలు చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు.

## అందుబాటులోకి టెన్త్ హాల్‌టికెట్లు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పదవ తరగతి హాల్ టిక్కెట్లు అందుబాటులోకి వచ్చేసాయి.మార్చి 17వ తేదీ నుంచి 31వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు (తిశి శీలీది న్ని) జరగనున్నాయి. పరీక్షలను ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు నిర్వహించనున్నారు. మార్చి 17వ తేదీన ఫస్ట్ లాంగ్వేజ్, 19వ తేదీన సెకండ్ లాంగ్వేజ్, 21వ తేదీన ఇంగ్లీష్, 22వ తేదీన ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్2 నిర్వహిస్తారు. మార్చి 24వ తేదీన గణితం, 26వ తేదీన ఫిజికల్ సైన్స్, 28వ తేదీన బయోలాజికల్ సైన్స్, 29వ తేదీన వీశీశీది మెయిన్ లాంగ్వేజ్ పేపర్ 2, ఒకేషన్ కోర్స్ (థియరీ), 31వ తేదీన సోషల్ స్టడీస్ పరీక్షలు ఉంటాయి. పదో తరగతి విద్యార్థుల హాల్ టికెట్లు విడుదలయ్యాయి. హాల్ టిక్కెట్లను వివిధ మార్గాల్లో విద్యార్థులు పొందవచ్చు. విద్యార్థులు తమ పాఠశాల లాగిన్ ద్వారా అధికారిక వైబ్‌సైట్ లో హాల్‌టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. అదే విధంగా మన మిత్ర, ప్రభుత్వ వాట్సప్ సేవ 9552300009 ద్వారా హాల్ టికెట్లు పొందవచ్చని విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పరీక్ష రాసే విద్యార్థులకు మంత్రి ఆల్ ది బెస్ట్ చెప్పారు. విద్యార్థులు ముందుగా ప్రభుత్వం ఇచ్చిన 9552300009 నెంబర్ కి ఫోన్ ద్వారా హాయ్(హెచ్ఐ అని ఆంగ్ల అక్షరాల్లో) అని వాట్సప్ లో మెసేజ్ చేయాలి. అనంతరం సేవను ఎంచుకోండి అని ఒక లింక్ ఫోన్ కి వస్తుంది. ఆ లింక్ పై క్లిక్ చేయగానే అక్కడ కొన్ని సేవల లిస్ట్ కనిపిస్తుంది. అందులో మనకు అవసరమైన విద్య సేవలు అనే ఆప్షన్ ను సెలక్ట్ చేసుకోండి. తరువాత హాల్ టికెట్ అనే ఆప్షన్ ఉంటుంది. దానిపై క్లిక్ చేసిన తరువాత, మీ అప్లికేషన్ నంబర్ లేదా విద్యార్థి గుర్తింపు సంఖ్య ఎంటర్ చేయాలి. అదే విధంగా పుట్టిన తేదీ ఎంటర్ చేయాలి. తరువాత దాని కింద మీ స్ట్రీమ్ ను ఎంచుకోండి అనే మరో ఆప్షన్ ఉంటుంది. అందులో రెగ్యులర్ ప్రైవేట్, వీశీశీది రెగ్యులర్, వీశీశీది ప్రైవేట్, ఒకేషనల్ అనే పలు ఆప్షన్ లు ఉంటాయి. అందులో మీరు రెగ్యులర్ అయితే దానిని సెలక్ట్ చేసుకుని నిర్ధారించుకోవాలి. సంబంధిత వివరాలు సరిగ్గా ఎంటర్ చేస్తే కొద్ది నిమిషాల్లోనే మీ హాల్‌టికెట్ వాట్సప్ కే వచ్చేస్తుంది. దానిని డౌన్‌లోడ్ చేసుకొని ప్రింట్ తీసుకుంటే సరిపోతుంది. అంతే ఇలా ఎంతో సింపుల్ గా మీ ఫోన్ లోనే వాట్సప్ ద్వారా హాల్ టికెట్ ని డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

# తెలుగు రాష్ట్రాల నుంచి మరికొన్ని హోలీ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మార్చి 3,ప్రభాతవార్త** రానున్న హోలీ పండుగను పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే మరికొన్ని హోలీ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. చర్లపల్లి నుంచి శాంత్రగచ్చి వెళ్లే 07705ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 7,21వ తేదీల్లో ప్రతి శుక్రవారం ఉదయం 7-15గంటలకు బయలదేరి మరుసటి రోజు ఉదయం 10-30 గంటలకు శాంత్రగచ్చి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో శాంత్రగచ్చి నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07706ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 7,22వ తేదీల్లో ప్రతి శనివారం 12-35 గంటలకు శాంత్రగచ్చి నుంచి బయలుదేరి మరుసటి రోజు సాయంత్రం 4-40గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో నల్గొండ,మిర్యాలగూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ,ఏలూరు,తాడేపల్లి గూడెం,రాజమండ్రి, సామర్లకోట, అనకాపల్లి, దువ్వాడ, కొత్తవలస,విజయనగరం,శ్రీకాకుళం, పలాస,బరంపురం,ఖుర్దారోడ్,భువనేశ్వర్,జాబ్ పూర్ కె రోడ్డు, భద్రక్, జలేశ్వర్ ఖరగ్ పూర్ స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే చర్లపల్లి నుంచి షాలిమార్ వెళ్లే నెంబర్ 07703ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 9,16వ తేదీల్లో ఆదివారం సాయంత్రం 7-45గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి రెండోరోజు తెల్లవారుజామున 2-00గంటలకు షాలిమార్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో షాలిమార్ నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07704ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11,18వ తేదీల్లో మంగళవారం తెల్లవారు జామున 5-00గంటలకు

షాలిమార్ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8-10గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు,విజయవాడ, ఏలూరు,తాడేపల్లి గూడెం, రాజమండ్రి, సామర్లకోట, అనకాపల్లి, దువ్వాడ, కొత్తవలస, విజయనగరం,శ్రీకాకుళం, పలాస,బరంపురం, బలుగాన్, ఖుర్దారోడ్, భువనేశ్వర్,కటక్, జాబ్ పూర్ కె రోడ్డు, భద్రక్,బళాశోర్,జళేశ్వర్,ఖరగ్ పూర్,శాంత్ర గచ్చి స్టేషన్లలో నిలుస్తాయి.

# బాలల సంరక్షణ కేంద్రాలకు రిజిస్ట్రేషన్ తప్పని సరి


**విజయవాడ, ఫిబ్రవరి3,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలచే నడుపబడుతున్న బాలల సంరక్షణ కేంద్రాలు బాలల న్యాయ (జువెనైల్ జస్టిస్) చట్టం 2015 లోని సెక్షన్ 41 క్రింద తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని బాలల సంక్షేమము, సంస్కరణల సేవలు. వీధి బాలల సంక్షేమ శాఖ సంచాలకులు ఎం. వేణుగోపాల్ రెడ్డి స్పష్టంచేసారు.ఆ మేరకు అన్ని ఆయా బాలల సంరక్షణ కేంద్రాల యాజమాన్యాలను ఆయన కోరారు. ఈ విషయంపై ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. కొంతమంది బాల సంరక్షణ కేంద్రాల యాజమాన్యాలు రిజిస్ట్రేషన్ కు సంబంధించి ప్రకటన తమ దృష్టికి రానందున రిజిస్ట్రేషన్ కొరకు మరికొంత సమయం ఇవ్వవలసిందిగా కోరారని వేణుగోపాల్ రెడ్డి చెప్పారు. ఆయా సంస్థల యాజమాన్యాలు విజ్ఞాపణల మేరకు రిజిస్ట్రేషన్ కొరకు మార్చి 10వ తేదీ వరకూ దరఖాస్తులు సమర్పించుకోవడానికి సమయం పొడిగించామని చెప్పారు. పిల్లల రక్షణ సంరక్షణ కొరకు నడపబడుతూ ఇప్పటివరకూ రిజిస్ట్రేషన్ చేసుకొని సంస్థలు బాలల న్యాయ చట్టం 2015 ననుసరించి సెక్షన్ 41 క్రింద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శాఖ సంచాలకులు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. దరఖాస్తు ఫారం ఇతర సమాచారం ను సంబంధిత వెబ్ సైట్ నుండి పొందవలెనని అయన చెప్పారు.

ఈ నెల 10 తర్వాత రిజిస్ట్రేషన్ పొందకుండా బాలల సంరక్షణ కేంద్రాలు నడుపబడినట్లైతే అటువంటి వ్యక్తులపై మరియు సంస్థల పై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని బాలల సంక్షేమము,

సంస్కరణల సేవలు మరియు వీధి బాలల సంక్షేమ శాఖ సంచాలకులు ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

## కంది సాగులో యాంత్రీకరణ ఆవశ్యకత : రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు ఢిల్లీ రావు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** కంది సాగులో యాంత్రీకరణ ఆవశ్యకతకు గుర్తించినట్లు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సంచాలకులు ఢిల్లీ రావు స్పష్టం చేసారు.కంది పైరు ఎదుగుదలలో వాటి ఎత్తు ,వెడల్పుల నిడివి వల్ల పిచికారీ ఇబ్బంది , కోత,నూర్పిడి లో ఎదురవుతున్న సమస్యలను అధిగమించటానికి యాంత్రీకరణ పై దృష్టి పెట్టామన్నారు.గత ఖరీఫ్ 24 సంవత్సరంలో గణనీయంగా 3.62 లక్షల హెక్టార్ల వరకు పెరిగిన కంది విస్తీర్ణం .ఉత్పత్తి అంచనా 2.52 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడిగా ఉందన్నారు.కందిసాగు ఎక్కువగా వున్న అనంతపురం ,సత్యసాయి ,ప్రకాశం జిల్లాలలో ఉత్పత్తి ,ఉత్పాదకత పెంచడానికి మరింత దృష్టి పెట్టాం . కంది సాగుపై రాష్ట్ర స్థాయి కార్యశాల జరిగింది .ఈ కార్యశాల లో కందిసాగు ఎక్కువగా వున్న 7 జిల్లాల నుండి రైతులు ,ఎగుమతి దారులు ,పప్పుల మిల్లు యజమానులు




రాష్ట్ర స్థాయి కార్యశాలలో ఢిల్లీ రావు

,వ్యవసాయ అధికారులు ,ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలతో రాబోవు ఖరీఫ్ సీజన్లో కంది సాగులో ,గత అనుభవాలను దృష్టిలో వుంచుకుని ,చేపట్టాల్సిన కార్యాచరణ పై సుదీర్ఘంగా చర్చించారు. రైతులు ,పప్పు మిల్లుల యజమానులు మాట్లాడుతూ పసుపు రంగు కందులకు డిమాండ్ ఎక్కువగా వున్నదని తెలుపుతూ మనుషుల ద్వారా పంట కోతకు సుమారు రూ.9500లు ఎకరానికి ఖర్చు అవుతుంది అని ,అదే మెషీన్ ద్వారా కోతకు కేవలం రూ.3500 లోపు ఖర్చుఅవుతున్నది అని తెలిపారు. కానీ మెషీన్ల ద్వారా కోతలు ,నూర్పిడులు చేస్తున్నప్పుడు ,పూర్తిగా పక్వానికి రాని గ్రీన్ పీస్ ,గింజలలో పొట్టు పోకుండా పొట్టు బద్ద ,తెల్ల మచ్చలు తదితర మిశ్రమం (అడ్మిక్చర్స్) లు కలిసి ,వాటి ద్వారా నాణ్యత ప్రమాణాలు తగ్గి రేటు తగ్గి పోతుందని తెలిపారు. కూలీల కొరత దృష్ట్యా ,కంది సాగులో విత్తటం దగ్గర నుండి కోత వరకు యాంత్రీకరణ ను ప్రవేశ పెట్టాలని కోరార . కోత మెషీన్లు ,అన్ని పంటలకు ఒకే రకమైన ప్లేట్లను వాడటం వల్ల రోలర్లను మార్చక పోవడం.

వార్త

అభిప్రాయాలను మార్చుకోలేని వ్యక్తి తన తప్పుల్ని సరిదిద్దుకోలేడు. నేటి కంటే రేపు ఎక్కువ వివేకం ప్రదర్శించాలనుకుంటే మనిషిలో మార్పు అవసరం.

-ఎడ్వర్డ్

# తాపోపశమనానికి దారేది?

చలికాలంలో శీతల స్పర్శకు ఎంత ఆనంద పడినా వేసవికాలం వస్తుందంటే గ్రీష్మ తాపాన్ని తట్టుకోగలమా? అని ఆందోళనపడే పరిస్థితుల గురించి నిన్నకాక మొన్న హైదరాబాద్ వాతావరణ హెచ్చరికల కేంద్రం ముందస్తుగానే హెచ్చరించింది. ఈసారి వేసవికాలం ప్రభావం ఒక నెల ముందుగానే తెలుగు రాష్ట్రాలను పలుకరించింది. ఏ కాలపు ముచ్చట ఆకాలానిది అని సంబరపడే రోజులు ఇప్పుడు లేవు. శీతాకాలంలో వేసవి, వేసవి కాలంలో శీతాకాలాన్నిచూస్తున్న రోజులివి. శివరాత్రి రాగానే శివశివ అంటూ శీతాకాలం వెళ్ళిపోతుందని ఈ సృష్టి పుట్టించినప్పటి నుంచి చెప్పుకుంటున్నదే. అదంతా ఏకాలానికి ఆ కాలం నడుస్తుంటే, వాటికి ఈ మాటలు వర్తించవచ్చు. కానీ ఇప్పుడు అకాల వర్షాలు, శీతలగాలులు వెళ్లిపోకుండానే మండే కాలం వస్తున్న రోజులివి. కాదు వచ్చేస్తుంటే పాతకాలం నాటి నానుడులకు ఎలాంటి అన్వయమూ కుదరదు. శివరాత్రికి భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మార్చి నెల నుంచే తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతాయని వాతావరణ హెచ్చరికలు జారీ చేసింది. మార్చి, ఏప్రిల్, మే మాసాల్లో ఎండతీవ్రత సాధారణ స్థాయికంటే ఎక్కువగా ఉంటుందని ఐఎండి తెలిపింది. 90 రోజులు పాటు ఉండే వేసవి కాలంలో కనీసం ఏడురోజులు అధిక ఉష్ణోగ్రతలే ఉంటాయని, అది కూడా తీవ్రస్థాయిలో ఇస్తాయని హెచ్చరించింది. అందరూ జాగ్రత్తగా ఉండాలని కోరింది. దక్షిణ మధ్య తెలంగాణతోపాటు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో సాధారణ స్థాయి కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు ఉన్నాయని తెలిపారు.గత 125ఏళ్ల సమాచారంతోపోలిస్తే ఈఏడాది ఫిబ్రవరిలో దక్షిణ భారతదేశం మొత్తంలో కనిష్ట, గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికంటే రెండు డిగ్రీలవరకు పెరిగినట్లు తేలింది. మార్చినెలలో వడగాల్పుల తీవ్రత అంతాకాదు అని వాతావరణశాఖ ముందుగానే హెచ్చరించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రోజంతా వేడి ప్రభావానికి గురయ్యే వృద్ధజీవులు మాత్రం అలసిపోతారు. అయినా ప్రస్తుతం ఎంతోకొంత అలసట ప్రభావాన్ని గురైనా నిలదొక్కుకుంటారు. వాటిని తట్టుకోలేని వారికి మాత్రమే ఆయుష్ తగ్గిపోతుంది. ఈ అధ్యయనం మారుతున్న బాహ్య ఉష్ణోగ్రతలకు తగ్గట్లు ఒంట్లోప్రోటీన్ ఉత్పత్తిలో తేడా వస్తుంది. అత్యధిక ఉష్ణోగ్రతలను భరించలేకపోతే వృద్ధాప్య ఛాయలు ముందుగానే వస్తాయని తెలిసిందే. ఇవన్నీ ఎండాకాలంలోనే శరీర భౌతికక్రియలపై ప్రతికూల ప్రభావం వల్ల వృద్ధాప్యంలో తప్పవనుకున్న రోగాలు ముందే ఆవహిస్తాయి. 1901 నుండి 2025 వరకు సగటు తీసుకుంటే ఎండాకాలం తీవ్రత ఈసారి విపరీతంగా ఉండే అవకాశం ఉంది. సాధారణ ఉష్ణోగ్రతలు మార్చి, ఏప్రిల్, మే నెలలో వచ్చేసరికి 44 నుంచి 46 డిగ్రీలకు ఎగబాకే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ముందుగానే హెచ్చరించింది. తెలంగాణ ప్రాంతంలో రాత్రిపూట ఉష్ణోగ్రతలు కూడా రెండు డిగ్రీల అధికంగా ఉన్నాయి. తెలంగాణలోగాలిలో తేమ విషయంలో కాస్త మెరుగ్గా ఉన్నట్లు సమాచారం. వేసవిలో మానవ శరీరానికి చిటపటలు, మంటలు వంటివి కాస్త తక్కువగానే ఉండొచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద నిడివిగల కోస్తాతీరం ఉన్నందున కాస్తంత ఉపశమనం ఉన్నా, కానీ వేడిమి ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. 2025ను అత్యంత ఉష్ణోగ్రతసంస్థగా ఉండబోతుందని వాతావరణశాఖ ముందుగానే చెప్పింది. గత నెలలో అంటే ఫిబ్రవరి నెలలో సగటున 22 సెల్సియస్ డిగ్రీ ఉష్ణోగ్రత నమోదయింది. 1901తర్వాత ఫిబ్రవరిలో ఈ స్థాయి సగటు నమోదు అవ్వడం ఇదే మొదటిసారి. ఈ నెల 5వరకు ఉష్ణోగ్రతలు ఈ విధంగా అధికంగానే ఉంటాయి. కర్ణాటక, మరఠ్వాడ, విదర్భ ప్రాంతాలను ఆనుకుని ఉన్న జిల్లాలో వేడితీవ్రత ఎక్కువగా ఉంటుంది. పొడి, వాయవ్య గాలులు రావడం, వర్షాల లేమి,యాంటీ సైక్లోన్ ప్రభావంతో నేలమీద తేమ లేకపోవడమే అధిక ఉష్ణోగ్రతలు పెరగడానికి దారితీస్తుంది. గతంతో పోల్చుకుంటే వేడితీవ్రత 3.5 రెట్లు పెరిగిందని నేచర్ క్లైమేట్ చేంజ్ అధ్యయనం బయట పెట్టింది. సముద్రప్రాంతంలో అత్యధిక, రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు పదిశాతం మేరకు పెరగడంతో దానిప్రభావం మత్స్యసంపద మీద పడుతుంది. దీనికి ప్రత్యామ్నాయ వనరుల వృద్ధికి అవకాశంలేదు కనుక మత్స్యకారులు జీవనోపాధికి కష్టపడాల్సిందే. ఇదే కారణం చేత తెలుగు రాష్ట్రాలోని ఆంధ్రప్రదేశ్‌లో కోస్తా తీరప్రాంతంపై ప్రభావం పడింది. సముద్ర ఉష్ణోగ్రతలు ప్రమాద స్థాయిలో పెరుగుతున్నాయని ఈ అధ్యయనం తెలుపుతోంది. ప్రధానంగా ఈవేడిమి ప్రభావం ఆక్వాకల్చర్‌పై పడుతుందని ఆక్వారైతు లు ఆందోళన చేస్తున్నారు. ప్రస్తుతం మన వాతావరణ ఉష్ణోగ్రతలు అన్ని రంగాలపై పరోక్షంగా, ప్రత్యక్షంగా ప్రభావం చూపే అవకాశాలున్నాయని పర్యావరణవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ మార్పులన్నిటి వెనుక ఎల్‌నినో,లానినో వంటి ప్రభావాలు ఎన్నిఉన్నా మానవాళిని నష్టాల నుండి కాపాడగలరు. తాపోపశమనాలు లేకపోవడం సృష్టి విచిత్రం. ప్రకృతి వైపరీత్యాలువలన సమాజానికి కలిగేవన్నీదుష్పరిణామాలే. గ్రామీణ ప్రాంతాల్లో నీటిఎద్దడి అంత సమస్య ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రభుత్వాలు తక్షణమే స్పందించి నీటి వసతికి ప్రత్యామ్నాయ సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవడం అవసరం. ఉష్ణజ్వరాలకు ఆరోగ్య చికిత్సలను కూడా అందుబాటులో ఉంచాల్సి ఉంటుంది.ఇలాంటి చర్యలతో ప్రజానీకానికి ఉపశమనం కల్పించే చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.

దూరంగా ఏముందో ఆలోచన చేయనివారికి, సమీపంలోనే ప్రమాదం కాచుకుని ఉంటుంది.



హెచ్.లాంగ్‌ఫెలో

ధైర్యంతో అన్ని సమస్యల్ని పరిష్కరించుకోవచ్చు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనూ ధైర్యాన్ని కోల్పోరాదు.



విలియం రోజర్

# ప్రజావాక్కు



## త్రిభాషా విధానంపై అగ్గి

ఇటీవలి కేంద్ర ప్రభుత్వ సూచనలతో తమిళనాట మళ్లీ త్రిభాషా విధానంపై అగ్గిరాజుకుంది.తొలుత నుంచి తమిళనాడులో ద్విభాషా విధానమే కొనసాగుతూ హిందీని వారిరాష్ట్రంలో అమలుచేయటంలేదు.అది వారి విధానం. అంతెందుకు అక్కడ కేంద్రప్రభుత్వ కార్యాలయాల్లో బోర్డులు హిందీలో ఉండకూడదు. ఇప్పుడే కాదు వేల సంవత్సరాల నుంచి అక్కడ తమిళానికే ప్రాధాన్యత. తమిళదేశంలో తెలుగు మూలాలున్నపల్లవులు కంచిలో పాలన తమిళంలోనే చేశారు. విజయనగర రాజులు, ఆంధ్ర నాయక రాజులు మధుర, తంజావూరు పాలించినప్పుడు, ఆ తరువాత మరాఠా రాజులు కూడా పాలన తమిళంలోనే చేశారు. తమిళనాట లభించిన అనేక శాసనాలు తమిళ భాషలో తప్ప మరో భాషలో లేకపోవటం తమిళంలో వారి పాలనా విధానాన్ని తెలియచేస్తోంది.

-కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

## జరిమానాలు విధించడం సబబుకాదు

విజయవాడలో వాహనదారులు సమాజసంక్షేమం దృష్ట్యా తీసుకుంటున్న చర్యలు హర్షణీయమేఐనా కొన్ని విషయాలు విస్తుగొల్పుతున్నాయి.వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్,పొల్యూషన్ సర్టిఫికెట్, రాంగ్‌రూట్ డ్రైవింగ్,అతి వేగంగా వాహనాన్ని నడపడం వంటివి సమంజసమే. కానీ, వాహనదారుల వ్యక్తిగతఅంశాలైన ఇన్సూరెన్స్,ద్విచక్రవాహనదారుల హెల్మెట్‌ధారణ అదీ బైక్‌పై ఉన్న ఇద్దరూ ధరించాలనడం సమంజసంకానేకాదు. వీటివల్ల కలిగేనష్టాల్ని వాహనదారుడే భరిస్తాడు.జరిమానాలు విధించడం సబబు కాదు.

-వీరుభొట్ల పేరయ్య శాస్త్రి, విజయవాడ

## ఆహార పదార్థాల కల్తీ

తెలుగు రాష్ట్రాలలో ఆహార పదార్థాలు కల్తీ విపరీతంగా పెరిగి పోతూ వున్నది. ముఖ్యంగా హోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్స్‌లో ఎక్కువగా కల్తీపదార్థాలు విక్రయిస్తు వున్నారు.ఆహారపదార్థాలల్లో రుచికోసం రంగులు కలపడం, మసాలాలు అధికంగా వాడటంవల్ల అవి తిన్నవారికి జీర్ణావస్థలో మార్పులువచ్చి జీర్ణాశయం దెబ్బతినడం, అల్సర్ల్, కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాత పడుతూ వున్నారు.సంబంధిత ఫూడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు లేక పోవడం వల్ల వారు ఇష్టానుసారంగావిక్రయిస్తు వున్నారు.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా

## బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి!

తాజాగా ఎపి ఫైబర్‌నెట్ మేనేజింగ్ డైరెక్టర్, సంస్థలో నియామక పత్రాలు లేకుండానే వేతనాలు చెల్లిస్తున్నవైనాన్ని తన నివేదికలో ముఖ్యమంత్రికి తెలియపరచినట్లు దినపత్రికల్లో వార్తలు వచ్చాయి. ఇదే విషయం గతంలో ఛైర్మన్‌గా ఉన్న జీవీ రెడ్డి చెప్పినా అప్పటి మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ కుమార్ ఐఎఎస్ పట్టించుకోలేదు. వేతనాల చెల్లింపులు కొనసాగించారు. ఒక్క వేతనాలే కాకుండా ఇంకా అనేక అక్రమాలు జీవీ రెడ్డి బయట పెట్టారు.ఇప్పుడు బంతి ముఖ్యమంత్రి కోర్టులో ఉంది. పనుల్లో వేగం పెంచాలని తరుచూ చెబుతున్న ముఖ్యమంత్రి తక్షణం అక్రమ చెల్లింపులకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలి?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## మొక్కలకు ప్రాధాన్యం ఇవ్వండి

ఈఏడాది ఫిబ్రవరిలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ కేంద్రంతెలిపింది. మరోపక్క మార్చి నెలలో కూడా దేశంలోని చాలా ప్రాంతాల్లో గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. మానవాళి ప్రతీరోజూ కాలుష్యంతో పోరాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావాన్ని అనుభవిస్తూ,మొక్కలఅవసరం తెలిసికూడా వాటినివిచక్షణా రహితంగా కొట్టేస్తున్నారు. రోడ్లు వేస్తున్నారని, కాలువలు కడుతున్నారని, ఇతరత్రా అభివృద్ధి పనుల పేరిట వృక్షాలను నరికివేస్తున్నారు. వాటి స్థానంలో మరో చోటనైనా కొత్త మొక్కలు నాటడం లేదు. మనకు, భవిష్యత్తు తరాలకు మొక్కల అవసరం ఉందన్న సంగతి గ్రహించాలి.పచ్చదనం లేకపోతే ముందు ముందు ఉష్ణోగ్రతలు మరింత పెరిగి మానవాళికి మనుగడ లేదన్న విషయాన్ని అందరూ గుర్తించి మొక్కలు నాటడానికి ప్రాధాన్యం ఇద్దాం.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## వికసిత్ భారత్ ఎవరికోసం?

ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర నిరాహార చేయడానికి సిద్ధపడిన నేషనల్ ఏజిటేషనల్ కమిటీ నాయకులను పిలిచి నిరాహార దీక్షలను ఆపించి, కేంద్రం కనీస ఫించన్ను పెంచడానికి సుముఖంగా ఉందని త్వరలో జరగబోయే సెంట్రల్ బోర్డు ట్రస్ట్ మీటింగులో మాట్లాడదామని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవియా హామీఇచ్చారు.నాయకులు,రిటైరీలు అత్యంత నిరాశ,నిస్పృహలకు లోనయ్యారు. ఇంకా ఎవరో వస్తారని ఏదోచేస్తారని ఎదురుచూడడం,ఆశపడడం వ్యర్థమనిపిస్తోంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సైబర్ నేరాలపై ప్రజల్లో చైతన్యం పెరగాలి

**నిజానికి చట్టపరంగా 'డిజిటల్ క్రైమ్' అనేది లేనేలేదు. ప్రచారసాధనాల ద్వారా ప్రభుత్వాలూ, పోలీసులూ ఈ విషయాన్ని ఎంతగా ప్రజల్లోకి వెళ్లే విధంగా చేసినా కూడా కొంత మంది అమాయకులే కాదు విద్యాధికులూ, ఉద్యోగస్థులు, ఆశ్చర్యకరంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నవారు కూడా టార్గెట్ కాబడుతున్నారు. విషయ పరిజ్ఞానం ఉండి కూడా డిజిటల్ అరెస్టు అంటే నిజమేననుకొని డబ్బును వారికి అర్పించుకుంటున్నారు. నిజంగా అరెస్టు అంటే ఉండే చోటుకు వచ్చి పోలీసులు అరెస్టు చేస్తారు కదా! వీడియోల్లోనూ, వాట్సాప్ ద్వారా ఆన్‌లైన్ ద్వారా డిజిటల్ అరెస్టు అనుకొని నమ్మి నిందితులుగా పరిగణింపబడినప్పుడు కోర్టులో ప్రవేశపెట్టారు కానీ కేసు మాఫీ చేయడానికి డబ్బు ఎందుకు తీసుకుంటారు? మేధావులు అనుకునేవారు ఆ ఆలోచన ఎందుకు చేయలేకపోతున్నారో వింతగా ఉంది.**



రావులపాటి సీతారాంరావు

సైబర్ నేరాలు మనదేశంలో అనుకోని రీతిలో హెచ్చుగా జరగటం ఆశ్చర్యంగా ఉంది. బాగా చదువుకున్న వాళ్లు, మంచి ఉద్యోగాలు చేస్తున్నవాళ్లు, పైసా వృథాగా ఖర్చు పెట్టడానికి ఇష్టపడని వాళ్లు కూడా ఆలోచనారహితంగా ఈ నేరగాళ్ల పాలిట కామధేనువులుగా మారుతున్నారు. జాతీయ భద్రత కూడా ఈ నేరస్థుల వల్ల ప్రమాదంలో పడబోతున్నదా అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. 11 లక్షలకుపైగా సైబర్ నేరాలు 2024లో రిపోర్టు చేయబడటం విస్మయాన్ని కలిగిస్తున్నది. అంత సంఖ్యలో నేరాలు రిపోర్టు కాబడ్డాయంటే ఎంత సంపదను అక్రమంగా దోచుకున్నారో అర్థం చేసుకోవచ్చు. ప్రత్యేకంగా రెండు మూడు విషయాలు ఈ సందర్భంగా విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉంది. డిజిటల్ అరెస్ట్ గురించి, సైబర్ నేరాల్లో రకాల గురించి! వాట్సాప్‌లో మీ బంధువు ఫొటోనో, మీ స్నేహితుడి ఫొటోనో సంపాదించుకొని వారికి అవసరం పడిందని మెసేజీ ద్వారా తెలియచేసి మోసపూరితంగా మిమ్మల్ని నమ్మించి వారి అకౌంట్స్‌లో పెద్దఎత్తున మీ అకౌంట్‌లోంచి డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయించుకోవడం. ఇక పోలీసు అధికారినని వీడియో ద్వారా నమ్మించి మీ పేరు మీద డ్రగ్స్‌లాంటి నేరాలు జరుగుతున్న విషయం వారి దర్యాప్తుల్లో తేలినట్లు ఒకరకంగా భయాన్ని కలిగించి అరెస్టు నుంచి తప్పించడానికి డబ్బు గుంజడం. ఇలాంటి ఫ్రాడ్స్ వల్ల సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ కోసం ప్రత్యేకంగా పోలీసు స్టేషన్స్, స్పెషల్ దర్యాప్తు సంస్థలు నెలకొల్పాల్సిన పరిస్థితులు మనదేశంలో, రాష్ట్రాలలో ఏర్పడ్డాయి. డిజిటల్ అరెస్టు చేస్తున్నామంటూ భయాన్ని కలిగించి సైబర్ నేరస్థులు మానసికంగా టార్గెట్ చేస్తున్న వ్యక్తిని బలహీనుడిని చేసి, దాదాపు హిప్నటైజ్ తరహాలో స్క్రీన్ షాట్స్, వీడియోలు చూపించడమేకాకుండా సన్నిహితులను, బంధువులను కలవనీయకుండా కేవలం మాటల ద్వారా వశపర్చుకొని, కొన్ని గంటల పాటు వారి ఆధీనంలో ఉండే విధంగా పరిస్థితులు కల్పించి టార్గెట్ చేయబడిన వ్యక్తితో చివరకు అవసరమైతే బ్యాంక్‌లకు వెళ్లి డబ్బును ట్రాన్స్‌ఫర్ విజయవంతంగా చేయించుకుంటున్నారు. చివరకు ప్రధాన మంత్రి మోడీ కూడా డిజిటల్ అరెస్టుల పేరిట చేస్తున్న మోసాలను గురించి హెచ్చరించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అంతగా సైబర్ నేరస్థులు తెగబడి సైబర్ క్రైమ్‌ను ఒక ఆటగా,వారికి లాభం చేకూర్చేవిధంగా చేస్తున్నారు. నిజానికి చట్టపరంగా 'డిజిటల్ క్రైమ్' అనేది లేనేలేదు. ప్రచారసాధనాల ద్వారా ప్రభుత్వాలూ, పోలీసులూ ఈ విషయాన్ని ఎంతగా ప్రజల్లోకి వెళ్లే విధంగా చేసినా కూడా కొంత మంది అమాయకులే కాదు విద్యాధికులూ, ఉద్యోగస్థులు, ఆశ్చర్యకరంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నవారు కూడా టార్గెట్ కాబడుతున్నారు. విషయ పరిజ్ఞానం ఉండి కూడా డిజిటల్ అరెస్టు అంటే నిజమేననుకొని డబ్బును వారికి అర్పించుకుంటున్నారు. నిజంగా అరెస్టు అంటే ఉండే చోటుకు వచ్చి పోలీసులు అరెస్టు చేస్తారు కదా! వీడియోల్లోనూ, వాట్సాప్ ద్వారా ఆన్‌లైన్ ద్వారా డిజిటల్ అరెస్టు అనుకొని నమ్మి నిందితులుగా పరిగణింపబడినప్పుడు కోర్టులో ప్రవేశపెట్టారుకానీ కేసు మాఫీ చేయడానికి డబ్బు ఎందుకు తీసుకుంటారు? మేధావులు అనుకునేవారు ఆ ఆలోచన ఎందుకు చేయలేకపోతున్నారో వింతగా ఉంది. కోర్టు సీనులు, పోలీసు వేషాల్లో జడ్జీలు ఈ ఫ్రాడ్ చేసే వారు వీడియోకాల్ ద్వారా చూపింది డబ్బు ఆన్‌లైన్ ద్వారా తమ ఖాతాల్లో జమ చేయించుకోవడం వెనుక మోసం



ఉందని ఎందుకు గ్రహించలేకపోతున్నారు. పోలీసుల దృష్టికి తెమ్మని ఫోన్ నెంబర్లు అనేక ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్నా ఇంకా ఫ్రాడ్ చేసే ఈ సైబర్ నేరస్థుల బారిన పడుతూనే ఉండడం బాధాకరంగా ఉంది. మొబైల్ ఫోన్ సౌకర్యం ఏర్పడిన రోజుల్లో కమ్యూనికేషన్ సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. అదే మొబైల్ ఫోన్లో తెలియని నెంబర్ కనపడితే ప్రస్తుతం ఎవరికైనా భయం వేస్తున్నది. తెలియని నెంబర్లు మనం నోట్ చేసుకోని నెంబర్లతో మన వాళ్లు చేస్తున్నా మన లాంటి వాళ్లం ఫోన్లు ఎత్తే పరిస్థితి లేకపోవడం ఎంత బాధాకరం. మనం సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు వెళ్లే ఈ స్థితిలో ఇలాంటి ఆటంకాలు సాంకేతిక విజ్ఞానాన్నే దుర్వినియోగం చేస్తూ ఊహించని రీతిలో నేరాలకు పాల్పడేవారి తెలివితేటలను వక్ర రీతిలో వినియోగించుకుంటున్నందుకు చట్టపరంగా చర్యలను ఉధృతంగా తీసుకోవాల్సిన స్టేజికి చేరుకున్నాం. అవసరమైతే చట్టాలను ఇలాంటి నేరస్థులను కఠినంగా శిక్షించే విధంగా ఏర్పరుచుకోక తప్పదేమో. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బి.యన్.యస్.యస్) 2023లో అరెస్టు చేస్తున్నప్పుడు ఎలాంటి నిబంధనలు పాటించాలో స్పష్టంగా పేర్కొనబడింది. అదేవిధంగా ఆర్టికల్ 22లో (ఇండియన్ కానిస్టిట్యూషన్) చట్టప్రకారం చేసే అరెస్టులను డిగ్నిఫైడ్‌గా చేయాల్సిన విషయాన్ని నిందితుల రక్షణ కోసం పొందుపర్చబడింది. మోసగించాలనుకునేవారు డిజిటల్ అరెస్టు చేస్తున్నాం అని చెప్పినప్పుడు, టార్గెట్ కాబడ్డ వ్యక్తి నేను పోలీసు స్టేషన్‌కే వస్తాను అని ధైర్యంచేసి చెప్పగలిగితే, వాళ్లు ఎన్ని ట్రిక్కులు పన్నినా అదే విషయాన్ని పదేపదే చెప్పగలిగితే బెదిరించి, లాభం పొందాలనుకున్న మోసగాళ్లు చేసేదేమీ లేదు. నిజానికి పరిస్థితులను స్కామ్ చేసేవారు స్వాధీనపర్చుకోకుండా ప్రశాంతంగా, తాపీగా నీవు చేస్తున్నది మోసం, ఈ నాటకాలు మా దగ్గర చెల్లవు, మా వాళ్లను పిలవొద్దు, ఒంటరిగా డిజిటల్ అరెస్టుకు లొంగిపోండి అని ఎన్నిఒత్తిళ్లు తెచ్చినా నేను నమ్మను, నాకు చట్టం తెలుసు, ఈ మధ్య ఇలాంటి సైబర్ క్రైమ్‌ను గురించి మాకు కచ్చితంగా తెలుసు. మేము మా దగ్గరున్న నెంబర్‌తో పోలీసులను పిలుస్తాం! వారిదగ్గరే తేల్చుకుందాం మీరు వీడియో కాల్‌లో ఉండండి! అనికాల్స్ వచ్చిన వారే తెగువను ప్రదర్శిస్తే వీడియో కాల్ నుంచి పిల్లుల్లా జారుకుంటారు. మ్యావ్ మ్యావ్ అనే పరిస్థితికూడా వారికి ఉండనీయకుండా చేయొచ్చు. ఈమధ్యన ఒక స్నేహితుడికి కాల్ వచ్చింది. మీ అమ్మాయి పేరు ఇదే కదా అని అడిగారు. అవును అనిచెప్పాడు స్నేహితుడు. ఆ అమ్మాయిని కిడ్నాప్ చేశాం. స్కూల్ నుంచి అని గంభీరంగా చెప్పాడు కాల్ చేసిన వ్యక్తి! స్నేహితుడు భయం నటిస్తూ ఏం కావాలి మీకు చెప్పండి. మొదట అమ్మాయితో మాట్లాడించండి అనగానే తర్వాత మాట్లాడిస్తాం. మొదట ఇంత డబ్బు పంపండి! ఎక్కడ ఉన్నారుమీరు? అని అడిగితేమీరు పర్సనల్‌గా రానవసరం లేదు. ఈ నెంబర్‌కుగూగుల్ పే ద్వారా పంపండి! మీరు అనవసరంగా టైం తీసుకుంటున్నారు. మీరు మాతో డ్రామాలు ఆడకండి! అమ్మాయితో మాట్లాడించమన్నారుగా వినండి అనగానే ఎవరో అమ్మాయితో నాన్నా నాన్నా డబ్బు పంపునాన్నా అనిపించారు. స్నేహితుడు ఏమన్నా చేసుకోండి! నా దగ్గర డబ్బు లేదు. నేను ఇవ్వను అని పెట్టేశాడు. నవ్వు ఆపుకోలేక! ఇంతకూ ఆ స్నేహితుడి అమ్మాయి ఆ రోజు స్కూల్‌కు పోలేదు. తన ఎదురుగానే కూర్చొనిఉంది. ఈవిషయం స్నేహితుడు చెబితే మీరు పొరపాటు చేశారు,మాటల్లో పెట్టి ఏదోవిధంగా మరో ఫోన్‌లో పోలీసులను కాంటాక్ట్ చేసి వారిని ఏదో విధంగా పట్టించినట్లయితే బాగుండేది అని ఎవరో సలహా ఇచ్చారట. నిజంగా అలాంటి సలహాలు పాటిస్తే బాగుంటుంది.ఇలాంటి కేసుల్లో స్కామ్ స్టర్స్ విజయం సాధించకపోయినా పోలీసులకు రిపోర్టు చేయటం చాలా అవసరం. అలాంటి కాల్స్ ట్రేస్ చేయగలిగితే ఎన్నోకేసులు పరిష్కారం కావొచ్చు.ఎంతో మంది సైబర్ నేరస్థులను పట్టుకోవచ్చు. పౌరులు కొందరు తెలుసుకోవడమే కాదు జ్ఞానం ఉంచుకోవాల్సిన విషయం 'డిజిటల్ అరెస్టు' అనేది చట్టంలో లేదు. ఏ అరెస్టు అయినా పోలీసులు, ఆ అధికారం ఉన్నవాళ్లే చేయాలి. ధైర్యంగా ఎదుర్కొని నా ముందుకు వచ్చి అరెస్టు చేయి అంటే బుల్‌బుల్ పిట్ట బలాదూర్ అవుతుంది. ●

# ప్రమాదాల నివారణపై అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగన భట్ల

జాతీయ భద్రతా దినోత్సవం ప్రతి సంవత్సరంమార్చి 4న నిర్వహించబడుతుంది. హిందువులు, ముస్లింలు, పార్సీలు, జైనులు, సిక్కులు, క్రైస్తవులు వివిధ మతాల ప్రజలకు చెందిన ప్రజలతో భిన్నసంస్కృతులు ఆచార వ్యవహారాలు, వివిధ రకాల వేడుకలు, ఉత్సవాలు జరుపుకునే పెద్ద లౌకిక దేశం మనది. చైనా తర్వాత రెండో అత్యధిక జనాభా కలిగిన దేశం. భిన్నత్వంలో ఏకత్వం సాధిస్తూ, దేశాన్ని ఒకటిగా నిలపడానికి అవాంఛిత సంఘటనలనుండి ప్రజలను రక్షించడానికి దేశ అన్నిరక్షణ దళాలు తమ కర్తవ్యంలో ఎల్లప్పుడూ ఉంటాయి. పోలీసులు, కమాండోలు, దేశంలో శాంతి భద్రతలను కాపాడుకోవడంలో ప్రధానపాత్ర పోషిస్తున్న భద్రతా దళాల కృషిని అభినందించడానికి జాతీయ భద్రతా దినోత్సవాన్ని జరుపుకుంటారు. మార్చి 4వ తేదీని జాతీయ భద్రతా దినోత్సవం లేదా రాష్ట్రీయ సురక్ష దివాస్‌గా జరుపుకుంటారు. ప్రతి వ్యక్తికి దేశం పట్ల వారి వ్యక్తిగత బాధ్యతలు గుర్తుచేయడం ఈ దినలక్ష్యం. ముంబైలో కార్మికుల భద్రత గురించి చర్చ మొదలై, 1962లో జరిగిన రాష్ట్ర కార్మిక శాఖామంత్రుల సమావేశంలో ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన అంశాల మీద, ప్రమాదాల పట్ల అప్రమత్తత పెంచాలంటే చేయవలసిన ప్రచారంపైన, కార్మికులలో భద్రతపట్ల అవగాహన పెంచడం పైననిర్వహణ కొరకు ప్రభుత్వపరంగా ఒక సంస్థ అవసరమని ఒక నిర్ణయానికి వచ్చారు. ఆ తర్వాత 1965 డిసెంబర్‌లో పారిశ్రామిక భద్రత గురించి తొలిసమావేశం ఢిల్లీలోనిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, పలు సంస్థల పాల్గొన్న ఆ సభలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో భద్రతా మండలి ప్రారంభిం నిర్ణయించారు. అలా 1966, మార్చి 4న జాతీయ భద్రతా మండలి ఏర్పడింది. సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం 1860 క్రింద సొసైటీగా నమోదు చేయబడింది. తరువాత బాంబే పబ్లిక్ ట్రస్ట్ చట్టం 1950 ప్రకారం పబ్లిక్ ట్రస్ట్‌గా నమోదు చేయబడింది. కార్మిక మంత్రిత్వ శాఖ కింద పనిచేసే ఆ



మండలి ప్రారంభమైన మార్చి 4నే జాతీయ భద్రతా దినోత్సవంగా జరపాలని నిర్ణయించారు. నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ లాభాపేక్షలేని సంస్థ. ఇది ప్రమాదాలు, విపత్తుల నుండి ఉత్పన్నమయ్యే మానవ బాధలను, ఆర్థిక నష్టాలను నివారించడానికి, తగ్గించడానికి తగిన విధానాలు, పద్ధతులు, విధానాలను అవలంబించడా నికి సమాజానికి తెలియ జేయడానికి, సమాజాన్ని ప్రభావితం చేయడానికి స్థాపించబడింది. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఈ సంస్థ భద్రత, ఆరోగ్యం, పర్యావరణ అంశాలను దేశంలోని వివిధ ప్రాంతాలకు చేరవేయడం, పారిశ్రామిక రంగానికి చెందిన వారినందరినీ ఇందులో భాగస్వాములను చేయడం, భద్రత కల్పించడంలో ప్రతి ఒక్కరూ తమవంతు పాత్రను గుర్తెరిగి అనుసరింప చేయడం లక్ష్యంగా కృషిచేస్తున్నది. సాంప్రదాయకంగా జాతీయ భద్రతా మండలి పరిధిలో నేడు ఉగ్రవాదం నుండి భద్రత, ఆర్థిక భద్రత, శక్తి భద్రత, పర్యావరణ భద్రత, నేరాలను తగ్గించడం, ఆహార భద్రత, సైబర్‌భద్రత మొదలైన ఇతర సైనిక రహిత ప్రమాణాలున్నాయి. జాతీయ భద్రతా ప్రమాదాల పరిధిలోకి ఇతర దేశ రాష్ట్రాలు మాత్రమే కాకుండా హింసాత్మక కార్యక్రమాలు, మాదక ద్రవ్యాల కేసులు, బహుళజాతి సంస్థల చర్యలు కూడా ఉన్నాయి. ప్రకృతి వైపరీత్యాల ప్రభావాలు కూడా జాతీయ భద్రతలోకి వస్తాయి. ప్రతి పనిలోను ఏదో ఒకప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. అధిక ప్రమాదాలు అజాగ్రత్తవల్ల సంభవిస్తున్నవే. రహదారి ప్రమాదాలైనా, పారిశ్రామిక ప్రమాదాలైనా మానవ నిర్లక్ష్యం వల్ల జరగడం దురదృష్టకరం. క్రమక్రమంగా ప్రమాదాలసంఖ్య పెరుగుతున్నందున పారిశ్రామిక, రహదారి భద్రతల మీద ప్రత్యేక దృష్టి పెట్టి, ముందస్తు తగు జాగ్రత్తలు పాటించడం వల్ల కొంతైనా ప్రమాదాలను తగ్గించవచ్చు. అనుకోకుండా జరిగే ప్రమాదాల నుంచి ఎలా బయటపడాలో అవగాహన ఉండడంవల్ల మరణాలసంఖ్యను తగ్గించే అవకాశం ఉంది. అందుకే ఈ సందర్భంగా సమావేశాలు, శిక్షణాకార్యక్రమాలు, సెమినార్లు,ఉద్యోగులు, కార్మికులకు ప్రమాదాలు ఎలా జరిగే అవకాశాలు, అవిజరిగినప్పుడు ఎలా స్పందించాలనే అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఉద్యోగులు,సామాన్య ప్రజలు తమ జీవనవిధానంలో,వృత్తుల్లోభద్రత, ఆరోగ్య రక్షణను ఒక అంతర్గత భాగంగా మలుచుకునేలా చేయడంవల్ల ప్రమాదాలను ఎలా నివారించవచ్చునో పలు కార్యక్రమాలద్వారా అవగాహన కల్పిస్తున్నారు. ●

# విదేశీ కంపెనీలకు రాయితీలెందుకు?

తిరుమలశెట్టి సాంబశివరావు

తోటివాడు తొడ కోసుకుంటే తాను మెడ కోసుకుంటా అన్నాడట వెనుకటికొక ఆవేశపరుడు. అలా నేడు మన ప్రభుత్వాలు కూడా పోటీపడి ప్రజలకి అవసరం లేని విలాసవంతమైన అమెరికా వాహన కంపెనీలకు ఉపాధి పేరుతో వివిధ రాయితీలు కల్పిస్తున్నాయి. తాజాగా ఏపీ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉదారంగా రాయితీలిచ్చి రాష్ట్రంలో ఖరీదైన అమెరికా టెస్లా కార్ల కంపెనీ స్థాపనకు ప్రయత్నిస్తుంది. ఆ సంస్థ అధిపతి ఎవరో కాదు, భారతీయ వలసదారులను తగిన గుర్తింపు కార్డులు లేవని వున్న పళంగా సరుకు రవాణా చేసినట్లు వారిని మన దేశానికి తరలిస్తున్న అమెరికా ప్రభుత్వానికి సలహాలు ఇస్తున్న ఎలాన్ మస్క్ మహాశయుడే. పేరు గొప్ప అమెరికా ప్రభుత్వమే ఆర్థిక క్లిష్ట పరిస్థితుల నుండి బయట పడేందుకు అమెరికా ఉత్పత్తులు ఫస్ట్, బెస్ట్ అంటూ అమెరికా పౌరసత్వం కోరుకునే ప్రతి భారతీయ కుబేరుడు 40 కోట్ల రూపాయలకు పైగా సొమ్ము తమ దేశానికి చెల్లించాలని అమెరికా ప్రభుత్వం వింత షరతు విధిస్తుంది. అలాగే మన దేశం కూడా దేశాభిమా నంతో మన దేశీయ ఉత్పత్తులనే ప్రోత్సహించాలి. వారి దేశపు కార్లు మన దేశానికి అత్యవసరమో, నిత్యవసరమో కాదు దిగుమతులు చేసుకోటానికి. పేరుకు స్వదేశీ తయారీ అని చెప్పినా, అత్యధిక భాగం ఖరీదైన విడిభాగాలని వారి దేశం నుండి దిగుమతి చేసుకోవాల్సిందే. లాభం లేనిదే వ్యాపారి వరదకు కొట్టుకుపోడు అన్నసామెత వలె, ఊరకే రారు మహానుభావులు. ఆ విదేశీ పెట్టుబడిదారులు తమ లాభాలను డాలర్లరూపంలో తమ దేశానికే తరలించుకొని పోతూనేవుంటారు. అందుకే స్వాతంత్ర్యానంతరం నుండి మన దేశం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నా అమెరికా వారితో వ్యాపార లావాదేవీలూ, అవసరంలేని వారి వస్తు దిగుమతులు కూడా పెరుగుతూ, నానాటికీ డాలరుతో రూపాయి విలువ ఎంతో క్షీణిస్తుంది. ఇప్పటికే మన స్వదేశీ మారుతీ కంపెనీల వంటివి దేశంలో అవసరాన్ని మించి కార్లను ఉత్పత్తి చేస్తు న్నాయి. ఒకప్పుడు ఒక వెలుగువెలిగిన స్వదేశీ అంబాసిడర్ కార్ల కంపెనీ, బజాజ్ స్కూటర్ల కంపెనీల వంటివి డిమాండ్ లేక




మూతలు పడుతున్నాయి. విద్యుత్ కార్లయినా, పెట్రోల్, డీజిల్ కార్లయినా ఇప్పటికే అవసరాన్ని మించిన వాహనాల వాడకంతో ప్రజలు ముఖ్యంగా పట్టణ ప్రాంతా ల్లో ట్రాఫిక్ చక్రబంధంలో ఇరుక్కుంటూ తరచుగా ఇబ్బందులు పడుతూనేవున్నారు. ఆ రోజువారీ సమస్యలు మన ప్రజా ప్రతినిధులకు తెలియకపోవచ్చు. తాజాగా ప్రధానీ మోడీ కూడా మన ప్రజలు ముఖ్యంగా యువత మోటార్‌వాహనాల వాడకం పెరిగి, శారీరక శ్రమ తగ్గిఊబకాయం, బీపీ, షుగర్ జబ్బుల వంటి జబ్బులతో అనారోగ్యం పాల వుతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. ధనిక దేశాలైన హాలెండ్, డెన్మార్క్ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో సైతంమంత్రులు, అధికారులు కూడా తరచూ సైకిళ్లపై వెళ్లి అధికార విధులు నిర్వర్తిస్తుంటే ఇక్కడ అంతగా అవసరం లేకపోయినా, కాలక్షేపం కోసం వాహనాలు వాడేవారు పెరిగిపోతున్నారు.డబ్బు వున్నదని ధనికులు,పెట్రోల్ అలవెన్సులు వస్తాయని ఉద్యోగులు, వారిని చూసి పులినిచూసి నక్కవాత పెట్టుకున్నట్లు మరికొందరు ఇరుగు పొరుగువారు అంతగా అవసరం లేకపోయినా, చౌక రుణాల మోజులో అప్పులు చేసి కొనుగోలు చేయడం ఎక్కువైంది. కొందరు కొత్త మోజు తీరగానే, వాహనాలు వాడకుండా నెలల తరబడి ప్రధాన రోడ్లపైనే పార్కింగ్ చేసి వుంచుతుంటే ప్రజలకు ముఖ్యంగా ఇరుకు సందులో సైతం తీవ్ర అసౌకర్యంగా వుంటుంది. కనుక అటువంటి వాహన యజమానుల నుండి పార్కింగ్ ఫీజులు వసూలు చేయాలి. ప్రజలకు హక్కులతోపాటు బాధ్యతలు కూడా తెలిసి వస్తాయి. ఇప్పటికీ మనది గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ మంది పేదలు నివసించే పేదల దేశమే. కనుక ఆటో రంగానికి అనవసర ప్రాధాన్యత తగ్గించి ప్రభుత్వరాయితీలు, ప్రోత్సాహకాలు గ్రామీణ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులు వ్యవసాయ రంగం వంటి వాటికి ఇస్తే ఆయారంగాల్లో వారికి కూడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడటమే గాక, ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగి, వాటి ధరలు దిగివచ్చి, సామాన్య ప్రజానీకానికి అందుబాటులోకి వస్తాయి. పేదలకు పోషకాహారలోపం తీరుతుంది. వెలుగొండ ప్రాజెక్ట్ వంటివి యుద్ధ ప్రాతిపదిక న పూర్తి చేస్తే సాగు నీరు తాగునీటి కొరత తీరి నిత్య గ్రామీణ వలసలు తగ్గుముఖం పడతాయి. ఆయా ప్రాంతాల సామాన్య ప్రజానీకానికి ఎంతో మేలు చేస్తుంది. ●

# పుతిన్‌కంటే వలసవాదులతోనే ప్రమాదం

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పోస్టు వైరల్



**వాషింగ్టన్, మార్చి 3:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ కంటే అక్రమ వలసదారులతోనే ముప్పు ఎక్కువ అని అన్నారు. ఈ మేరకు ట్రూత్ సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టారు. 'మనం పుతిన్ గురించి ఎక్కువ ఆందోళన చెందాల్సిన పనిలేదు. మన దేశంలోకి ప్రవేశించే రేప్ గ్యాంగ్స్, డ్రగ్ లార్డ్స్, హంతకులు, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిపైనే ఎక్కువగా దృష్టి సారించాలి. అప్పుడే మనకు ఐరోపా వంటి పరిస్థితి ఉండదు' అని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. రెండోసారి అమెరికా పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపారు. తమ దేశంలో ఉండటానికి సరైన పత్రాలు లేని, అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన వారిని ట్రంప్ వెనక్కి పంపుతున్నారు. ఈ క్రమంలో ఆయన అనుసరిస్తోన్న విధానాలపై నిరసన వ్యక్తమవుతోన్నా వెనక్కి తగ్గడం లేదు. దీంతో అమెరికా చరిత్రలోనే అతి పెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. ఆయా దేశాలకు పంపేందుకు వాణిజ్య, సైనిక విమానాలను వినియోగిస్తోంది. అక్రమంగా వలస వెళ్లిన కొందరు భారతీయుల్ని సైనిక విమానాల్లో వెనక్కి పంపించిన సంగతి తెలిసిందే. అలాగే తాను తీసుకున్న చర్యల వల్లే అమెరికా-మెక్సికో సరిహద్దు ల్లో అక్రమ వలసలు భారీగా తగ్గినట్లు ఇప్పటికే ఆయన వెల్లడించారు. ఫిబ్రవరిలో కేవలం 8,326 మంది అక్రమ వలసదారులు మాత్రమే దేశ సరిహద్దుల్లో పట్టు పడ్డారని ట్రంప్ పేర్కొన్నారు. జోబైడెన్ అధి కారంలో ఉన్న సమయంలో ప్రతినెలా దేశంలోకి మూడులక్షల మంది అక్రమంగా ప్రవేశించేవారని గుర్తు చేశారు. ఈ గణాంకాలకు సంబంధించి సిబిపి విడుదల చేసిన నివేదికలను ఉటం కించారు. దాదాపు 95 శాతం వలసలు తగ్గినట్లు వెల్లడించారు. తన పాలనలో ఎవరైనా చట్టవిరుద్ధంగా దేశంలోకి ప్రవేశించాలని ప్రయత్నిస్తే పెద్ద మొత్తంలో జరిమానాలు, తక్షణ బహి ష్కరణను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ట్రంప్ ప్రకటనను పలు వార్తాసంస్థలు తప్పుబట్టాయి. ఆయన చూపిన గణాంకాలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని దుయ్యబట్టాయి. అమెరికా కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ విడుదల చేసిన డేటాను ఫాక్స్ న్యూస్ పంచుకుంది. బైడెన్ అధికారంలో ఉన్న చివరి వారంలో దాదాపు 20,086 మంది అక్రమ వలసదారులను గుర్తించినట్లు పేర్కొంది. ట్రంప్ అధికారంలోకి వచ్చిన మొదటివారంలో 7,287 మంది పట్టుబడ్డారని వెల్లడించింది. అయితే అధ్యక్షుడు పేర్కొన్నట్లు ఈ సంఖ్యలో గణనీయమైన తగ్గుదల అనటం నిజం కాదని కేవలం 65 శాతం మాత్రమే తగ్గాయని తెలియజేసింది.

# కొత్తదంపతులు వెంటనే పిల్లల్ని కనాలి..



## రాష్ట్ర ప్రజలను కోరిన తమిళనాడు సిఎం స్టాలిన్

**చెన్నై, మార్చి 3:** లోక్‌సభ నియోజకవర్గ పునర్వ్యవస్థీకరణ విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రం విమర్శలు చేస్తున్నారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకుముందు మేం కుటుంబనియంత్రణపై దృష్టి సారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి' అని సిఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొళత్తూర్‌లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో లోక్‌సభ నియోజకవర్గ పునర్వ్యవస్థీకరణ జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడింది అని వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ అంశంపై చర్చించేందుకు ఈనెల 5న సిఎం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. ఇందులో పాల్గొనాలంటూ ఎన్నికల సంఘంలో నమోదైన రాష్ట్రంలోని 40కు పైగా పార్టీలకు ఆహ్వానం పంపారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన పనులను కేంద్ర ప్రభుత్వం 2026లో చేపట్టనున్న నేపథ్యంలో జనాభా ఆధారంగా ఇది జరిగితే రాష్ట్రానికి 8 నియోజకవర్గాల వరకు తగ్గుతాయని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అమెరికాకు రుణపడి ఉన్నాం.. ట్రంప్‌తో ఒప్పందానికి ఓకే

## ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీ వ్యాఖ్య



**కీవ్, మార్చి 3:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీ ఇటీవల మీడియా ఎదుటే వాగ్వాదానికి దిగడం యావత్ ప్రపంచాన్ని నివ్వెరపర్చింది. ట్రంప్‌తో భేటీ వివాదంగా మారడంతో ఆ సమావేశాన్ని అర్థంతరంగా ముగించుకొని జెలెన్‌స్కీ బయటకు వచ్చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా ఆయన అగ్రరాజ్యంతో సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో డీల్‌కు తాను సిద్ధమేనన్నారు. అంతేకాదు.. అమెరికాకు ఉక్రెయిన్ ప్రజలు ఎల్లప్పుడు రుణపడి ఉంటారని తెలిపారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగింపుపై చర్చించేందుకు ఆదివారం లండన్‌లో ఐరోపా దేశాధినేతల సమావేశం జరిగింది. ఇందులో జెలెన్‌స్కీ పాల్గొన్నారు. తర్వాత తాజా పరిణామాలపై ఆయన స్పందించారు. 'అమెరికాతో సత్సంబంధాలను కాపాడుకోగలను. నిర్మాణాత్మక సంభాషణ కోసం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆహ్వానిస్తే మరోసారి భేటీకి వెళ్తా. తీవ్రమైన, నిజమైన సమస్యలను పరిష్కరించుకోవడానికి ఎప్పుడూ నేను సిద్ధమే. ఖనిజాల ఒప్పందంపై ఇరువర్గాల మధ్య ఏకాభిప్రాయం కుదిరితే దానిపై సంతకం చేసేందుకు నేను సిద్ధమే' అని జెలెన్‌స్కీ వెల్లడించారు. అనంతరం సామాజిక మాధ్యమాల్లో వీడియో సందేశం విడుదల చేశారు. 'ఐరోపా నుంచి మాకు పూర్తి మద్దతు ఉందనేది మరోసారి స్పష్టమైంది. శాంతి పునరుద్ధరణ అనే ప్రధాన అంశంపై అంతా ఐక్యంగా ఉన్నాం. ప్రస్తుత పరిస్థితుల్లో మాకు వాస్తవమైన భద్రతా హామీలు ముఖ్యం. యుకె, ఐరోపా సమాఖ్య, తుర్కియే వంటి దేశాలు దీనిపై కృతనిశ్చయంతో ఉన్నాయి. ఇక్కడ అమెరికా ప్రాధాన్యతను కూడా మనం అర్థం చేసుకోవాలి. యుఎస్‌ఎ నుంచి మాకు అందుతున్న సాయంపై మేం ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం. వారికి కృతజ్ఞతలు తెలపని రోజు లేదు. మా స్వాతంత్ర్యాన్ని కాపాడుతున్న వారికి ధన్యవాదాలు. సుదీర్ఘ యుద్ధం కాదు.. మాకు శాంతి కావాలి. అందుకే భద్రతా హామీలు ముఖ్యమని మేం చెబుతున్నాం' అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. రష్యా చేస్తున్న యుద్ధానికి తెర దించడానికి శాంతి ఒప్పందం కుదర్చడం, దానికి బదులుగా ఉక్రెయిన్‌లోని అరుదైన ఖనిజాల తవ్వకానికి అనుమతించాలని అమెరికా చేసిన ప్రతిపాదనపై చర్చించడానికి జెలెన్‌స్కీ గత వారమే శ్వేతసౌధానికి వెళ్లారు. భవిష్యత్తులో తమపై రష్యా ఏదైనా దురాక్రమణకు పాల్పడితే రక్షణ కల్పించాలని ఆయన ఒత్తిడి చేశారు. ఇది అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉపాధ్యక్షుడు జెడి వాన్స్‌లకు ఆగ్రహం తెప్పించింది. సాయం అందించిన దేశానికి కృతజ్ఞతలు చెప్పడం మాని అవమానిస్తున్నారంటూ వారు జెలెన్‌స్కీపై మీడియా ముందే మండిపడ్డారు. ఈ చర్చలు కాస్తా రసాభాసగా మారడంతో ఖనిజాల ఒప్పందంపై సంతకం చేయకుండానే శ్వేతసౌధం నుంచి జెలెన్‌స్కీ బయటకు వచ్చేశారు.

# స్వల్పంగా కోలుకున్న పోప్ ఫ్రాన్సిస్



**రోమ్, మార్చి 3:** వృద్ధాప్య సమస్యలతో రోమ్ ఆసుపత్రిలో చేరిన కాథలిక్ మతపెద్ద పోప్ ఫ్రాన్సిస్ ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని ఆసుపత్రి బులిటెన్ వెలువరించింది. ఆయనకు ప్రస్తుతం యంత్రాలసాయంతో ఉన్న వెంటిలేటర్ పరిస్థితి అవసరం లేదని కూడా వివరించింది. శ్వాసకోస ఇబ్బందులనుంచి ఆయన కొంతమేర రికవరీ అయ్యారని ఆయన ఉఛ్వాసనిశ్వాసలు సులభంగానే తీసుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు. అలాగే న్యూమోనియానుంచి కూడా కోలుకుంటున్నట్లు తెలిపారు. 88 ఏళ్ల పోప్ ఇపుడు ఆక్సిజన్ సాయంలేకుండానే కొనసాగుతున్నారని, రెండురోజులక్రితం తీవ్రస్థాయిలో దగ్గు వచ్చినా ఇపుడు పూర్తిగా కోలుకున్నారని కొత్తగా శ్వాసకోస ఇన్ఫెక్షన్ వచ్చిందేమోనని అనుమానించిన వైద్యులు సమగ్ర చికిత్సల అనంతరం అవేమీ లేదని చెప్పారు. అయితే ప్రాణాపాయస్థితి నుంచి పూర్తిగా బయటపడ్డారని మాత్రం చెప్పలేమని, మరికొంతకాలం వైద్యుల పర్యవేక్షణలోనే కొనసాగాల్సి ఉందని చెప్పారు. గతనెల 14వ తేదీనుంచి ఫ్రాన్సిస్ ఆసుపత్రిలోనే ఉన్నారు. ఆయనకున్న ప్రైవేటు ఛాపెల్‌లో ప్రార్థనలు నిర్వహించారు. వాటికన్ సెక్రటరీ ఆఫ్‌స్టేట్ కార్డినల్‌పీట్రో పారోలిన్, చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఆర్చిబిషప్ ఎగ్గార్ పెనా పార్రాతో కలిసి ఆరోజు ఉదయం పూట ప్రార్థనల్లో పాల్గొన్నారు. అయితే తర్వాత ప్రైవేటు చాపెల్‌లో వారిమధ్య జరిగిన చర్చల వివరాలు మాత్రం తెలియరాలేదు. వాటికన్‌లో ఉన్న కాలంలో వారంలో కనీసం ఒక్కసారి అయినా వారితో కలిసేవారని తేలింది. గెమెల్లి ఆసుపత్రినుంచి పోప్ ఒక లేఖను కూడా విడుదలచేసారు. వైద్యులు తనపట్ల నిరంతరం శ్రద్ధతీసుకుంటున్నారని, వారి ధన్యవాదాలు తెలిపారు.

తాను కోలుకోవాలని ప్రార్థనలుచేసిన అందరికీ ఆయన అభినందనలు తెలిపారు. అలాగే ఉక్రెయిన్‌లో శాంతినెలకొనాలని ప్రార్థనలు చేయాలని ఆయన కోరారు.



# జోర్డాన్ సరిహద్దుల్లో కేరళ వ్యక్తి కాల్చివేత

**న్యూఢిల్లీ, మార్చి 3:** భారత్‌కు చెందిన ఒక వ్యక్తి జోర్డాన్ సరిహద్దునుంచి ఇజ్రాయెల్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించాడు. ఇది గమనించిన జోర్డాన్‌సైనికులు ఆతడిని కాల్చి చంపారు. మృతుడు కేరళలోని తుంబాకు చెందిన 47 యేళ్ల థామస్ గాబ్రియేల్ పెరేరాగా గుర్తించారు. ఆతడి బంధువు ఎడిసన్ కాల్పుల్లో గాయపడినా ప్రాణాలు దక్కించుకున్నాడు. చికిత్స తర్వాత ఆతడిని భారత్‌కు పంపించారు.ఫిబ్రవరి పదవ తేదీ ఈసంఘటన జరిగిందని జోర్డాన్ భారత రాయబార కార్యాలయం తెలిపింది. దురదృష్టవశాత్తూ భారత జాతీయుడు మరణించాడని సమాచారం ఇచ్చింది. మృతదేహం భారత్‌కు తరలించేందుకు జోర్డాన్ అధికారులతోకలిసి పనిచేస్తున్నామని ఎక్స్‌లో పోస్టుచేసింది. కాగా థామస్ గాబ్రియేల్ పెరేరా ఐదేళ్లపాటు కువైట్‌లోపనిచేసాడు. గతనెల 5న కేరళనుంచి విజిట్‌వీసాపై జోర్డాన్ వెళ్లినట్లు చెప్పారు. గతనెల 9న పెరేరా తన భార్యకు చివరిసారి ఫోన్‌చేసాడని, తన కోసం ప్రార్థించాలనిచెప్పి కాల్ కట్‌చేసినట్లు కుటుంబసభ్యులు ఆ తర్వాత జోర్డాన్ సైనికుల కాల్పుల్లో మరణించినట్లుగా తమకు సమాచారం అందిందని చెప్పాడు.

# పబ్లిక్‌షోలో బూతు జోకులు ప్రతిభ అనుకుంటున్నావా?

## రణ్‌వీర్ అల్హాబాదియాకు సుప్రీం చురకలు



**న్యూఢిల్లీ, మార్చి 3:** హ్యాసం కోసం పబ్లిక్‌షోలలో బూతుజోకులు వేయడం ప్రతిభ అనుకుంటున్నావా అంటూ ఇండియాస్ గాట్‌లేటెంట్‌షో యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియాపై సుప్రీం కోర్టు అక్షింతలు వేసింది. అదే సమయంలో దిరణ్‌వీర్‌షోను పునఃప్రారంబించడానికి సర్వోన్నత న్యాయస్థానం అనుమతించింది. అయితే తనషోలోచేసే ప్రసారాలు మన సామాజిక నిబంధనలకు లోబడి ఉండాలనిసూచించింది. ఏదైనా కార్యక్రమంలో ప్రసారంచేయకూడని అంశాలగురించి అందుకు సంబంధించిన నియమనిబంధనలగురించి ప్రభుత్వం ప్రచారంచేయాలని సూచించింది. తన రణ్‌వీర్‌షో పునఃప్రారంభానికి అనుమతిఇవ్వాలని కోరుతూ రణ్‌వీర్ అల్హాబాదియా దాఖలు చేసిన పిటిషన్ విచారించిన సందర్భంగా సుప్రీంకోర్టు రణ్‌వీర్‌కు తీవ్రస్థాయిలో చురకలువేసింది. ఇండియాస్ గాట్ లేటెంట్‌షోలో ఈనెల 17న యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియా ఓ కంటెస్టెంట్‌కు బూతు ప్రశ్నవేసాడు. మీ పేరెంట్స్ శృంగారాన్ని మీరు ఒకసారి చూస్తే మళ్లీమళ్లీ చూడాలనుకుంటారా లేదంతే అంతటితో ఆపేస్తారా అని ప్రశ్నించాడు. ఈ ప్రశ్న నెటిజన్లను తీవ్ర ఆగ్రహం రప్పించింది. పబ్లిక్‌షోలో ఇలాంటి ప్రశ్న అడగడం ఏమిటని మండిపడ్డారు. దాంతో రణవీర్‌షోలను నిషేధించి ఆయనపై కేసులు నమోదుచేసారు. ఇదిలా ఉంటే డిజిటల్ కంటెంట్‌పై మార్గదర్శకాలు రూపొందించేటపుడు ఈ అంశాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది.

# కాంగ్రెస్‌నేత హిమానీ నర్వాల్ హత్య కేసులో ఒకరి అరెస్ట్

**రోహతక్, మార్చి 3:** హర్యానాకు చెందిన యువ కాంగ్రెస్ నాయకురాలు హిమానీ నర్వాల్ హత్య కేసు సంచలనం సృష్టించింది. దుండగులు ఆమెను మార్చి 1న హత్యచేసి, మృతదేహాన్ని సూట్‌కేసులో కుక్కి రోహతక్, ఢిల్లీ హైవేపై పడేశారు. ఈ కేసులో నిందితులను త్వరగా పట్టుకోవడానికి పోలీసులు సిట్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఆమెను హత్య చేసింది తానేనంటూ నిందితుడు అంగీకరించినట్లు తెలుస్తోంది. ఆమెతో తనకు సన్నిహిత సంబంధం ఉందని ఆ వ్యక్తి చెప్పడం గమనార్హం. తరచూ తన నుంచి డబ్బులు డిమాండ్ చేయడంతోనే ఆమెను చంపేశానని అతడు పోలీసుల విచారణలో చెప్పినట్లు సమాచారం. షఫిబ్రవరి 27 మధ్యాహ్నం వరకు తాను తన కుమార్తెతో ఉండి, అదే రోజు సాయంత్రం ఢిల్లీలో ఉన్న తనకుమారుడి వద్దకు వెళ్లానని హిమానీ తల్లి సవిత పేర్కొన్నారు. 28న కాల్‌మండూలో జరగనున్న కాంగ్రెస్ రోడ్‌షోకి హాజరు కావాల్సి ఉందని కుమార్తె తనతో చెప్పినట్లు తెలిపారు. తన కుమార్తె రాజకీయంగా ఎదుగుతుండడం చూసి సొంత పార్టీకి చెందిన వ్యక్తులు కొందరు ఓర్వలేకపోయారని మృతురాలి తల్లి ఆరోపించారు. రాష్ట్ర మాజీ సిఎం, కాంగ్రెస్ నేత భూపిందర్ హుడా కుటుంబంతో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని తెలిపారు. దీనిని తట్టుకోలేని పార్టీ నాయకులు ఈ దారుణానికి పాల్పడి ఉంటారని ఆమె ఆరోపించారు. తన కుమార్తెను హత్య చేసిన నిందితులను అరెస్ట్ చేసే వరకు ఆమె అంత్యక్రియలు నిర్వహించమని వెల్లడించారు. హిమానీ నర్వాల్ పార్టీకి సంబంధించిన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు. జమ్మూకశ్మీర్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రలోనూ ఆమె రాహుల్‌తో కలిసి నడిచారు. గత అయిదు నెలలుగా రోహతక్‌లోని వైష్‌కాలేజ్ ఆఫ్‌లా నుంచి కోర్సును అభ్యసిస్తున్నారు. 28న పార్టీ నిర్వహించే రోడ్‌షోకు హాజరవుతున్నట్లు ఢిల్లీలోని కుటుంబసభ్యులకు చెప్పారు. నాటి నుంచి కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులకు చెప్పారు.

నాటినుంచి కనిపిం చకుండా పోవడంతో పోలీసులు సమాచారం ఇచ్చారు. దర్యాప్తు చేస్తున్న సమయంలో రోహతక్, ఢిల్లీ రహదారిపై పడేసి ఉన్న ఓ సూట్ కేస్‌లో ఆమె మృత దేహం లభ్యమైంది.



భారత్‌జోడోయాత్రలో రాహుల్‌తో కలిసి నడిచిన నర్వాల్(ఫైల్)



# అయోధ్య రామాలయంపై దాడికి ఉగ్రవాదుల కుట్ర

## భగ్నం చేసిన గుజరాత్ పోలీసులు

**లక్నో, మార్చి 3:** అయోధ్యలోని రామాలయంతోపాటు పలు మతపరమైన సంస్థలపై దాడికి ఉగ్రవాదులు కుట్ర పన్నారు. ఈ కుట్రను గుజరాత్ పోలీసులు భగ్నం చేశారు. గుజరాత్‌కు చెందిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఎటిఎస్) పోలీసులు హర్యానాలోని ఫరీదాబాద్‌లోగల పాలి ఏరియాలో ఒక ఉగ్రవాదిని అరెస్టు చేశారు. అతని నుంచి రెండు గ్రెనేడ్‌లు, విప్లవ సాహిత్యం స్వాధీనం చేసుకున్నారు.

కేంద్ర ఏజెన్సీలు, ఫరీదాబాద్ ఎస్‌టిఎఫ్‌తో కలిసి సంయుక్తంగా గుజరాత్ ఎటిఎస్ ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు చేపట్టింది. టెర్రరిస్టుల టార్గెట్‌లలో అయోధ్య రామమందిరంపై దాడి చేయడం కూడా ఒకటిగా ఉన్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. కాగా ఫరీదాబాద్‌లో అరెస్టు అయిన ఉగ్రవాది ఉత్తరప్రదేశ్‌కు చెందిన 19 యేళ్ల అబ్దుల్ రెహ్మాన్‌గా గుర్తించారు. అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న గ్రెనేడ్‌లను నిర్వీర్యం చేశారు. రెహ్మాన్‌కు ఉగ్ర సంస్థలతో ఉన్న సంబంధం, అతని టార్గెట్‌కు సంబంధించి మరింత సమాచారం రాబట్టేందుకు పోలీసులు అతడిని గుజరాత్‌కు తరలిస్తున్నారు. రెహ్మాన్ అరెస్టుతో భారీ ఉగ్రదాడి కుట్ర భగ్నమైనట్లు పోలీసులు సెర్చింగ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. అబ్దుల్ రెహ్మాన్ అరెస్టు ద్వారా అయోధ్య రామాలయంపై దాడికి కుట్ర పన్నినట్లు బయటపడటంతో అయోధ్యలో హై అలర్ట్ ప్రకటించారు. ముఖ్యంగా రామాలయం దగ్గర భద్రతను పటిష్టం చేశారు.

# నెలరోజుల శిశువుకు ఇనుపకడ్డీతో వాతలు

### ఒడిశాలో వెలుగుచూసిన దారుణం

**భువనేశ్వర్, మార్చి 3:** ఒడిశాలోని నవరంగాపూర్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. చికిత్స పేరుతో అనారోగ్యంతో బాధపడుతున్న నెల రోజుల శిశువుకు కుటుంబసభ్యులు ఇనుపకడ్డీని కాల్చి శరీరంపై 40 వాతలు పెట్టారు. విషయం తెలుసుకున్న గ్రామపంచాయతీ సిబ్బంది చిన్నారిని వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. గంభరిగూడ పంచాయతీ పరిధిలోని ఓ గ్రామంలో ఈ ఘటన వెలుగుచూసింది. గ్రామానికి చెందిన కుటుంబంలోని నెలరోజుల వయసున్న ఓ చిన్నారి వారం రోజులుగా తీవ్ర జ్వరం, జలుబుతోబాధపడుతోంది. ఎంతకీ ఆరోగ్యం కుటుటపడకపోవడంతో కుటుంబ సభ్యులు పసివాడికి గాలి సోకిందని భావించారు. వైద్యం అందించడానికి బదులు మూఢనమ్మకాలకు ప్రభావితమై ఇనుపకడ్డీని కాల్చి దానితో శిశువు శరీరంపై 40 చోట్ల వాతలు పెట్టారు. అనంతరం చిన్నారి ఆరోగ్యం మరింత క్షీణించడంతో పంచాయతీ సిబ్బంది స్థానిక ఉమర్‌కోట్ ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. అనారోగ్యం పాలైన వారికి ఈ విధంగా వేడి లోహంతో ముద్ర వేయడం వల్ల శరీరంపై ఉన్న దుష్టశక్తులు పోతాయని ఇక్కడివారు నమ్ముతారని అధికారులు పేర్కొన్నారు. ఇదే విధంగా చిన్నారి తలపై, కడుపుపై 40 వాతలు పెట్టారని అన్నారు. విషయం తెలుసుకున్న నవరంగాపూర్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సంతోష్‌కుమార్ పండా ఆసుపత్రిని సందర్శించి శిశువు ఆరోగ్య పరిస్థితి గురించి ఆరాతీశారు. మారుమూల గ్రామాల ప్రజలుమూఢనమ్మకాల బారినపడకుండా వారికి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

# గంగాజలాలు స్నానానికి పనికిరావు

### బీహార్ అసెంబ్లీలో ఆర్థికసర్వే నివేదిక వెల్లడి

**పాట్నా, మార్చి 3:** కాలుష్యం కారణంగా బీహార్‌లోని అనేక ప్రాంతాల్లో గంగానది నీరు స్నానానికి కూడా పనికిరాదని రాష్ట్ర అసెంబ్లీలో ఇటీవల ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే వెల్లడించింది. నీటిలో అధిక స్థాయిలో బ్యాక్టీరియాలు అంటే టోల్ కోలిఫామ్, ఫీకల్‌కోలిఫాం ఉన్నాయని పేర్కొంది. ఈమేరకు బీహార్ కాలుష్య నియంత్రణ మండలి రాష్ట్రంలోని 34చోట్ల పక్షం రోజులకొకసారి గంగానది నీటి నాణ్యత పరిశీల నలో వెల్లడి అయింది. గంగానది దాని ఉపనదుల ఒడ్డున ఉండే పట్టణాలనుంచి మురుగునీరు ఇళ్లనుంచి వచ్చి కలిసే వ్యర్థనీటి కారణంగా బ్యాక్టీరియా అధిక మొత్తంలో చేరిం దని సర్వే పేర్కొంది. ఇదే సమయంలో గంగా దాని ఉపనదుల్లో పీహెచ్, డిజాల్వ్‌డ్ ఆక్సిజన్, బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్ వంటి ఇతర పారామీటర్లు పరిమితస్థాయిలో ఉన్నాయని, ఈనీరు జలజీవిరాశులకు చేపల పెంపకానికి, వ్యవసాయానికి సరిపోతాయని తెలిపింది. బిఎస్‌పిబిసి ఛైర్మన్ శుక్లామాట్లాడుతూ కేంద్ర కాలుష్యనియంత్రణ మండలి ప్రమాణాలకన్నా గంగానదిలో చాలా చోట్ల ఫీకల్ కోలిఫాం పరిమితి మించిపోయిందని దీనితో ఆనీరు స్నానానికి పనికిరాదని అన్నారు. నదిలోకి వచ్చే నీటిశుద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.



# అయోధ్య మునిసిపాలిటీకి పాదరక్షల సమస్య

## గుట్టలుగా పేరుకున్న చెప్పులను ప్రొక్లెయిన్లతో తరలింపు

**అయోధ్య (యుపి), మార్చి 3:** ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా భక్తుల రద్దీ అయోధను కూడా తాకడంతో స్థానిక నగర పాలికకు గత నెల రోజులుగా గుట్టలుగా పేరుకుపోతున్న చెప్పుల తొలగింపు పెద్ద సమస్యగా మారింది. ప్రతిరోజు లక్షల సంఖ్యలో భక్తులు విడిచిపెడుతున్న పాదరక్షల తరలింపుకు అధికారులు పొక్లెయిన్లు, ట్రాలీలను వాడాల్సి వస్తోంది. ఆలయంలోకి రాక, పోకల నిబంధనలు మార్చడమే ఈ సమస్యకు కారణం. ఆలయ ప్రవేశంలో ఉన్న మొదటిగేటు వద్ద భక్తులు చెప్పులు విడిచిపెడ తారు. గుడి లోపల దాదాపు అర కిలో మీటరు మేర ఉన్నవృత్తాకార మార్గాల్లో తిరిగి, దర్శనానంతరం మళ్లీ అదే గేటునుంచి ఇదివరకు బయటకు వెళ్లేవారు. నెలరోజులుగా విపరీతమైన రద్దీ ఉండడంతో 3వ నంబర్ గేటు నుంచి బయటకు పంపుతున్నారు. మళ్లీ మొదటి గేటు వద్దకు వచ్చి చెప్పులు తీసుకోవాలంటే అయిదారు కిలో మీటర్లు నడవాలి. దీంతో చాలా మంది పాదరక్షలు తీసుకోకుండానే వెళ్లిపోతున్నారు.

# అమెరికా, జపాన్‌లలో కార్చిచ్చు..




**నార్త్‌కరోలినా(యుఎస్), మార్చి 3:** అమెరికాలోని ఉత్తర కరోలినా, దక్షిణ కరోలినా రాష్ట్రాల్లో కార్చిచ్చు వ్యాపించింది. ఇప్పటికే వలేమందిని సురక్షితప్రాంతాలకు తరలించారు. అగ్నిమాపక సిబ్బంది దానిని ఆర్పేందుకు తీవ్రస్థాయిలో యత్నిస్తున్నారు. దక్షిణ కొరోలినా రాష్ట్ర అటవీసంరక్షణ విభాగంప్రకారం ఇప్పటికే 4.9 చదరపు కిలోమీటర్లమేరకు అటవీభూమి దగ్ధమైపోయింది. ఇప్పటివరకూ ఈ కార్చిచ్చులో ఎవరు గాయపడినట్లు ప్రాణా లు కోల్పోయినట్లు సమాచారం లేదు. సౌత్‌కరోలినాలో అత్యవసర పరిస్థితి విధిస్తు న్నట్లు రాష్ట్ర గవర్నర్ హెన్రీ మెక్‌మాస్టర్ ప్రకటించారు. ఇకపరిస్థితిని అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది యత్నిస్తున్నట్లు వెల్లడించారు. మొత్తం 175 ప్రదేశాల్లో మంటలు వ్యాపిం చాయని తెలిపారు. నార్త్‌కరోలినాలో నాలుగు వేరువేరు అటవీప్రాంతాల్లో రేగిన కార్చిచ్చుతో 161 హెక్టార్లు దగ్ధం అయ్యాయి. వీటిలో ఉవారి జాతీయ ఆడవీ ప్రాంతంలో చెలరేగిన మంటలు అతిపెద్ద మంటలని చెపు తున్నారు.

**జపాన్‌లోనూ అతిపెద్ద కార్చిచ్చు**

గడచిన 30 ఏళ్లలో ఎన్నడూలేని కార్చిచ్చు ఈసారి వ్యాపించింది. ఒక వ్యక్తిప్రాణాలు పోగొట్టుకున్నాడు. ఇప్పటివరకూ 4500 ఎకరాల్లో అటవీసంపద కాలిబూడిదయ్యింది. ఈ మంటలు అసలు ఇప్పట్లో శాంతించేలా లేవని అధికారులు చెపుతున్నారు. ఆదేశ ఫైర్ అండ్ డిజాస్టర్‌మేనేజ్‌మెంట్ ఏజెన్సీ అంచనాలప్రకారం ఈ కార్చిచ్చును వారం రోజులక్రితమే గుర్తించారు. కనీసం 84ఇళ్లను కాల్చివేసింది. అదేసమయంలో ఒక వ్యక్తి ప్రాణాలు వదిలాడు. ఇక వారాంతంలో 4600మంది ఇళ్లను ఖాళీచేయాలని ఆదేశించారు. 1200ఇళ్లలోని వారిని అత్యవసర వసతి ప్రదేశాలకు పంపించేసారు. 1700మందిని మంటలు ఆర్పేందుకు తరలించారు. సహాయక చర్యలకోసం విమానాలుకూడా రంగంలోకి దిగాయి. 1992లోహొక్కైడోలో వచ్చిన కార్చిచ్చుతోపోలిస్తే చాలాపెద్దది అని ప్రభుత్వ పెద్దలుచెపుతున్నారు. ఆరోజుల్లో ఆకార్చిచ్చు వెయ్యి హెక్టార్ల అటవీ భూమిని దగ్ధంచేసింది.

# కన్నడరంగాన్ని విస్మరించిన రష్మికకు గుణపాఠంచెప్పాలి


## కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే రవి గనిగ



**బెంగళూరు, మార్చి 3:** నగరంలో జరుగుతున్న 16వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలకు సినీప్రముఖులు ఎవరూ రాకపోవడంపై రాష్ట్ర డిప్యూటి సీఎం డికె శివకుమార్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేసారు. తాజాగా నేషనల్‌క్రష్ రష్మిక మందన్నపై కాంగ్రెస్ ఎమ్మెల్యే రవి గనిగా తీవ్రస్థాయి విమర్శలుచేసారు. బెంగళూరు అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి హాజరయ్యేందుకు రష్మిక నిరాకరించిందన్నారు. తన కెరీర్‌ను ప్రారంభించిన పరిశ్రమను రష్మిక విస్మరించిందన్నారు. ఆమె కర్ణాటకలో కన్నడ చిత్రం కిరిక్‌పార్టీతో తన కెరీర్‌నుప్రారంభించిందని ఎమ్మెల్యే గనిగ గుర్తుచేసారు. గత ఏడాది అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి తాను ఆహ్వానం పంపితే నిరాకరించిందని మండిపడ్డారు. అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి రష్మికను ఆహ్వానించేందుకు మా ఎమ్మెల్యే స్నేహితుల్లో ఒకరు ఆమె ఇంటికి 10నుంచి 12 సార్లు వెళ్లారు.కానీ ఆమె ఈవెంట్‌కు హాజరయ్యేందుకు నిరాకరించారు. నా ఇల్లు హైదరాబాద్‌లో ఉందని చెప్పారు. ఈ వెంట్‌కు వచ్చేందుకు తనకు సమయంకూడా లేదని రాలేనని చెప్పారు. కన్నడచిత్రపరిశ్రమలో ఆమె కెరీం ప్రారంబించినా కన్నడభాషను విస్మరించారని, అగౌరవపరిచారని, కన్నడను విస్మరించిన రష్మికకు మనం గుణపాఠం చెప్పకూడదా అని గనిగ అన్నారు. కాగా ఈ కార్యక్రమంలో పట్టుమని పదిమంది నటులు కూడా పాల్గొనలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. అవసరముంటే వారికి ప్రభుత్వం సాయంచేయాలి. థియేటర్లు చిత్ర నిర్మాణానికి రాయితీలివ్వాలి. మేం అవకాశం ఇవ్వకుంటే థియేటర్లు నడపలేరు. ఎవరి నట్లు, బోల్టులు ఎలా సరిచేయాలో నాకు తెలుసు అని డికె వ్యాఖ్యానించారు.

# విచారణకు హాజరుకాని డిఐజి సునీల్ కుమార్ నాయక్

**ఒంగోలు, ప్రభాతవార్త** నరసరాపురం మాజీ ఎంపీ, ప్రస్తుత శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణమరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో అప్పటి సీఐడీ డీఐజీ గా పని చేసిన సునీల్ కుమార్ నాయక్ ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరు కాలేదు. విచారణకు హాజరు కాకపోవడంతో కనీసం సమాచారం కూడా ఇవ్వలేదు. సోమవారం ఉదయం 1గంటలకు విచారణకు హాజరు కావాలని సునీల్ కుమార్ నాయక్‌కు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే. రఘురామకృష్ణమరాజు పై కస్టోడియల్ టార్చర్ జరిగిన సమయంలో సునీల్ కుమార్ నాయక్ అక్కడే ఉన్నారని గుర్తించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీ సీఐడీలో డీఐజీగా సునీల్ కుమార్ నాయక్ పని చేశారు. ప్రస్తుతం ఆయన బీహార్‌లో ఫైర్ సర్వీసెస్ డీఐజీగా ఉన్నారు. రఘురామకృష్ణమరాజును అరెస్టు చేసి సీఐడీ ఆఫీసుకు తీసుకువచ్చిన సమయంలో సునీల్ కుమార్ నాయక్ అక్కడికి వచ్చారని ధృవీకరించారు. ఇప్పటికే నమోదు చేసిన వాంగూల్మాల ఆధారంగా ఆయన పాత్రపైన విచారించేందుకు రావాలని కోరినట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. బీహార్ కేడర్‌కు చెందిన సునీల్ కుమార్ నాయక్ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం డిప్యూటేషన్‌పై రాష్ట్రానికి తీసుకువచ్చి సీఐడీ డీఐజీగా పోస్టింగ్ ఇచ్చినవిషయం తెలిసిందే. వైసీపీ ప్రభుత్వ హయాంలో గుంటూరు సీఐడీ ప్రాంతీయ కార్యాలయంలో తనపై కస్టోడియల్ టార్చర్ జరిగిందని, అందుకు బాధ్యులైన అధికారులు, అప్పటి సీఎం జగన్‌పై రఘురామ కృష్ణమరాజు గుంటూరు నగరపాలెం పోలీసులకు గత ఏడాది ఫిర్యాదు చేసిన విషయం విధితమే. గుంటూరు పోలీసు స్టేషన్‌లో నమోదైన ఈ కేసులో గత ప్రభుత్వ హయాంలో ఇంటిలిజెన్స్ చీఫ్‌గా పని చేసిన పీఎస్ఆర్ ఆంజనేయులు, సీఐడీ చీఫ్ వ్యవహరించిన సునీల్ కుమార్, మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి, సీఐడీ విశ్రాంత అదనపు ఎస్పీ విజయపాల్, గుంటూరు జీజీహెచ్ విశ్రాంత పర్యవేక్షణ అధికారి డాక్టర్ నీలం ప్రభావతి నిందితులుగా ఉన్నారు. సునీల్ కుమార్‌కు సన్నిహితుడు, లీగల్ అసిస్టెంట్‌గా వ్యవహరించిన కామేపల్లి తులసిబాబును కూడా పోలీసులు విచారించి అరెస్టు చేశారు. ప్రస్తుతం విజయపాల్ కండీషన్ బెయిల్‌పై ఉండగా.. డాక్టర్ ప్రభావతికి అరెస్టు నుంచి న్యాయస్థానం ఊరట కలిగించింది. ఆమెను సైతం పోలీసులు విచారించారు.



డిసిఒ కె.జయలక్ష్మి

# డా.బిఆర్.అంబేద్కర్ గురుకులాల్లో సిబ్బంది కొరత!

## 10 ప్రిన్సిపాల్, 11 టీచింగ్, 44 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీ

**అనంతపురం న్యూటౌన్, మార్చి 3 ప్రభాతవార్త** పేద విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటైన డా.బిఆర్. అంబేద్కర్-సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తుంది. ఉన్నతాధికారులు ఏళ్ల తరబడి ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడంతో ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులపై తీవ్ర పనిభారం పెరిగింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 16 డా.బిఆర్.అంబేద్కర్-సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలున్నాయి. ఇందులో 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు వేలాది మంది విద్యార్థులు అక్కడే వసతి పొందుతూ చదువుతున్నారు. అంతే కాకుండా కాళసముద్రం, ఉరవకొండ, అమరాపురం, బి.పప్పూరు, గుత్తి, కురుగుంట జూనియర్ కళాశాల, రొళ్ల, హిందూపురం బాయ్స్, మలగూరు, కణేకల్లు గురుకుల పాఠశాలలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్స్ లేకపోవడంతో అక్కడే పనిచేస్తున్న సీనియర్ టీచర్లకు ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు అప్పగించారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా వెళ్లిన టీచర్ స్థానంలో తాత్కాలికంగా టీచర్‌ను తీసుకొని వారితో బోధన చేయిస్తున్నారు. అంతే కాకుండా టీజీటీ-2, పీడీ-1, పీఈటీ-2, లైబ్రేరియన్-6 పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. దీంతో పాటు సూపరింటెండెంట్-8, సీనియర్ అసిస్టెంట్-11, జెఏసిటి-12, రికార్డు అసిస్టెంట్-3, ల్యాబ్ అటెండర్-3, పీసీఈ-5 పోస్టులు మొత్తం 44 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉన్నతాధికారులు ఏళ్ల తరబడి ప్రిన్సిపాల్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయకపోవడంతో ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులపై తీవ్ర పనిభారం పెరిగింది. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని గత డీసీవోలు రాష్ట్ర ఉన్నతాధికారులకు పలు మార్లు లెటర్లు రాసినప్పటికీ...అక్కడ నుంచి ఎలాంటి స్పందన రాలేదని తెలిసింది. రాష్ట్ర ఉన్నతాధికారులు ఉమ్మడి జిల్లాలోని గురుకుల పాఠశాలలను తనిఖీలు చేయడానికి వచ్చినప్పుడు కూడా పలువురు ఉద్యోగులు ఖాళీ పోస్టుల విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఉద్యోగులు చేసేదేమి లేక కుటుంబ పోషణ కోసం పని ఒత్తిడిని భరిస్తూ విధులు నిర్వర్తిస్తున్నారు. కనీసం ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని పలువురు ఉద్యోగులు కోరుతున్నారు. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

ఖాళీ పోస్టుల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం :డీసీవో కె.జయలక్ష్మి

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 16 డా.బిఆర్.అంబేద్కర్-సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలున్నాయి. అందులో ఆరు పాఠశాలలకు మాత్రమే రెగ్యులర్ ప్రిన్సిపాల్స్ ఉన్నారు. మిగిలిన పది పాఠశాలలకు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్స్ ఉన్నారు. 44 నాన్ టీచింగ్ పోస్టులతో పాటు టీజీటీ-2, పీడీ-1,పీఈటీ-2, లైబ్రేరియన్-6 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఖాళీ పోస్టుల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటాం.

# సంజీవరెడ్డి స్టేడియం కలెక్టర్ పర్యవేక్షణలో స్పోర్ట్స్ అథారిటీ అధీనంలో ఉండాలి

## ఒలింపిక్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చా రామలింగారెడ్డి

**అనంతపురం, మార్చి 3, ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం నగరంలో 60 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన నీలం సంజీవరెడ్డి స్టేడియంను వెంటనే ప్రభుత్వము స్పందించి అన్ని క్రీడలు ఉచితంగా ఆడుకునే విధంగా చూడాలని క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా క్రీడలు ఆడే విధంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని క్రీడాకారులందరూ రోడ్ ఎక్కుతామని ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెటర్న్స్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి హెచ్చరించారు. మంగళవారం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ వెంటనే చొరవచూపి సంజీవరెడ్డి స్టేడియం సమస్యను వారం లోపు పరిష్కరించాలని పరిష్కరించకపోతే పోరాటం తప్పదని ఇప్పటికే సమస్య ను రాష్ట్ర హోం మంత్రి అనిత దృష్టికి సమస్యను తీసుకెళ్లామని మచ్చా రామలింగారెడ్డి అన్నారు . అనంతపురం నగరానికి ఉన్న ఏకైక స్టేడియం సంజీవరెడ్డి స్టేడియం అని గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు పోలీసులు విచిత్రంగా వ్యవహరిస్తున్నారని క్రీడలే ఉండకూడదు అన్నట్లు మాట్లాడుతున్నారని ఇది మంచి పరిణామం కాదని మచ్చ రామలింగారెడ్డి అన్నారు పోలీసుల దగ్గరుండి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యాలయాన్ని ధ్వంసం చేసి అందులోని ఫర్నిచర్ ని పడేయడమేంటని ఇది దేనికి సంకేతం అని మచ్చ రామలింగారెడ్డి నిలదీశారురాత్రికి రాత్రి వాలీబాల్ కోర్టుని జెసిబి లు పెట్టి తొలగించడం ఏంటని వాలీబాల్ క్రీడాకారులు సొంత డబ్బుతో ఏర్పాటు చేసుకున్న కోర్టులను ధ్వంసం చేయడమేంటని వీటిపై వెంటనే విచారణ జరిపి ప్రభుత్వము పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి డిమాండ్ చేశారు .పోలీసులు ట్రైనింగ్ చేయడానికి లక్ష్మీ నగర్ ఆనుకొని రెండు మైదానాలు ఉన్నాయని, అదేవిధంగా ఆఫీస్ అనుకోని హాకీ మైదానము, మళ్లీ ట్రైనింగ్ మైదానం ఉన్నాయని లోపల చాలా మైదానాలు ఉన్నప్పటికీ పోలీసులు కావాలని ట్రైనింగు కు స్టేడియం అవసరముందని చెప్తున్నారని ఇది మంచి చర్య కాదని ప్రభుత్వం స్టేడియం పై పూర్తి స్థాయిలో విచారణ చేస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని మచ్చ రామలింగారెడ్డి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి సొంత జిల్లా అనంతపురంలో క్రీడలు అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా క్రీడా స్టేడియం ను అనంతపురంలో నిర్మించారు. వెనుకబడ్డ అనంతపురం జిల్లాలోని క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తయారు చేయాలన్న లక్ష్యంతో ఏర్పాటైనదే సంజీవరెడ్డి స్టేడియం. ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉండాలని నగరం నడిబొడ్డున స్టేడియంని నిర్మించారు అని మచ్చా రామలింగారెడ్డి తెలిపారు . స్టేడియంలో ఏ క్రికెట్ మ్యాచ్ జరగాలన్న, ఏ క్రీడలు నిర్వహించాలన్న పోలీసులు డబ్బులు వసూలు చేస్తుండడంతో అనంతపురం నగరంలో క్రీడాభివృద్ధి కుంటుపడుతోంది అని మచ్చ రామలింగారెడ్డి అన్నారు. సంజీవరెడ్డి స్టేడియంలో చివరకు వాకింగ్ చేయాలన్న వాకర్ల పేరుతో పోలీసులు డబ్బులు వసూలు చేస్తుండటంతో స్టేడియం సామాన్యుల కు అందుబాటులో లేకుండా తయారైంది. ఒకవైపు ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తామని చెబుతూనే

మరోవైపు క్రీడా సంఘాల నుంచి క్రీడాకారుల నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తుండడంతో నిజమైనటువంటి క్రీడాకారులు క్రీడాభిమానులు స్టేడియంలో అడుగు పెట్టలేని పరిస్థితి నెలకొంది.

# శాస్త్రోక్తంగా శ్రీకాళహస్తీశ్వరుని వసంతోత్సవం

**శ్రీకాళహస్తి, ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం ఆలయంలో ధ్వజావ రోహణ కార్యక్రమాలు సాయంత్రం ప్రారం భించారు. ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మో త్సవాల సందర్భంగా యాగశాలలో ఏర్పాటు చేసిన కలశాలకు ప్రత్యేక పూజలుజరిపారు. తరువాత స్వామి గర్భగుడి ఎదురుగా శాస్త్రోక్తంగా పూజలు జరిపారు.అక్కడ ఏర్పాటు చేసిన హోమాలు, కలశాలల్లోని నీటితో స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు అభిషేకాలు జరిపారు.తరువాత స్వామి అమ్మవార్లను ఊరేగింపుకు అలంకార మండపంలో రాజేష్ గురుకుల్, సూరి గురుకుల్‌లు చక్కగా ముస్తాబు చేసారు.అక్కడ నుంచి ఆలయ సంప్రదాయం ప్రకారం పాతాళ వినాయక ఆలయం నుంచి శివయ్యగోపురం గుండా రాజగోపురం నుంచి స్వామి అమ్మవార్లను వాహనాల మండపం వద్దకు చేర్చారు. అక్కడ స్వామివారిని బోయిలు, ఆలయాధికారులు అర్చకులు మేళతాళాలు మంగళవాయిద్యాలతో స్వామి అమ్మవార్లను ఆలయం నుంచి ఊరేగింపు తీసుకొచ్చారు. జలవినాయక ఆలయం ఎదురుగా ఉన్న వసంత మండపంలో స్వామి అమ్మవార్లను ప్రతిష్టించారు. వసంతోత్సవాన్ని సాగించారు. స్వామి అమ్మ వార్లకు సూర్యపుష్కరిణి నుంచి నీటిని తెచ్చి అభిషేకించారు. తరువాత షోడపాభిషేకాలు నిర్వహించారు. ఉత్సవంతో పాటు ఎఇఒ లోకేష్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, ఎసి ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, దఫేదార్ భద్రయ్యలు తోడు రాగా సాగించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం సన్నిధివీధిలోని వసంత మండపంలో వసంతోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు భక్తి శ్రద్ధలతో అభిషేకాలు జరిపారు.ఈ కార్యక్రమాలను డాక్టర్‌సామినాథన్ గురుకుల్, కరుణాకర్ గురుకుల్, అర్ధగిరి, సురేష్‌గుకుల్, అచ్చితా గురుకుల్ నిర్వహించగా ఈ కార్యక్రమాల్లో శాసనసభ్యుని సతీమణి బొజ్జల రిషితారెడ్డి,రంగినేని చెంచయ్యనాయుడు,సుమతి, మల్లీశ్వరి, కృష్ణవేణి, మునిరాజయాదవ్, సుబ్బయ్య,మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, తదితరఉలు పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం ఆలయంలో గత నెల 22న ధ్వజారోహణకు సంబంధించి ధ్వజస్థంభంపై అధిరోహించిన భక్తులు సమర్పించిన చీరలను మళ్ళీ భక్తులకు చేర్పించుటకు ధ్వజావరోహణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్ గురుకులు సారథ్యంలో నిర్వహించారు. వేదపండితులు వేద మంత్రాలను చదువుతుండగా ఆలయ సంప్రద ాయం మేరకు ఉత్సవాలను నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు అభిషేకం నైవేద్యం సమర్పించి ధ్వజావరోహణ కార్యక్రమాలను జరిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కార్యనిర్వహాణాధికారి డి.బాపిరెడ్డి ప్రారంభించగా . టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం, కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# లంచం తీసుకుంటూ సిబిఐకి పట్టుబడ్డ రైల్వే ఇన్‌స్పెక్టర్ అరెస్ట్

**గుంతకల్లు రైల్వే,మార్చి 3,ప్రభాతవార్త** కేంద్ర అవినీతి నిరోధక సంస్థ సిబిఐ వలలో రైల్వేకు చెందిన ఓ ఇన్‌స్పెక్టర్ పట్టుబడ్డాడు. ఈశాన్య రైల్వే, లక్నో డివిజన్(ఉత్తరప్రదేశ్,గోండా జిల్లా) లోని మంకాపూర్ స్టేషన్‌లో రైల్వే రక్షక దళం ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న వ్యక్తి ఓ బాధితుని నుంచి రూ.15వేలు లంచాన్ని తీసుకుంటుండగా సిబిఐ అవినీతి నిరోధక విభాగం అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా అరెస్టు చేసినట్లు సిబిఐ వర్గాలు తెలిపాయి. 2024ఆగస్టు 30న జరిగిన రైలు ప్రమాదంలో మృతిచెందిన తన సోదరునికి సంబంధించి రైల్వే డెత్ మెమోను జారీ చేసే విషయమై మృతుని సోదరుడు ఆర్‌పిఎఫ్ ఇన్‌స్పెక్టర్‌ను ఆశ్రయించారు. తొలుత రూ.5వేలు లంచాన్ని డిమాండ్ చేసిన సదరు ఇన్‌స్పెక్టర్ తర్వాత రూ.15వేలను ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బాధితుడు సిబిఐని ఆశ్రయించాడు. దీంతో రంగంలోకి దిగిన సిబిఐ, బాధితుని నుంచి సదరు ఆర్‌పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ రూ.15వేలు లంచాన్ని తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి లక్నోలోని సిబిఐ ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా న్యాయమూర్తి 14రోజుల రిమాండ్ విధించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. కేసు విచారణ కొనసాగుతోందని సిబిఐ వర్గాలు తెలిపాయి.



# విద్యుత్తు లైన్‌మెన్‌ల సేవలు గుర్తించండి


## - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్

**విజయవాడ, మార్చి3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలు మార్చి 4న లైన్మెన్ దివస్‌ను ఘనంగా నిర్వహించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ పేర్కొన్నారు. మార్చి 4 లైన్ మెన్ దివస్ ను పురస్కరించుకొని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విద్యుత్ సిబ్బందికి సోమవారం ప్రకటన విడుదల చేశారు.విద్యుత్ రంగానికి లైన్మెన్లు వెన్నెముక వంటివారన్నారు. గృహాలకు , రైతులకు, పరిశ్రమలకు నిరంతర విద్యుత్ అందించేందుకు వారు ఎంతో కష్టపడ తారని , వారి సేవలను గౌరవించ డానికి, వారికి ధన్యవాదాలు చెప్పేందుకు ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని కె. విజయానంద్ తెలిపారు. లైన్మెన్లు నిజమైన హీరోలు అని కొనియాడారు. వారు ఎండ, వాన, తుఫానుల మధ్య పని చేస్తూ ప్రజలకు నిరంతర విద్యుత్ అందించేందుకు శ్రమిస్తున్నారన్నారుజ., వారి కృషికి మనం గౌరవం ఇచ్చి అభినందనలు తెలపాలని చెప్పారు. లైన్మెన్ దివస్ కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కు చెందిన సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా మార్చి 4న నిర్వహించబడుతుందన్నారు. దేశవ్యాప్తంగా అన్ని విద్యుత్ సంస్థలు లైన్మెన్ సేవలను గుర్తించి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటాయని తెలిపారు. మార్చి 4న లైన్మెన్ల సేవలకు గౌరవం తెలుపే రోజని , వారి భద్రత చాలా ముఖ్యమని కె. విజయానంద్ గుర్తు చేశారు. లైన్మెన్ లు వారి విధి నిర్వహణలో అన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు. వారి కోసం భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా సంస్థలు చర్యలు తీసుకోవాలన్నారు 2024 జూలైలో విశాఖపట్నం జిల్లా సున్నంపాడు, దేవరపల్లి గ్రామాల్లో భారీ వర్షాల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, అలాంటి పరిస్థితుల్లో లైన్మెన్లు ప్రాణాలను లెక్కచేయకుండా, ఎలక్ట్రిక్ వైర్లపై నడుచుకుంటూ వెళ్లి విద్యుత్ పునరుద్ధరించారని తెలిపారు. అలాగే, 2024 సెప్టెంబర్లో విజయవాడ సహా ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, సీఆర్డిఏ, ఒంగోలు ప్రాంతాల్లో వరదల సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయినపుడు , లైన్మెన్లు అహర్నిశలు శ్రమించి విద్యుత్ పునరుద్ధరించారన్నారు.

# ఫైబర్ నెట్‌లో ఉద్యోగుల తొలగింపునకు రంగం సిద్ధం

**ఒంగోలు, ప్రభాతవార్త** ఏపీ ఫైబర్ నెట్‌లో ఉద్యోగుల తొలగింపునకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగాల్లో చేరిన 200 మందిపై వేటు వేయాలని సంస్థ నూతన ఎండీ ప్రవీణ్ ఆదిత్య ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు సమాచారం. దీంతో ఒకటి రెండు రోజుల్లో ఫైబర్ నెట్ ఉద్యోగాలకు ఊస్టింగ్ ఆదేశాలు జారీ అయ్యే అవకాశాలు ఉన్నాయంటూ సమాచారం. సొంత మాజీ చైర్మన్ జీవీ రెడ్డి తయారు చేసిన లిస్టును హిట్ లిస్టుగా తీసుకున్న ప్రభుత్వం కొత్తగా ఎండీ ప్రవీణ్ ఆదిత్య ద్వారా తొలగింపు పక్రియను కొలిక్కి తేవాలని నిర్ణయించినట్లు చెప్తున్నారు. ఏపీ ఫైబర్ నెట్‌లో వివాదానికి దారి తీసిన ఉద్యోగుల తొలగింపుపై ప్రభుత్వం ముందడుగు వేయనుందని సమాచారం. ఎలాంటి నియామక పక్రియ లేకుండానే, కనీస నియామక ఉత్తర్వులు తీసుకుండానే ఫైబర్ నెట్‌లో వందల సంఖ్యలో ఉద్యోగులు పని చేస్తున్నారని, గతంలో చైర్మన్‌గా పని చేసిన జీవీ రెడ్డి గుర్తించారు. సక్రమంగా లేని నియామకాలను రద్దు చేయాలని అప్పట్లో ఆయన ఆదేశించారు. అయితే ఆ ఆదేశాలను అమలు చేయకుండా గత మేనేజింగ్ డైరక్టర్ దినేష్‌కుమార్ తొక్కి పెట్టారని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై జీవీరెడ్డి బహిరంగంగా విమర్శలకు దిగడం ప్రభుత్వ పెద్దల ఆదేశాలను ఎంపీ దినేష్‌కుమార్ పాటించడం లేదని చెప్పడంతో సర్కారు పరువు తీసినట్లయింది. దీంతో ఆగ్రహించిన ప్రభుత్వం ఇటు చైర్మన్ జీవీ రెడ్డితో రాజీనామ చేయించడమే ఎండీ దినేష్ కుమార్‌పై చర్యలు తీసుకొంది. అయితే జీవీ రెడ్డి ఆరోపణలో వాస్తవాలను గ్రహించిన సర్కారు కొత్త ఎండీ ప్రవీణ్ ఆదిత్యకు స్పష్టమైన సూచనలు జారీ చేసిందని అంటున్నారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను స్వీకరించిన నూతన ఎండీ ప్రవీణ్ ఆదిత్య మాజీ చైర్మన్ జీవీ రెడ్డి చేసిన లిస్టు షార్ట్‌అవుట్ చేసినట్లు సమాచారం. జీవీ రెడ్డి 400 మంది ఉద్యోగులను తొలగించాలని చూస్తే ఎండీ ప్రవీణ్ ఆదిత్య మాత్రం ప్రస్తుతం 200 మందితో ఫస్ట్ లిస్టు రడీ చేసినట్లు సమాచారం. తాజాగా ప్రభుత్వానికి అందిన నివేదిక ప్రకారం 2014-19 మధ్య కాలంలో 119 మంది ఔట్‌సోర్సింగ్, 12 మంది కాంట్రాక్టు ఉద్యోగులు ఉండగా 2019 లో వైసీపీ అధికారంలో వచ్చిన తరువాత ఉద్యోగుల సంఖ్య భారీగా పెంచేశారని నివేదించారు. ఫైబర్ నెట్ సంస్థ నిర్వాహణ బాధ్యతలను టెరాస్టాప్ అనే ప్రైవేటు సంస్థకు అప్పగించగా 298 మంది ఉద్యోగులను నియమించుకున్నట్లు తెలిపారు. 2019కి ముందు 119 మంది ఉన్న ఉద్యోగుల సంఖ్య 617 కు పెరగగా, కాంట్రాక్టు ఉద్యోగుల సంఖ్య 725 కు పెరిగింది.

# రాష్ట్రంలో గంజాయి నిర్మూలన కోసమే ఈగిల్ విభాగం: హోంమంత్రి వంగలపూడి అనిత



**విజయవాడ, మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒకటి చొప్పున 26 నార్కోటిక్ సెల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. గత వైసీపీ పాలనలో ఏపీ గంజాయిమయమైందని మంత్రి అనిత వెల్లడించారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో ఏపీలో పంటల సాగు కన్నా గంజాయి సాగు, రవాణా ఎక్కువ జరిగిందన్నారు. 11 వేల ఎకరాల్లో జరుగుతున్న గంజాయి సాగును కూకటివేళ్లతో పెకిలించి 100 ఎకరాలకు నియంత్రించినట్లు ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 40,088 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు వాటికి సంబంధించిన 564 వాహనాలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. గంజాయి సాగు, రవాణా, డ్రగ్స్ నిర్మూలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలలో భాగంగా సోమవారం ఎమ్మెల్యేలు రెడ్డప్పగారి మాధవిరెడ్డి, గల్లా మాధవి, తెనాలి శ్రావణ్ కుమార్, పల్లా శ్రీనివాస్ తదితర సభ్యులడిగిన ప్రశ్నలకు హోంమంత్రి సమాధానమిచ్చారు. గంజాయి, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం కూటమి ప్రభుత్వం చేపడుతోన్న చర్యలను ఈ సందర్భంగా వివరించారు.ఏపీలోని ఏడు మండలాల్లోని 375 గ్రామాల్లో 20 హాట్ స్పాట్ లను గుర్తించి గంజాయి సాగును అంతమొందించినట్లు తెలిపారు. రికార్డు స్థాయిలో 46 లక్షల గంజాయి మొక్కలను వేళ్లతో సహా తొలగించడమే అందుకు నిదర్శనమన్నారు. గంజాయి సాగుకు అలవాటుపడిన కుటుంబాలను గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం 359 కుటుంబాలు ఇపుడు గంజాయికి బదులు ఇతర పంటలను పండిస్తున్నాయన్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి గంజాయి రవాణాను అరికడుతున్నామన్నారు. మంత్రి నారా లోకేశ్ చొరవతో స్కూళ్లలోనూ ఈగల్ కమిటీలుహోం, ఈగల్ ఆధ్వర్యంలో అంతర్గత సమన్వయ సమావేశం కోసం స్టేట్ లెవల్ కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తోందని హోంమంత్రి అనిత తెలిపారు. డ్రై గంజాయి, లిక్విడ్ గంజాయి,

# 2027 జూలై 23 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాలు : మంత్రి నిమ్మల రామానాయుడు



**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** గోదావరి పుష్కరాలు2027 జూలై 23 నుంచి ఆగస్టు 3 వరకు జరుగుతాయని ఏపీ జలవనరుల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు.ఇప్పటి నుంచే పక్కా ప్రణాళిక, శాఖల మధ్య సమన్వయం తో ముందుకెళ్లాలని అధికారులకు ఆయన సూచించినట్లు వివరించారు.గోదావరి పుష్కరాలపై ఆయన సోమవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎంఎల్ఏలు ఆదిరెడ్డి శ్రీనివాస్,ముప్పిడి వెంకటేశ్వరావు, గోర్లంట బుచ్చయ్య,వేగుళ్ళ జోగేశ్వరరావు, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అడిగిన ప్రశ్నలకు బదులు ఇచ్చారు.పంచభూతాలలో ఒకటైన జలాన్ని కూడా దైవ స్వరూపంగా భావించే సంస్కృతి, ఆచారం మనదన్నారు. అలాంటి జల ప్రవాహాలకు నెలవైన పుణ్య నదులలో పుష్కర స్నానమాచరించడం పరమ పవిత్రమని మన పురాణాలు చెబుతున్నాయి. 12 రోజులు పాటు జరిగే పుష్కరాల్లో స్నానం ఆచరిస్తే 12 సంవత్సరాలు పాటు 12 నదుల్లో స్నానం చేసిన పుణ్యఫలం దక్కుతుందనేది నమ్మకం భారతీయ సంస్కృతిలో గంగానదికి ఎంతో పురాణ ప్రాశస్తం ఉంది. భారతదేశంలో గంగా నది తర్వాత అంతటి గొప్ప ప్రాశస్తం ఉన్న నది గోదావరి. అందుకనే గోదావరిని దక్షిణ గంగ అని కూడా పిలుస్తారు. .... గోదావరి నదికి 2027 జూలై 23 నుంచి ఆగస్టు మూడో తేదీ వరకు పుష్కరాలు జరుగనున్నాయి. రెండేళ్ల వ్యవధి ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి సూచన మేరకు ఇటీవలనే రాజమండ్రిలో పుష్కరాల సన్నాహక సమావేశం జరిపామన్నారు.ఆ సమావేశంలో వివిధ అంశాలను చర్చించామన్నారు.

# ఆర్థిక నేరాలకు పాల్పడే వారిని వదిలిపెట్టం, సాయి సాధన అనే చిట్ ఫండ్ సంస్థబాధితులకు అండగా ఉంటాం: సిఎం చంద్రబాబు



చిట్ ఫండ్ సంస్థ బాధితులకు ధైర్యం చెబుతున్న చంద్రబాబు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్థిక నేరాలకు పాల్పడే వారు ప్రజలతో నమ్మకంగా ఉంటూనే కోలుకోలేని నష్టం కలిగిస్తారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.మోసం చేసి డబ్బు దోచుకోవాలనేదే అంతిమ లక్ష్యంగా ఉండే వారిని ప్రజలు గుర్తించాలన్నారు.చిట్‌ఫండ్ సంస్థలను నమ్మవద్దని తాను ఆరంభం నుంచి చెబుతున్నారన్నారు.గతంలో అగ్రిగోల్డ్ వంటి సంస్థలు నమ్మించి బోర్డులు తిప్పేసాయన్నారు.వారి పరిస్థితి ఎమైందో గమనించే ఉంటారు.నష్టపోయిన ఆ ఖాతాదారులకు అండగా నిలిచామన్నారు. ప్రభుత్వం ప్రజలను నమ్మించి దోచుకున్నవారిని వదిలిపెట్టదన్నారు.ఏపీ సచివాలయం నుంచి ఇంటికి వెళుతున్న సమయంలో ఉండవల్లి నివాసం వద్దకు తరలివచ్చిన చిట్ ఫండ్ బాధితులను చూసి వారి వద్దకు సీఎం చంద్రబాబు వెళ్ళారు. సాయి సాధన అనే చిట్ ఫండ్ సంస్థ తమను మోసం చేసిందని నరసరావుపేటకు చెందిన బాధితులు సీఎంకి చెప్పారు. సుమారు 600 మంది ఈ ఘటనలో నష్టపోయారు.కష్టపడి సంపాదించుకుని దాచుకున్న మొత్తాన్ని చిట్ ఫండ్ యాజమాన్యం చేసిన మోసం కారణంగా పోగొట్టుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

# విపక్ష నేతలకు సమాధానం చెప్పలేక అధికార పక్షం ఎదురు దాడి : ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ

**విజయవాడ.మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** బడ్జెట్‌పై శాసనమండలిలో జరిగిన చర్చా కార్యక్రమంలో అధికార పార్టీ నేతలు విపక్షం అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక రాజకీయ ఎదురుదాడికి దిగడం సరికాదని శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ అన్నారు. ప్రస్తుతమున్న సచివాలయం, అసెంబ్లీ భవనాలు తాత్కాలికం కాదంటూనే మరోవైపు కొత్త భవనాల కోసం టెండర్లు పిలవడం కూటమి పార్టీల ద్వంద్వ వైఖరికి నిదర్శమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.



సమీక్ష సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి లోకేష్

# అయిదేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను నెం.1గా తీర్చిదిద్దుతాం:మంత్రి లోకేష్

**అమరావతి, మార్చి 3, ప్రభాతవార్త :** అయిదేళ్ళల్లో ప్రభుత్వ పాఠశాలలను నెం.1గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సోమవారం ఉండవల్లి లోని మంత్రి నివాసంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఏపి మోడల్ ఎడ్యుకేషన్లో జిఒ 117 రద్దు, లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఏపి, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై విస్తృత సమీక్ష చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయం మేరకు ఏపి విద్యావ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దాలన్న తలంపుతో తాను విద్యాశాఖ మంత్రిగా సంస్కరణలకు శ్రీకారం చుట్టానన్నారు. కోట్లాదిమంది భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యావ్యవస్థ గత వైసిపి ప్రభుత్వ నిర్వాకంతో ప్రభుత్వ పాఠశాలల్లో 12లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారన్నారు. దీనికోసం తన పాదయాత్రలో తన దృష్టికొచ్చిన 117 జివోను రద్దు చేశామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసికట్టుగా పనిచేస్తేనే సంస్కరణలు అమలు సాధ్యపడుతుందన్నారు. విలువలతో కూడిన విద్యాభోధన జరగాలన్నారు. ఉత్తమ పద్ధతుల అధ్యయనానికి టీచర్లను విదేశాలకు పంపుతామన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్లు, ల్యాబ్స్, బెంచీలు, తాగునీరు, టాయిలెట్లు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామన్నారు. స్కూళ్లల్లో ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి, రెడ్‌క్రాస్ సేవలలో విద్యార్థులను భాగస్వాములను చేస్తామన్నారు. గంజాయి, డ్రగ్స్ నివారణకు డ్రగ్స్ వద్దు బ్రో పేరిట ప్రచారం చేస్తామని, ఈగల్ క్లబ్బులు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి కుటుంబానికి విద్య, వైద్యం అందించాలన్నదే కూటమి లక్ష్యమన్నారు. 117 జిఒ కారణంగా జరిగిన నష్టాలు, ప్రత్యామ్నాయ ముసాయిదాను పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కమీషనర్ విజయరామరాజు లు మంత్రి ప్రజాప్రతినిధులకు వివరించారు.

# మన్యం కొండ జాతరకు పోటెత్తిన భక్త జనం



అమ్మవారికి మంగళస్నాం చేపిస్తున్న పూజారి

**చింతూరు మార్చి 3 ప్రభాతవార్త** మన్యం కొండ జాతరకు భక్తులు పోటెత్తారు. ఒరిస్సా. ఛత్తీస్ఘడ్, తెలంగాణా, ఎపి ప్రాంతాల నుంచి 50వేల మంది భక్తులు పోతురాజు(భిమసేనుడు), కన్నమరాజు(కృష్ణుడు), బాలరాజు(అర్జునుడు), ముత్యాలమ్మతల్లి(యజ్ఞసేని) అనే వనదేవతలను దర్శనం చేసుకోని మొక్కులను చెల్లించారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ భారీ జాతరకు ఒరిస్సా ప్రభుత్వం భారీ ఎత్తున నిర్వహిస్తుంది. ఒరిస్సాలో మొదలైన జాతర అల్లూరి జిల్లా చింతూరు మండలం పొల్లూరు జలపాతం వద్దకు రావటం అనవాయితి. పొల్లూరు జలపాతానికి తడకవాగు అనే పేరు ఉంది. తడకమయుడు అనే రాక్షసుడిని దేవతలు హతమార్చి ఈ వాగులో స్నానం చేశారని, అందేకే జాతరలో భాగంగా దేవత విగ్రహాలను తడికవాగులో పుణ్యస్నాం చేపిస్తారని భక్తులు అంటున్నారు. కేవలం ఈ జాతర నిర్వహణకు రెండు రాష్ట్రాల మద్య సీలేరు నది అడ్డుగా ఉండటంతో ఆ నదిని ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వేలమంది భక్తులను పడవలపై దాటించటం పెద్ద శ్రమతో కూడుకున్న వ్యవహారం కావటం, ప్రమాధభరితం కావటంతో స్పందించిన ఒరిస్సా ప్రభుత్వం దాదాపు రూ॥50కోట్లు వెచ్చించి వంతెన నిర్మాణం చేపడుతుంది. ఈ వంతెన నిర్మాణం వచ్చే జాతర నాటికి పూర్తికానుంది. సోమవారం జరిగిన జాతరకు భక్తులను నదిని దాటించటానికి ఒరిస్సా ప్రభుత్వం నదిలో సగభాగాన్ని మట్టితో పూడ్చివేసి లోతు ఎక్కువగా ఉన్న చోట నీటిపై తెలియాడే వంతెనను ఏర్పాటు చేశారు. దాంతో ఎపి అధికార యంత్రాంగం ఎటువంటి అవాంచనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా భారీ భద్రతా ఏర్పాట్లను చేపట్టింది. దాంతో వంతెన సమీపానికి వేలాది మంది ప్రజలు ఒక్కసారి వెళ్ళితె ప్రమాదం జరిగే అవకాశం ఉండటంతో దాదాపు ఏడుచోట్ల బారికేడ్లు, తాళ్ళు ఏర్పాటు చేసి దాదాపు 50వేలమంది భక్తులను వంతుల వారిగా నదిని దాటించారు. ఈ ప్రక్రియను పూర్తి చేయటంతో చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అపూర్వభరత్, ఎయస్పి పంకజ్‌కుమార్ మీనా ఆదేశాలతో, స్పెషల్ పార్టీ పోలీసులు, గ్రేహ్యాండ్స్, పోలీస్, రెవెన్యూ, వైద్యఆరోగ్యశాఖ చేసిన కృషిని అందరు అభినందించారు. ఒక్కరోజు రెండు రాష్ట్రాల మద్య జరిగే జాతర, నదిపై 50వేల మంది భక్తులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా గమ్యం చేర్చటం ఎంత ఛాలెంజింగ్ అంశమో కధనం చదివితేనే అర్ధం అవుతుంది. ప్రత్యక్షంగా చూస్తున్నవారికి ఎలా ఉంటుందో ఆలోచించండి. ఈ జాతర ఫిబ్రవరి 11న ప్రారంభమై మార్చి 12 ముగుస్తుంది. దాదాపు నెలరోజులు కొనసాగుతుంది. దీనిలో ముఖ్యంగా వనదేవతలను మన్యం కొండ నుంచి వేలాది మంది భక్తుల నడుమ అల్లూరి జిల్లా చింతూరు మండలం పొల్లూరు జలపాతం వద్ద అమ్మవారికి మంగళస్నాం చేపిస్తారు. అమ్మవారి మంగళస్నాం పూర్తి అయిన క్షణాల్లో వేలమంది భక్తులు జలపాతంలోకి దూకి పుణ్యస్నానాలు చేసి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ జాతరలో పొల్లూరు జలపాతం వద్ద ఒక ముఖ్య ఘట్టం ఉంటుంది. దేవతలకాలంలో నాడు భీమసేడు వారి ఆయుధసామాగ్రిలో భాగంగా బంగారు చేపను తడికవాగులో భద్రపరిచాడని, అమ్మవారి మంగళస్నానానికి ముందు పూజారి జలపాతంలోకి దిగి మూడుసార్లు మునిగి బంగారు చేపను భక్తులకు చూపిస్తాడు. దాంతో భక్తుల పుణ్యస్నానాల కార్యక్రమము ప్రారంభం అవుతుంది. మరో ముఖ్య ఘట్టం ఏమిటంటె మన్యం కొండ దేవాలయంలోని పావురాలు జాతర ప్రారంభమైనపుడు వనదేవత విగ్రహాల పల్లకిపై కూర్చుంటాయి. దాదాపు నెలరోజులు జాతర జరిగినంతకాలం ఆ పావురాలు మేళతాళల మద్య అదరక, బెదరక అదే పల్లకిపై దేవతా విగ్రహాలను మళ్ళి మన్యం కొండకు చేర్చే వరకు అలానే ఉండటం సంచలనం. గిరిజన, బోండా, బంగాలీ, తదితర సాంప్రదాయాలను గౌరవిస్తూ, వారి సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలన్న ఏకైక లక్ష్యంతో ఎంతో నిష్టతో లక్షల మంది భక్తులు ఈ జాతరకు రావటం ఆనవాయితీ. తెలంగాణా ప్రాంతంలో జరిగే సమక్క, సారక్క జాతరను తలపించే స్ధాయిలో ఒరిస్సాలో ఈ జాతర జరుగుతుంది. కేవలం చింతూరు మండలంలో జరిగే మంగళస్నాన కార్యక్రమానికి 50వేల మంది భక్తులు హాజరు అయ్యారు అంటె దాదాపు నెలరోజులు జరిగే ఈ జాతరకు నాలుగు రాష్ట్రాల నుంచి ఎంతమంది భక్తులు హాజరవుతారో అంచనవేయవచ్చు. జాతర ముగిసే చివరి రోజు మార్చి 12న మన్యం కొండకు లక్షల మంది భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. దాంతో జాతర ముగుస్తుంది. ఇది మన్యం కొండ జాతర పై చింతూరు నుంచి అందిస్తున్న ప్రత్యేక కధనం.

## సాగునీటి ఇబ్బందులకు కారణం కెసిఆర్ సొంత అజెండానే

### ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మండిపాటు

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సాగునీటి ఇబ్బందులకు కారణం బిఆర్‌ఎస్ పార్టీ అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శించారు. గాంధీ భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణంలో కెసిఆర్ సొంత ఎజెండా పెట్టుకున్నందునే బహుళ ప్రయోజనాలు కలిగించే, తక్కువ ఖర్చుతో నిర్మించే ప్రాజెక్టులు నిర్మాణం చేయలేక పోయారని ఆరోపించారు. బిఆర్ ఎస్ నాయకులు ఇప్పటికైనా విజ్ఞత ప్రదర్శించి తమ తప్పులు ఇప్పటికైనా ఒప్పుకుంటే ప్రజలు హర్షిస్తారు. ప్రతిపక్షం కాబట్టి విమర్శ చేస్తాం అంటే కుద రదని హెచ్చరించారు. ప్రాజెక్టు దిగువన కట్టి పైనీరు వదులుకున్న వ్యక్తిని భూ ప్రపంచంలో ఎక్కడా దొరకరు అని ఎద్దేవా చేశారు. ఎస్ఎల్‌బిసి ఉమ్మడి రాష్ట్రం లోనే 55 శాతం పనులు పూర్తి చేశామని ఆయన తెలిపారు. కెసిఆర్ వచ్చాక సంవత్సరానికి కిలోమీటర్ తవ్వారని ఎగతాళి చేశారు. కెసిఆర్ హయంలోనే ఎస్ఎల్‌బిసి పూర్తిచేస్తే ఇబ్బంది రాకపోయేదని వివరించారు. నీళ్లు, నిధులు నియామకాల్లో కెసిఆర్ ఏ ఒక్కటి పూర్తి చేయలేకపోయారని అన్నారు. తుమ్మడి హట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణం చేయాలని సిఎం, సాగునీటిపారుదల శాఖ మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. రానున్న బడ్జెట్‌లో తుమ్మడిహట్టికి నిధులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని జీవన్‌రెడ్డి కోరారు. కెసిఆర్ అనాలోచిత నిర్ణయం వల్ల జగిత్యాల, ధర్మపురి ప్రాంతాన్ని ముంపునకు గురిచేశారని అన్నారు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు. రాయలసీమ ప్రాజెక్టు పేరుమీద కృష్ణా జలాలను తరలించడాన్ని అడ్డుకొని తీరాలని ఆయన సూచించారు.



మలక్‌పేట శంకర్‌నగర్‌లో పర్యటిస్తున్న ప్రముఖ సామాజిక కార్యకర్త మేధాపాట్కర్ తదితరులు

## మేధాపాట్కర్‌కు అనుమతివ్వని పోలీసులు

**హైదరాబాద్ (మలక్‌పేట), మార్చి 3, ప్రభాతవార్త:** మలక్‌పేట నియోజక వర్గంలోని ఓల్డ్‌మలక్‌పేట్ డివిజన్‌లోని శంకర్‌నగర్ మూసీ పరీవాహక ప్రాంతం నిర్వా సితులను పరామర్శించడానికి ప్రముఖ సామాజికకార్యకర్త మేధాపాట్కర్ సోమవారం ఉదయం వచ్చారు. మూసీ పరీవాహక ప్రాంతంలో కొంతమంది నిర్వాసితులను పరామర్శించే క్రమంలో సమాచారం తెలుసుకున్న చాదర్‌ఘాట్ పోలీ సులు ఘటన ప్రాంతానికి వచ్చి పోలీసులకు సమాచారం ఇవ్వకుండా సమావేశాలు, పరామర్శలు చేయకూడదని అభ్యంతరం తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆమెను అక్కడి నుంచి తిరిగి పంపించేశారు. కాగా నిర్వాసితుల్లో ఒక్కరైనా ముహమ్మద్ యాకూబ్ కుటుంబంతో ఆమె మాట్లాడారు. అనంతరం అక్కడ నుంచి వెళ్లిపోయారు.

## ఆస్తికోసం కన్నతల్లిని చంపిన కొడుకు

**రామచంద్రాపురం, మార్చి 3, ప్రభాతవార్త:** మద్యానికి బానిసైన కుమారుడు ఆస్తిని పంచివ్వాలని కన్నతల్లిని కడతేర్చిన సంఘటన సంగారెడ్డి జిల్లా రామచంద్రా పురం మండలం కొల్లూరు పోలీసు ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. సోమవారం పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కొల్లూరు ఎస్ఐ రవీందర్ ఇందుకు సంబంధించి వివరాలు వెల్లడించారు. సిఐ కథనం ప్రకారం... తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని డివినోస్ విల్లాస్‌లో నివాసం ఉంటున్న కార్తీక్‌రెడ్డి (20) మద్యంకు బానిసై ఆస్తిని పంచివ్వాలని తరుచూ కుటుంబ సభ్యులతో గొడవపడుతూ ఉండేవాడన్నారు. సోమవారం తెల్లవారు జామున తల్లి నవారి రాధిక (50)ను కార్తీక్ కత్తితో దాడి చేశాడన్నారు. రక్తపు మడుగులో ఉన్న రాధికను కుటుంబ సభ్యులు నల్లగండ్లలోని సిటిజన్ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ ఉదయం 10.30 ప్రాంతంలో కానిరానిలోకాలకు చేరిపోయిందన్నారు. మృతురాలి భర్త నవారి మల్లారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వివరించారు. పరారీలో ఉన్న నిందితుడు కార్తీక్‌రెడ్డిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామన్నారు.



రాధిక (ఫైల్)



కార్తిక్‌రెడ్డి (ఫైల్)

## కెటిఆర్! ట్విట్టర్ వదిలి గ్రామాల్లోకి వెళ్లండి

### ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** కెటిఆర్ ట్విట్టర్ వదిలి గ్రామాల్లోకి వెళ్లాలని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం విలేఖరులతో మాట్లాడతూ అహంకారానికి ఆధార్ కార్డు, ఐడీ కార్డు కల్వకుంట్ల కుటుంబంఅంటు దుయ్యబటారు. కేటీఆర్ పెంపకం సరిగా లేదు అని ఆయన అభిప్రాయపడ్డారు. కేటీఆర్ కి హరీష్ రావుతో ప్రమాదం పొంచి ఉందని జోస్యంచెప్పారు. కెటిఆర్‌కానీ బిఆర్‌ఎస్ నేతలు కానీ రేవంత్ రెడ్డిని విమర్శిస్తే ఊరుకోం, మేం తిట్టడం మొదలుపెడితే బీఆర్‌ఎస్ నేతలు తట్టుకోలేరని హెచ్చరించారు. ప్రజోపయోగమైన పథకాలను ప్రారంభిస్తే కేటీఆర్, హరీష్ రావు చూసి ఓర్చుకోలేకపోతున్నారని ఆవేదన చెందారు. మతిలేని మంత్రులు గత ప్రభుత్వంలో పని చేశారని ఆయన ఆవేదన చెందారు. కాంగ్రెస్ అంటే కమిట్మెంట్, కమిట్మెంట్ అంటే కాంగ్రెస్ అని ఆయన నిర్వచనం చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతన్న ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్

## దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం అన్యాయం

### జెఎసి చైర్మన్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 3, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఉత్తరాది రాష్ట్రాలకు అన్ని రంగరాలలో పెద్ద పీఠ వేస్తూ, దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం చేస్తున్నదని, దక్షిణాది రాష్ట్రాలను అభివృద్ధి చేయడానికి తక్షణమే అభివృద్ధి మండలిని పునర్ధరించాలని దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటి (డి–జెఎసి) డిమాండ్ చేసింది. అభివృద్ధి మండలికి లక్ష కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని జెఎసి చైర్మన్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ కోరారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు సంఘాల నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఉత్తర భారతీయులు దక్షిణాది రాష్ట్రాలలో మకాం వేసి ఉద్యోగాలు, కాంట్రాక్టులు, వ్యాపారాలు చేస్తూ దక్షిణాది రాష్ట్రాల ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని దీంతో స్థానికులు నిరుద్యోగులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి రెండోవ రాజధానిగా హైదరాబాద్ నగరాన్ని చేయాలని, సుప్రీంకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## మాజీమంత్రి హరీశ్‌రావు లేఖకు దిగివచ్చిన ప్రభుత్వం

### జిల్లాలో పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** పొద్దుతిరుగుడు పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను వెంటనే ఆదుకోవాలని కోరుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆదివారం సిఎం రేవంత్‌రెడ్డికి రాసిన లేఖకు ప్రభుత్వం దిగి వచ్చింది. కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు రూ.7280 అమ్ముకోవాల్సిన పొద్దు తిరుగుడు రూ.5500లకే అమ్ముకొని తీవ్రంగా నష్టపోతున్నారని లేఖలో పేర్కొన్న విషయం తెలిసిందే!. ఎన్నికల కోడ్‌తో ముడిపెట్టకుండా వెంటనే పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ లేఖ రాయడంతో అప్రమత్తమైన ప్రభుత్వం వెంటనే దిగివచ్చి జిల్లాలో పొద్దతిరుడుగు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. నిన్న మొన్నటి వరకు దళారులకు సన్‌ఫ్లవర్ విక్రయించిన రైతులు నేడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రూ.7280 మద్దతు ధర లభించనుంది. జిల్లాలో సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్, తొగుట, చిన్నకోడూరు, అక్కన్నపేట బెజ్జంకి లో సన్‌ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. సన్‌ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి కృషి చేసిన మాజీ మంత్రి హరీష్‌రావుకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

## నీటివనరుల పంపిణీలో తెలంగాణపై కేంద్రం వివక్ష

### వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 3:** అశ్వాపురం మండలంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వ రావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పర్యటించారు. ఈ పర్యటన లో మండల పరిధిలోని గోదావరి పై ఉన్న ఆనకట్ట, బీజీ కొత్తూరు వద్ద ఉన్న పంప్‌హౌస్ సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి

తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని వ్యాఖ్యానించారు. రైల్వే, నీటి వనరుల పంపిణీలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కు అన్యాయం చేస్తోందని, దక్షిణ భారత రాష్ట్రాల హక్కులను పరిరక్షించేందుకు అన్ని రాజకీయ పార్టీలు ఒక్కటై నిలవాలని పిలుపునిచ్చారు.

ప్రసంగిస్తున్న మాజీ ఎంపి ప్రకాశ్ యశ్వంత్ అంబేద్కర్

## దేశ రక్షణ కోణంలో హైదరాబాద్ రెండో రాజధానిగా ఉండాలి

### ప్రకాశ్‌యశ్వంత్ అంబేద్కర్ డిమాండ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 3, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరాన్ని దేశానికి రెండవ రాజధానిగా చేయాలని మాజీ రాజ్యసభ సభ్యుడు ప్రకాష్ యశ్వంత్ అంబేద్కర్ డిమాండ్ చేశారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వాహకుడు పింగళి సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో 'హైదరాబాద్ నగరాన్ని దేశ రెండవ రాజధాని చేయాలి' అంశంపై సదస్సు జరిగింది. ముఖ్యఅతిథి ప్రకాశ్ అంబేద్కర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు బెంచిని హైదరాబాద్ లో ఏర్పాటు చేయాలని, పార్లమెంట్ శీతకాల సమావేశాలు హైదరాబాద్‌లో జరుపాలి, హైదరాబాద్‌ను దేశ రెండవ రాజధాని చేయాలన్నారు. దక్షి ణ భారత ప్రజలకు న్యాయ, పరిపాలన అందుబాటు కోసం ఈ సదస్సు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని గురిజాడ ఆ మానవ సమూహాలకు అన్ని అందుబాటులో ఉంచడమే పాలకుల పని అచరణలో ఎలికల అడుగు జాడలు ఎటువైపు పడుతున్నయో పరిశీలించాలన్నారు. సుప్రీంకోర్టులో కేసులు సత్వర పరిష్కారం కోసం, ప్రజల సౌలభ్యాం కోసం హైదరాబాద్ నగరాన్ని దేశ 2వ రాజధానిగా చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. సుమారుగా ఎనభై వేల నుండి లక్ష కేసులు మన దక్షణ భారత దేశ రాష్ట్రాలకు సంబంధించిన కేసులు చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. వాటి పరిష్కారం కోసం సుప్రీం కోర్టును సత్వరమై ఏర్పాటు చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా ప్రొఫెసర్ కోదండరాం, విశ్రాంత ఐఆర్‌ఎస్ అధికారి నర్సమ్మ, ప్రొఫెసర్ వెంకట్ నారాయణ, మాజీ హైకోర్టు జడ్జ్ చంద్రకుమార్, అద్దంకి

## ఇంజినీరింగ్ కాలేజీల ఆడిట్ రిపోర్టులను క్షుణ్ణంగా పరిశీలించాకే ఫీజులను నిర్ణయించాలి

### టిఎఎఫ్ఆర్‌సికి ఎస్ఎఫ్ఐ విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల ఫీజులను ఆయా కాలేజీలతో జరిపే హియరింగ్ ఆధారంగా కాకుండా.. ఆయా కాలేజీలు సమర్పించిన ఆడిట్ రిపోర్ట్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత ఫీజులను ఖరారు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజ్ రెగ్యులేటరీ కమిటీ (టిఏఎఫ్ఆర్‌సి)కి విజ్ఞప్తి చేసినట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగ రాజు తెలిపారు. రానున్న మూడేళ్ళ కాలానికి ప్రైవేటు ఇంజనీరింగ్, బీఎస్సీ అగ్రికల్చర్, ఫార్మసీ తదితర కళాశాలలో ఫీజులు పెంపు కోసం టిఎఎఫ్ ఆర్‌సి.. గత ఫీజుల ఆడిట్ రిపోర్ట్స్ హడావుడిగా హియరింగ్ చేస్తూ లక్షల రూపాయల ఫీజులు ఖరారు చేయకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గతంలో లక్షలాది రూపాయలు ఫీజులుగా పెంచుకోని కనీస సదుపాయాలు కల్పించలేదని.. కాలేజీలు నకిలీ ఆడిట్ రిపోర్ట్స్ సమర్పించి, కోర్సులు కొత్తగా వచ్చాయని.. తరగతులు పెంచాము, జీతాలు, మౌళిక వసతులు పెరిగాయని పేరుతో, ఇన్ టెక్ వివరాలు, ల్యాబ్స్, లైబ్రరీ, పుస్తకాలు కొనుగోలు, లెక్చరర్స్ జీతాలు ఎక్కువ ఇచ్చినట్లు చూపించి.. ఆ తర్వాత వారి నుండి రీకవరీ. చేసుకుంటున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు విమర్శించారు. ఖర్చుల వివరాలు తప్పుగా ఇచ్చి ఫీజులు పెంచాలని కాలేజీలు కోరుతు న్నాయని విమర్శించారు. కాలేజీలు సమర్పించిన వివరాలపై క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే.. ఫీజులు పెంపు నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. హడావుడిగా కాకుండా సరిగ్గా ఆడిట్ చేసిన రిపోర్ట్స్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కన్వీనర్ కోటా ఫీజులు, మేనేజ్‌మెంట్ ఫీజులు, డోనేషన్లు భారీగా పెంచారని.. ఇప్పుడు మళ్లీ ఫీజులు భారీగా పెంచేఅవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సక్రమంగా ఆడిట్ చేసి, కల్పిస్తున్న సౌకర్యాలు వెరిఫై చేసిన తర్వాతే ఫీజులు పెంపు ప్రతిపాదనలు చే యాలన్నారు. బి కేటగిరి ప్రవేశాలు కూడా ఆన్‌లైన్ ద్వారా భర్తీ చేసి అక్రమ పద్ధతిలో డోనేషన్లు తీసుకోకుండా చర్యలు తీసుకోవాలని.. ఫీజులను ఏకపక్షంగా పెంచితే ఆందోళనలు చేస్తామని మూర్తి, నాగరాజు స్పష్టం చేశారు.

## కేదార్ మరణంపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరపాలి

### ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** హరీశ్‌రావు దుబాయ్ వెళ్లిన రోజే దుబాయి లో కేదార్ చనిపోయారని కేదార్ మరణంపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విచారణ చేపించాలని ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ ప్రతిదాన్నీ సోషల్ మీడియాలో పెట్టే హరీష్ రావు దుబాయ్ పర్యటన వివరాలు ఎందుకు గోప్యంగా పెట్టారని ఆయన అనుమానం వ్యక్తంచేశారు. మార్చి ఆరవ తేది పెళ్లి ఉంటే ఫిబ్రవరి 22న ఎవరి పెళ్లికి బ్యాండ్ కొట్టడానికి హరీష్‌రావు అక్కడకు వెళ్ళాడు అని ప్రశ్నించారు. నల్లధనాన్ని తెల్లదనంగా మార్చుకోవడానికి రాజకీయ నాయకులు దుబాయి వెళ్తారనీ ఆయన వివరించారు. లూటీ చేసిన పైసలు దుబాయ్ లో దాచుకోవడానికి హరీశ్ దుబాయి వెళ్లాడని చామల చెప్పారు. హరీశ్‌రావుకు శవ రాజకీయాలు కొత్త కాదని ఆయన అన్నారు. ఎలక్షన్లు, కలక్షన్లు హరీష్ రావు నినాదం అని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఎద్దేవా చేశారు. హరీష్ రావు డిక్షనరీలో మొదటి పదాలు అగ్గిపెట్టె, రాజీనామాలు సోషల్ మీడియాలో నెంబర్ వన్ హరీష్‌రావు, కెసిఆర్ సంపాదించింది కోట్లు ఖర్చు పెట్టాడు కానీ పనిపై చిత్తశుద్ధి లేకుండేకేసీఆర్ కి చిత్తశుద్ధి ఉంటే ఎస్ఎల్‌బిసి పూర్తి చేసేవారని ఆయన అన్నారు. నల్గొండ జిల్లాలో బిఆర్‌ఎస్ పార్టీకి నాయకులే లేరని ఆయన అన్నారు. గతంలో ప్రమాదాలు జరిగితే కెసిఆర్ ఎప్పుడైనా వెళ్లారా అని నిలదీశారు.




సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

## తెలంగాణ సర్కార్ భేష్

### సంక్షేమంపై జాతీయ రైతు సంఘాలు

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతుల సంక్షేమం కోసం ఉచిత కరెంటు నిరంతరంగా ఇవ్వడంతోపాటు ఒకేసారి ఏక మొత్తంలో రెండులక్షల రూపాయల పంట రుణాలు మాఫీ చేశామని రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి తెలిపారు. సోమవారం బిఆర్కే భవన్‌లోని వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ను కలిసింది. రాష్ట్రంలో రైతులు, వ్యవసాయ కోసం అమలవుతున్న పథకాలపై ఆరా తీశారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమ ప్రభుత్వం కొనసాగుతోందని మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన జాతీయ రైతు సంఘాల నాయకుల బృందం సంతృప్తిని వ్యక్తంచేసింది. శని, ఆది రెండు రోజులుగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో వారు పర్యటించారు.

ప్రధానంగా దేశంలో ఎక్కడా లేనివిదంగా రాష్ట్రంలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ పథకం ద్వారా రైతులు రుణ విముక్తులయ్యారని రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి జాతీయ రైతుసంఘం బృందానికి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం అని జాతీయ రైతు సంఘాల నాయకులు కొనియాడారు.

## అక్రమాలకు చెక్.. ఇందిరమ్మ ఇంటికి ఎఐ సాయంతో జియోఫెన్సింగ్

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త :** గతంలో మాదిరిగా పాత ఇళ్ల పేరిట బిల్లులు తీసుకోవడం, ఇళ్లు నిర్మించకున్నా నిర్మించినట్లు బిల్లులు తీసుకోవడం వంటి అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు జియో ఫెన్సింగ్ చేయాలని నిర్ణయించింది. ఈసారి ఇందిరమ్మ ఇళ్లలో అక్రమాలు జరిగినట్లు తేలితే ప్రధానమంత్రి ఆవాస్ యోజన నిధులు ఇవ్వమని కేంద్ర ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో అక్రమాలకు అవకాశం లేకుండా రాష్ట్ర ప్రభు త్వం జియో ఫెన్సింగ్ విధానం అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది. దీని కోసం కృతిమ మేధ (ఏఐ) సాయంతో ప్రత్యేక యాప్‌ను అభివృద్ధి చేశారు. ఇందిరమ్మ ఇళ్లతో దీన్ని అమల్లోకి తేనున్నారు. గతంలో మాదిరిగా పాత ఇళ్ల పేరిట బిల్లులు తీసుకోవడం, ఇళ్లు నిర్మించకున్నా నిర్మించినట్లు బిల్లులు తీసుకోవడం వంటి అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు జియో ఫెన్సింగ్ చేయాలని నిర్ణయించింది. ఈసారి ఇందిరమ్మ ఇళ్లలో అక్రమాలు జరిగినట్లు తేలితే ప్రధానమంత్రి ఆవాస్ యోజన నిధులు ఇవ్వమని కేంద్ర ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో అక్రమాలకు అవకాశం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం జియో ఫెన్సింగ్ విధానం అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది. దీని కోసం కృతిమ మేధ (ఏఐ) సాయంతో ప్రత్యేక యాప్‌ను అభివృద్ధి చేశారు. ఇందిరమ్మ ఇళ్లతో దీన్ని అమల్లోకి తేనున్నారు. 2013లో రాష్ట్రంలో జియో ట్యాగింగ్ విధానాన్ని అమలు చేయడానికి అప్పటి ప్రభుత్వం ప్రతిపాదించినా అమలు కాలేదు. పేద, మధ్య తరగతి ప్రజల కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని తీసుక వచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004 నుంచి 2014 వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు 3 లక్షల వరకు ఇళ్లు మంజూరు చేసింది.

సొంత స్థలాలు లేని వాళ్లకు కొన్ని గ్రామాల్లో ఇందరిమ్మ కాలనీలను నిర్మించగా, స్థలాలు ఉన్న వారికి నేరుగా ఇల్లు మంజూరు చేసింది. ఈ ఇళ్ల పథకంలో అప్పట్లో పలు అక్రమాలు జరిగాయి. ఇళ్లు నిర్మించకున్నా నిర్మించినట్లు, పాత ఇళ్ల పేరిట బిల్లులు తీసుకోవడం వంటి తప్పిదాలు జరిగాయి. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారం లోకి వచ్చిన బిఆర్‌ఎస్ ఇందిరమ్మ ఇళ్ల అవకతవకలపై విచారణ చేపట్టింది. కానీ ఎలాంటి చర్యలకు ఉపక్రమించ లేదు. ఈ పథకానికి బదులు డబుల్ బెడ్ రూముల ఇళ్ల పథకాన్ని తీసుకు వచ్చింది. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5.07 లక్షలు, మౌలిక వసతులకు లక్షా 25 వేలు మంజూరు చేసింది. కానీ అనుకున్న లక్ష్యం నెరవేరలేదు. ఆ డబ్బుతో ఇళ్లు నిర్మించలేక కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు. జిల్లాలో కేవలం కొన్ని ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. గడిచిన పదేళ్లలో అనేక మందికి ఇళ్లు దక్కలేదు. ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. సొంత ఇంటి స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించింది. మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించింది. లక్షా 82 వేల వరకు దరఖాస్తులు రాగా, వాటిపై ఇంటింటి సర్వే చేసి అర్హులను గుర్తించారు. జనవరి 26న మండలానికి ఒక గ్రామంలో అర్హులైన వారందరికీ 1703 ఇళ్లు మంజూరు చేశారు. ఆ పనులు ఆరంభం కానుండగా మిగతా గ్రామాల్లో దశల వారీగా ఇళ్లు మంజూరు చేయనున్నారు. ఇళ్ల నిర్మాణాల్లో ఎమ్మెల్యేలదే కీలక పాత్ర. వాళ్లు తయారు చేసిన జాబితాలకే ఇన్‌చార్జీ మంత్రి ఆమోదం తెలపనున్నారు. మొదటి విడతలో సొంతంగా ఇంటి స్థలం ఉన్న వారికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇటీవల సర్వేచేసిన అధికారులు సొంత స్థలం ఉన్న నిరుపేదలతో కూడిన ఎల్1 జాబితాను సిద్ధం చేశారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తున్న చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి సర్వే చేసిన సందర్భంగా చూపిన స్థలంలోనే ఇంటి నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. ఆ స్థలంలోనే ఇంటి నిర్మాణానికి ముగ్గు పోయాల్సి ఉంటుంది. ఇళ్లు కట్టే స్థలాన్ని సర్వే సమయంలోనే చూపారు. ఇప్పుడా స్థలం జియో ఫెన్సింగ్ చేయనున్నారు. ముగ్గు పోసే రోజు కార్యదర్శికి, వార్డు అధికారికి సమాచారం ఇవ్వాలి. సర్వేలో చూపిన స్థలం అదేనా, కాదా అని వారు ధ్రువీకరించాలి. తర్వాతే ప్రత్యేక యాప్‌లో స్థలం వివరాలు, అక్షాంశ, రేఖాంశాల వివరాలతో జియో ఫెన్సింగ్ చేస్తారు. తర్వాత తనిఖీకి వచ్చినప్పుడు ఆ స్థలం వద్ద నిల్చొని యాప్ ద్వారా పరిశీలిస్తారు. గతంలో ఇచ్చిన వివరాలు మ్యాచ్ అయితేనే ఫొటోలు, వివరాలు అప్‌లోడ్ అవుతాయి. ఏమాత్రం తప్పుడు సమాచారం ఉన్నా యాప్ తిరస్కరిస్తుంది. గతంలో ఇందిరమ్మ ఇళ్లలో చాలా అక్రమాలు చోటు చేసుకున్నాయన్న ఆరోపణలున్నాయి. ఒక స్థలంలో చూపించి మరో స్థలంలో ఇళ్లు నిర్మించుకోవడం.. పాత ఇళ్లకే రంగులు వేసి కొత్తవిగా చూపించి బిల్లులు తీసుకోవడం.. బేస్‌మెంట్ లెవల్లో మొదటి బిల్లు ఉపాధి నిధుల నుంచి కావడంతో అందిన కాడికి దోచుకున్నారు. ఇకపై అలాంటి వాటికి అవకాశం ఉండదు. అలా చేస్తే ఇల్లు మంజూరు రద్దు అవుతుందని, బిల్లు రాదని అధికారులు చెబుతున్నారు.

# 'లవ్ స్టోరీ బిగిన్స్' మూవీ ప్రారంభం

తెలుగు
తమిళ “లవ్ స్టోరీ బిగిన్స్” తెలుగు మూలాలు కలిగిన 21 ఏళ్ల తమిళ చిచ్చర పిడుగు మిథున్ చక్రవర్తి హీరో కమ్ డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్‌గా తమిళ తెలుగు భాషల్లో “లవ్ స్టోరీ బిగిన్స్” చిత్రం మొదలైంది. వర్మ ఫిల్మ్ ఫ్యాక్టరీ పతాకంపై ప్రేమలోని కొత్త కోణాన్ని సరికొత్తగా ఆవిష్కరిస్తూ తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మిథున్ సరసన వర్ష శ్వేత నటిస్తున్నారు. ఈ చిత్రం కోసం హీరోహీరోయిన్లపై చిత్రీకరించిన “వస్తావా” అనే గీతాన్ని హైద్రాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆవిష్కరించారు. అమర్ గీత్ సంగీత సారథ్యంలో శివమణి రాసిన ఈ పాటను, భవదాయిని నాగరాజ్, విద్యుత్ శ్రీనివాస్, థామస్ చిరమేల్ అలెగ్జాండర్ ఆలపించారు. ఇదే పాటను దుబాయి నుంచి కూడా విడుదల చేయడం విశేషం. పాట విడుదల అనంతరం యువ సంచలనం మిథున్ చక్రవర్తి మాట్లాడుతూ, “చిన్నప్పటి నుంచి సినిమాలే లోకంగా పెరిగాను. సినిమాలే నా జీవితం అని ఫిక్సయిపోయాను. నా జీవితంలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా బోలెడు వినోదానికి రవ్వంత సందేశం జోడించి రూపొందిస్తున్న “లవ్ స్టోరీ బిగిన్స్” ప్రేమ చిత్రాల్లో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తుంది” అన్నారు. “లవ్ స్టోరీ బిగిన్స్” చిత్రంలో నటించే అవకాశం లభించడం పట్ల హీరోయిన్లు వర్ష, శ్వేత హర్షం వ్యక్తం చేశారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు దుబాయిలో షూటింగ్ జరుపుకునే “లవ్ స్టోరీ బిగిన్స్” ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి పి.ఆర్.ఒ: ధీరజ అప్పాజీ.



# 26న 'రా స్టేట్‌మెంట్' విడుదల

నేచురల్ స్టార్ నాని తన కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి చేసిన రా అండ్ రస్టిక్ బ్లాక్ బ్లాక్ బస్టర్ దసరా ప్రేక్షకులని అభిమానులని సర్‌ప్రైజ్ చేసింది. నాని మరోసారి దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, ఎస్ఎల్‌వి సినిమాస్ నిర్మాత సుధాకర్ చెరుకూరితో కలిసి మరో బిగ్ ప్రాజెక్ట్ కోసం కొలాబరేట్ అయ్యారు. వారి న్యూ మూవీ ది ప్యారడైజ్‌లో నాని మరో బోల్డ్, లార్జర్‌దాన్‌లైఫ్ పాత్రలో అలరించబోతున్నారు. మేకర్స్ రా స్టేట్‌మెంట్ అనే గ్లింప్‌ను రిలీజ్ చేశారు. ఇది ఫస్ట్ ఫ్రేమ్ నుండే “రా” అనే పదాన్ని ఎందుకు ఉపయోగించారో అర్థం వచ్చేలా ప్రజెంట్ చేసింది. భాష, కథనం, నేపథ్యం అన్నీ అన్ రిఫైండ్‌గా వున్నాయి. ఒక పవర్ వాయిస్ ఓవర్ కథ ముఖ్యాంశాన్ని అందిస్తుంది. “చరిత్రలో అందరూ చిలకలు పావురాలు గురించి రాసిర్రు గానీ గదే జాతిలో పుట్టిన కాకుల గురించి రాయలేదు. ఇది కడుపు మండిన కాకుల కథ. జమానా జమానా కెళ్ళి నడిచే శవాల కథ. అమ్మరొమ్ములో పాలు లేక రక్తం బోసి పెంచిన ఓ జాతి కథ. ఒక దగడ్ వొచ్చి మొత్తం జాతిలో జోష్ తెచ్చిండు. థూ.. అనిపించుకున్న కాకులు తల్వార్ లు పట్టినాయ్. ఇది ఆ కాలులని ఒక్కటి చేసిన తిరుగుబాటుదారుడి కథ ఇది.. ఆ యువకుడు నాయకుడిగా మారిన కథ ఈ పవర్ వాయిస్ ఓవర్ ప్రేక్షకులని కట్టిపడేసింది. బిగినింగ్ షాట్లు మృతదేహాలతో నిండిన మురికివాడలను, ఎగురుతున్న కాకులను చూపుతాయి. ఆ తర్వాత, ఒక భారీ పేలుడు హీరో నాని ఎంట్రీని సూచిస్తుంది, అతను ఊహించని గెటప్‌లో బయటకు వస్తాడు. బూట్లకు కట్టుకున్న గడియారం, నీటిలో నుండి తీసిన తుపాకీతో రగ్గడ్ లుక్‌తో, దృఢ సంకల్పంతో నడుస్తూ, తన ప్రజలను గర్వంతో నడిపిస్తాడు. అతని లాంగ్వేజ్ ఫిజిక్, రెండు జడలతో హైలైట్ చేయబడింది. పాత్ర ఇంటన్సిటీని వెంటనే తెలియజేస్తుంది. హీరో అనే పదంతో అతని బెల్ట్, ప్రజల నాయకుడిగా అతని పాత్రను సూచిస్తుంది. తల్లి, కొడుకు విప్లవం యొక్క ఈ రా అనౌన్స్‌మెంట్, ఫస్ట్ అఫ్ ఇట్స్ కైండ్ కథనాన్ని, మోస్ట్ ఇంటెన్స్ క్యారెక్టర్‌ని సూచిస్తుంది. అతని అద్భుతమైన మేకోవర్ అదిరిపోయింది. ఇది ప్రారంభంమాత్రమే, ఈ చిత్రం తిరుగుబాటు, నాయకత్వం యొక్క వరల్డ్ లోకి ఒక ఎపిక్ జర్నీగా ఉంటుందని హామీ ఇస్తుంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మరోసారి తన విజనరీ ఫిల్మ్ మేకర్‌ని నిరూపించుకున్నాడు, మొదటి ఫ్రేమ్ నుండే ప్రేక్షకులను ఆకట్టుకునే ఇంటెన్స్, లీనమయ్యే ప్రపంచాన్ని అద్భుతంగా చూపించాడు. ఎక్స్‌ట్రార్డినరీ స్టోరీ టెల్లింగ్, ఇంటెన్స్ తో కూడిన పాత్రను ప్రదర్శించడం ద్వారా నాని ప్రజెన్స్ రీడిఫైన్ చేశాడు. రా స్టేట్‌మెంట్ ప్రతి విభాగంలోనూ అద్భుతంగా కనిపిస్తుంది. సినిమాటోగ్రాఫర్ జికె విష్ణు ఇంటెన్స్ ప్రిమైజ్, బ్రెత్ టేకింగ్ విజువల్స్ అందించారు.



# 'కాట్టలన్' ఫస్ట్ లుక్ రిలీజ్

పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ యాక్షన్ థ్రిల్లర్ “మార్కో” విజయం తర్వాత క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై షెరీఫ్ మొహమ్మద్ నిర్మించిన న్యూ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. ఆంటోనీ వర్గీస్ (పెపే) నటించిన ఈ చిత్రం వైలెన్స్ తో నిండిన మరో ఇంటెన్స్ థ్రిల్లర్ అని పోస్టర్ సూచిస్తుంది. వర్షం కురుస్తుండగా, పడిపోయిన శవాలు, ఏనుగు దంతాల మధ్య పెపే నిలబడి ఉన్నట్లు పోస్టర్‌లో కనిపిస్తోంది. ఈ చిత్రానికి పాల్ జార్జ్ దర్శకత్వం వహించారు. పాన్‌ఇండియన్ చిత్రం “మార్కో” మాదిరిగానే కట్టలన్ ఫస్ట్ లుక్ పోస్టర్ హై హ్యాలిటీ విజువల్స్‌ను అందిస్తుంది. తొలి చిత్రంతోనే ఆకట్టుకున్న క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, దాని రెండవ చిత్రం కోసం భారీ అంచనాలను పెంచుతుంది. పోస్టర్ ఫాంట్ డిజైన్ కూడా ఆకట్టుకుంటుంది. గొడ్డలి, దంతాల వెనుక దాగి ఉన్న టైటిల్ ఫాంట్, సినీ అభిమానులు డీకోడ్ చేయడానికి అనేక అంశాలను కలిగి ఉంది. జైలర్, లియో, జవాన్, కూలి వంటి సినిమాలకు టైటిల్ డిజైన్లపై పనిచేసిన ఐడెంట్ ల్యాబ్స్ టీం ఈ సినిమాకి పని చేస్తోంది. క్యూబ్స్ ఎంటర్టైన్మెంట్స్ తన మొదటి సినిమాతోనే కంటెంట్ డెలివరీ, మార్కెటింగ్‌లో ఒక బెంచ్‌మార్క్‌ను నెలకొల్పడంతో పాటు, తన మునుపటి చిత్రాల ద్వారా పెద్ద సంఖ్యలో అభిమానులను గెలుచుకున్న పెపే మరోసారి కలిసి పనిచేయడంతో, హ్యూజ్ పాన్‌ఇండియన్ సినిమా కోసం ఎదురుచూసేలా చేస్తోంది. తారాగణం, టెక్నికల్ టీం త్వరలోనే మరిన్ని వివరాలు తెలియజేస్తారు మేకర్స్.



# ఆర్‌వి ఫిల్మ్ హౌస్ బ్యానర్‌పై 'కొక్కొరోకో'

దర్శక, నిర్మాతగా రమేష్ వర్మకి టాలీవుడ్‌లో మంచి గుర్తింపు ఉంది. ఇండస్ట్రీలో కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేసేందుకు ఆర్‌వి ఫిల్మ్ హౌస్‌ను ప్రారంభించారు. ఈ బ్యానర్ మీద మొదటి ప్రాజెక్ట్‌ని రమేష్ వర్మ ప్రకటించారు. శ్రీనివాస్ వసంతల అనే ఓ నూతన దర్శకుడిని ఇండస్ట్రీకి పరిచయం చేయబోతోన్నారు. రమేష్ వర్మ నిర్మాణంలో శ్రీనివాస్ వసంతల దర్శకత్వంలో 'కొక్కొరోకో' అనే ప్రాజెక్ట్ రాబోతోంది. ఒక ప్రత్యేకమైన సినిమాటిక్ అనుభూతిని అందించాలని భావిస్తున్నారు. దృశ్య ప్రకాశాన్ని ఎమోషనల్ డెప్త్‌తో మిళితం చేశారు. ప్రముఖ రచయిత జి.సత్యమూర్తి కుమారుడు, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ సోదరుడు అయిన సాగర్ ఈ చిత్రానికి రైటర్‌గా పని చేస్తున్నారు. ఆల్రెడీ రాక్షసుడు చిత్రానికి సాగర్ రైటర్‌గా పని చేసిన సంగతి తెలిసిందే. తండ్రి వారసత్వాన్ని సాగర్ ఇలా ముందుకు తీసుకెళ్తున్నట్టుగా కనిపిస్తోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా ఆకాష్ ఆర్ జోషి , మ్యూజిక్ డైరెక్టర్‌గా సంకీర్తన్ పని చేస్తున్నారు. ఈ చిత్రాన్ని రేఖ వర్మ, కూరపాటి శిరీష నిర్మిస్తుండగా.. నీళ్లాద్రి ప్రొడక్షన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తోంది. ప్రవీణ్ పూడి ఎడిటింగ్‌ను నిర్వహిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లేను రమేష్ వర్మ అందిస్తున్నారు. ఆర్‌వి ఫిల్మ్ హౌస్ బ్యానర్‌పై మొదటి చిత్రంగా కొక్కొరోకో అంథాలజీని పరిచయం చేయబోతోన్నారు. అద్భుతమైన విజువల్స్, భావోద్వేగాలను చూపించే స్క్రీన్‌ప్లేతో సరికొత్తగా ఉండబోతోంది. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే ప్రకటించనున్నారు.





జాన్వీ కపూర్ నయా లుక్

# సోనుది ఫిల్మ్ ఫ్యాక్టరీ పతాకంపై కొత్త మూవీ

ఆశిష్ గాంధీ, మానస రాధాకృష్ణన్ జంటగా నటిస్తున్న చిత్రం ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్ పి పట్నాయక్ క్లాప్ కొట్టగా తొలి షాట్‌ను దేవుని పటాలపై చిత్రీకరణ జరిగింది. దర్శకులు వీరశంకర్, నవీన్ ఎర్నేని, తనికెళ్ల భరణి చిత్ర దర్శక ద్వయం కిట్టి కిరణ్, లక్ష్మీ చైతన్యలకు స్క్రిప్ట్‌ను అందించారు. ప్రొడ్యూసర్ ప్రసన్న కుమార్ టి, వంశీ కెమెరా స్విచ్చాన్ చేశారు. సినిమా ఓపెనింగ్ తర్వాత విలేకరుల సమావేశంలో నిర్మాత ఆర్ యు రెడ్డి మాట్లాడుతూ, మా బ్యానర్ నుండి వస్తున్న ఈ చిత్రాన్ని నూతన దర్శకులతో మంచి కథతో సినిమా షూటింగ్‌ను మార్చి 6 నుండి తొలి షెడ్యూల్‌ను ఊటిలో ప్రారంభింస్తున్నాం. తొలి షెడ్యూల్ తర్వాత రెండో షెడ్యూల్‌ను హైదరాబాద్‌లో ప్లాన్ చేశాం. మా సోనుది నుండి ఏడాదికి కొన్ని సినిమాలు విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. సమాజం మాకు అండగా ఉండి ఎంతో ఇచ్చింది. మా వంతుగా మేము కూడా సమాజానికి మేలు చేసే



మంచి సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నాం. మా నటీనటులు, టెక్నీషియన్స్‌కి అభినందనలు అన్నారు. హీరోయిన్ మానస మాట్లాడుతూ, ఈ సినిమా నాకు ఎంతో స్పెషల్. డైరెక్టర్స్ చాలా టాలెంట్ ఉన్నవారు అన్నారు. దర్శకులు కిట్టి కిరణ్, లక్ష్మీ చైతన్యలు మాట్లాడుతూ, మా టాలెంట్‌ను నిరూపించుకునే అవకాశం కల్పించిన నిర్మాత ఆర్ యు రెడ్డికి కృతజ్ఞతలు. సినిమాను గొప్పగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిగ్ బాస్ ఫేమ్ శుభశ్రీ, సంధ్య జానక్, కెమెరా మెన్ జోషి తదితరులు పాల్గొన్నారు.

# పీపుల్ మీడియా ఫ్యాక్టరీ 'మోగ్లీ 2025'

తన తొలి చిత్రం కలర్ ఫోటోతో జాతీయ అవార్డు గెలుచుకున్న యంగెస్ట్ డైరెక్టర్ సందీప్ రాజ్, తన అప్ కమింగ్ ప్రాజెక్ట్ మోగ్లీ 2025తో మరో ఎమోషనల్ పవర్ ఫుల్ నెరేటివ్‌ని తెరపైకి తీసుకు రావడానికి సిద్ధంగా ఉన్నారు. తన తొలి చిత్రం బబుల్‌గమ్‌లో ఇంటెన్స్ యాక్షన్‌కు ప్రశంసలు అందుకున్న రోషన్ కనకాల తన వెర్సటాలిటీ ప్రజెంట్ చేసే పవర్ ఫుల్ పాత్రను పోషిస్తున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విజనరీ ప్రొడ్యూసర్ టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న మోగ్లీ 2025 అద్భుతమైన ఫారెస్ట్ నేపథ్యంలో జరిగే ప్రేమకథ. సాక్షిసాగర్ మదోల్కర్ కథానాయికగా పరిచయం అవుతోంది. మోగ్లీ 2025 షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ 20 రోజుల క్రూషియల్ షెడ్యూల్‌ని పూర్తి చేశారు. ఈ షెడ్యూల్‌లో రంపచోడవరం, మారేడుమిల్లి ఫారెస్ట్‌లో రెండు మ్యాసీవ్ యాక్షన్ బ్లాక్‌లను షూట్ చేశారు. సినిమాలో ఈ యాక్షన్ సీక్వెన్స్‌లు హైలెట్‌గా వుండబోతున్నాయి. ఈ మూవీకి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. రామ మారుతి. ఎం. సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, కాల భైరవ సంగీతం సమకూరస్తున్నారు, కోదాటి పవన్ కళ్యాణ్ ఎడిటింగ్, కిరణ్ మామిడి ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ను పర్యవేక్షిస్తున్నారు, నటరాజ్ మాదిగొండ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. రామ మారుతి ఎం. రాధాకృష్ణ రెడ్డి సహ రచయితలుగా ఉన్నారు. ప్రతిభావంతులైన తారాగణం, టెక్నికల్ టీంతో రూపొందుతున్న మోగ్లీ 2025 సినీ ప్రేక్షకులకు ఒక గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. మోగ్లీ 2025 ఈ సంవత్సరం చివర్లో విడుదల కానుంది. తారాగణం: రోషన్ కనకాల, సాక్షిసాగర్ మదోల్కర్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: సందీప్ రాజ్, నిర్మాతలు: టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్, సహ నిర్మాత: వివేక్ కూచిబొట్ల, బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, సంగీతం: కాల భైరవ, డిఒపి: రామ మారుతి ఎం, ఎడిటర్: కోదాటి పవన్ కళ్యాణ్, ఆర్ట్: కిరణ్ మామిడి, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సుజిత్ కుమార్ కొల్లి, చీఫ్ కోఆర్డినేటర్: మేఘస్యం, యాక్షన్: నటరాజ్ మాడిగొండ, సహ రచయితలు: రామ మారుతి. ఎం అండ్ రాధాకృష్ణ రెడ్డి, పీఆర్వో: వంశీ శేఖర్.



# 'కింగ్ డమ్' సెట్‌లో బర్త్ డే సెలబ్రేషన్స్

యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి బర్త్ డే సెలబ్రేషన్స్‌ను కింగ్ డమ్ సినిమా సెట్‌లో జరిపారు. హీరో విజయ్ దేవరకొండ, సినిమా టీమ్ మెంబర్స్ ఈ సెలబ్రేషన్స్‌లో పార్టిసిపేట్ చేశారు. హీరో విజయ్ దేవరకొండ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరికి పుట్టిన రోజు శుభాకాంక్షలు చెబుతూ ట్వీట్ చేశారు. కింగ్ డమ్ సినిమా షూటింగ్‌లో ప్రతి రోజూ ఎంజాయ్ చేశామని, ఒక గొప్ప కథను ప్రేక్షకులకు చెప్పబోతున్నామని విజయ్ దేవరకొండ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. కింగ్ డమ్ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్ టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై నాగవంశీ, సాయి సౌజన్య భారీ పాన్ ఇండియా చిత్రంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చివరి షెడ్యూల్ షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా మే 30న ఈ సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.



# 'జిగేల్' ట్రైలర్ లాంచ్

త్రిగుణ్, మేఘా చౌదరి జంటగా మల్లి యేలూరి దర్శకత్వం వహిస్తున్న కామెడీ థ్రిల్లర్ జిగేల్. ఈ చిత్రాన్ని డాక్టర్ వై.జగన్‌మోహన్, నాగార్జున అల్లం టాప్ క్లాస్ ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఈ మూవీ టీజర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటికే సాంగ్స్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమా మ్యూజికల్ హిట్ అయ్యింది. తాజాగా మేకర్స్ ట్రైలర్ రిలీజ్ చేశారు. త్రిగుణ్‌ని లాకర్ ఎక్స్‌పర్ట్‌గా పరిచయం చేస్తో మొదలైన ట్రైలర్ కామెడీ సస్పెన్స్ థ్రిల్‌తో మెస్మరైజ్ చేసింది. త్రిగుణ్, మేఘా చౌదరి ప్రేమకథ లవ్లీగా వుంది. షియజి షిండే, పోసాని కృష్ణమురళి, రఘు బాబు, పృథ్వీ రాజ్, మధు నందన్, ముక్కు అవినాశ్ పాత్రలు కామెడీతో గిలిగింతలు పెట్టారు. మల్లి యేలూరి కథని చాలా ఎంగేజింగ్‌గా చెప్పారని ట్రైలర్ చూస్తే అర్థమోతోంది. లాకర్ చుట్టూ వచ్చే సన్నివేశాలు చాలా ఇంట్రెస్టింగ్‌గా వున్నాయి. టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మాతలు సినిమా నిర్మించారు. ట్రైలర్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది. ప్రముఖ ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు ఈ సినిమాకి పనిచేయడం జరిగింది. ఆనంద్ మంత్ర మ్యూజిక్ అందిస్తున్నారు. వాసు డీవోపీగా పని చేస్తున్నారు. మార్చి 7న సినిమా ప్రేక్షకులు ముందుకు వస్తోంది. నటీనటులు: త్రిగుణ్, మేఘా చౌదరి, షియజి షిండే, పోసాని కృష్ణమురళి, రఘు బాబు, పృథ్వీ రాజ్, మధు నందన్, ముక్కు అవినాశ్, మేక రామకృష్ణ, నళిని, జయ వాణి, అశోక్, గడ్డం నవీన్, చందన, రమేష్ నీల్, అబ్బా టీవీ డా. హరిప్రసాద్, టెక్నికల్ టీం: ప్రొడ్యూసర్స్: డాక్టర్ వై.జగన్ మోహన్, నాగార్జున అల్లం, డైరెక్టర్: మల్లి యేలూరి, స్టోరీ–స్క్రీన్ ప్లే:నాగార్జున అల్లం, డి.ఒ.పి: వాసు, డైలాగ్స్: రమేశ్ చెప్పాల, నాగార్జున అల్లం, మ్యూజిక్ డైరెక్టర్: ఆనంద్ మంత్ర, ఎడిటింగ్: కోటగిరి వెంకటేశ్వరరావు,అసోషియేట్‌ఎడిటర్: ఎన్ శ్రీను బాబు, డ్యాన్స్/కోరియోగ్రఫీ: చంద్ర కిరణ్, ఫైట్స్/స్టంట్స్: డ్రాగన్ ప్రకాష్, మల్లి, చీఫ్ అసోసియేట్ డైరెక్టర్: నెప్పలి మురళీ కృష్ణ, అసోసియేట్ డైరెక్టర్స్: అదృష్ట దీపక్, కంచర్ల నవీన్ కుమార్, తేజశ్రీ దుర్గ సాయి కృష్ణ. ఏలూరి, లిరిక్స్: భాస్కర భట్ల, ఆనంద్ మంత్ర, సింగర్స్: యజిన్ నిసార్, హారిక నారాయణ్ సిందూజ శ్రీనివాస్, ప్రొడక్షన్ కంట్రోలర్: బాలాజీ శ్రీను. కారెడ్ల, ప్రొడక్షన్ మేనేజర్: కోటేష్ బుద్ధిరెడ్డి, పీఆర్వో:తేజస్వి సజ్జా.



# సేంద్రియ సంతలొస్తున్నాయ్ !



**సేంద్రియ సాగు చేస్తున్న రైతులు పెరిగారు... వాటిని కొనేవారూ ఎక్కువయ్యారు. సమస్యల్లా వీళ్ల మధ్య నమ్మకమైన అనుసంధానకర్త లేకపోవడమే! విశాఖలో బి సంధ్య ఆ పాత్రను పోషిస్తూ ఓ ప్రత్యేక 'సంత'ను ప్రారంభించారు. ఆ ప్రయాణం వెనక కథ ఆమె వివరిస్తున్నారిలా...**

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్)లో ఉన్నత హోదాలో పనిచేసేదాన్ని. కానీ అనారోగ్యం కారణంగా 12 ఏళ్ల సర్వీసుకు 2021లో రాజీనామా చేశా. ఎన్ని మందులు వాడినా ఉపశమనంలేదు. తర్వాత సేంద్రియ ఉత్పత్తుల్ని తీసుకోవడం అలవాటు చేసుకున్నా. రెండేళ్లలో చాలా సమస్యలు తగ్గడంతో వీటి వినియోగం పెరిగేలా కృషిచేయాలనిపించింది. ముందు మా ఇంటి దగ్గరే మిద్దె తోటలు వేసి పలు రకాల ఆకుకూరలు సహజ పద్ధతుల్లో పండించేదాన్ని నన్ను చూసి మరికొందరు స్నేహితులూ మొదలు పెట్టారు. మాలో మేం ఆకుకూరటూ, కూరగాయల్ని ఇచ్చిపుచ్చుకునేవాళ్లం అయినా చాలా మిగిలేవి. వాటిని నగరంలోని బజారుల దగ్గరకు కారులో తీసుకువెళ్లి సేంద్రియ ఉత్పత్తులని బోర్డు పెట్టి ఉంచితే, గంటలో అయిపోయేవి. కొండపిండి, పునర్నవ, గలిజేరు, పొన్నగంటి, వామాకు, పాలకూర... కలిపి ఒకటే కట్టగా అమ్మేవాళ్లం. ఏరోజూ సరకు మిగిలిందిలేదు. ఈ క్రమంలో మరింతమంది సేంద్రియ రైతులూ, వినియోగ దారులు పరిచయమయ్యారు ప్రత్యేకంగా ఆర్గానిక్ ఉత్పత్తులు దొరికే మార్కెట్ ఏర్పాటుచేస్తే ఇరువైపులవాళ్ల వ్యయప్రయాసలు తగ్గుతాయనిపించింది.

**ఆదివారం సంత:** వాట్సాప్ ఇన్‌స్టాల్లో వీటిని ఎక్కడ అమ్ముతామో చెబుతూ ప్రచారం చేసేవాళ్లం. సేంద్రియ రైతులు, ఉత్పత్తి దారుల్ని వినియోగదారులకు పరిచయం చేసేవాళ్లం. 'ఫామ్ టు ఫ్యామిలీ' విధానంలో వినియోగదారులు తమకు కావాల్సిన ఉత్పత్తులను అడిగి రైతులతో పండించుకోవ చ్చని చెబుతున్నాం. దీనికి మంచి ఆదరణ వస్తోంది రసాయన రహితంగా సాగు చేస్తున్నదీ లేనిదీతెలుసుకునేందుకు రైతులకు ముందుగా చెప్పకుండా ఒక బృందం వెళ్లి వారి పొలాల్లో తనిఖీ చేస్తుంది. ప్రస్తుతం విశాఖలో ప్రతి ఆదివారం సేంద్రియ సంత నిర్వహిస్తున్నాం. విశాఖ, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన వందల మంది రైతులు, ఉత్పత్తిదారులు ఇక్కడకు వస్తారు. అన్ని రకాలూ దొరికేలా.. సంతకు ఏ రైతు ఏ పంట తీసుకొస్తారో ముందే తెలుసుకుంటాం. ప్రస్తుతం గురుద్వారా సమీపంలోని వసంతబాల విద్యా కేంద్రంలో సంత నిర్వహిస్తున్నాం. ఆదరణ బావుంది. వారానికి సరిపడా పండ్లు, కూరగాయలు.. నెలకు సరిపడా పుప్పులు, 2-3 నెలలకు సరిపోయేలా బియ్యం తీసుకువెళ్తుంటారు. వేసవిలో మామిడి మేళా నిర్వహిస్తాం. ఇక్కడకు రాలేని రైతులు వారి సరకు పంపిస్తే అమ్మి పెడుతున్నాం. ఇదంతా లాభాపేక్ష లేకుండా సేంద్రియ పంటల ప్రాధాన్యం పెరగాలనే చేస్తున్నా. ఇలాంటి సంతలే అన్నిచోట్లా ఉంటే ఆర్గానిక్ పంటలకు ఆదరణ పెరగడమే కాదు, ఆరోగ్యకరమైన ఆహారమూ అందుబాటులోకి వస్తుంది. ◻

**అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా..**

# వారి పాత్ర మహోన్నతమైనది..



'స్త్రీ' అంటే ఓర్పు, సహనం, ప్రేమ, అణకువ, ఆప్యాయత, త్యాగం, అనురాగం, తల్లిగర్భంలో ఉన్నప్పటినుంచి జీవితయాత్ర ముగిసే వరకు ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నా, తనపైనే ఆధారపడి జీవిస్తున్న పురుషుడిని కంటికి రెప్పలా కాపాడు కుంటూ రావడం నిజంగా పురుషుల అదృష్టం. అందుకే ఆమెను త్యాగమూర్తి అన్నారు. ఏ గృహంలో స్త్రీ కన్నీరు పెడుతుందో అక్కడ సిరిసంపదలు తొలగిపోతాయంటారు. ఎక్కడయితే స్త్రీలు గౌరవింపబడ తారో అక్కడ దేవతలు కొలువయి ఉంటారని చెబుతారు. లిలించే తల్లిగా, ప్రేమను పంచే అర్థాంగిగా నేటి సమాజానికి స్ఫూర్తి, రేపటి సమాజానికి వెలుగు మహిళ. మానవ సమాజంలో మహిళల పాత్ర మహోన్నతమైనది.



తల్లిగా, భార్యగా, కూతురుగా, సోదరిగా మమతానురాగాలకు పెట్టింది పేరు. అయితే పురుషాధిక్య సమాజంలో అత్యాచారాలు, ఆత్మహత్యలు స్త్రీకి శాపాలుగా మారాయి. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా, ఎన్ని శిక్షలు వేసినా ఈ ఆగడాల పరంపరలు కొనసాగుతూనే ఉన్నాయి. మహిళలు అన్నీ రంగాలలో దూసుకుపోతున్నారని చెప్పుకునేందుకు గొప్పగా ఉన్నా, నిత్యం అత్యాచారాలకు, హింసకు, వివక్షకు గురవుతూ ఉండటం బాధాకరం. మహిళాలపై అఘాయిత్యాలు, దాడులు పెరుగుతూనే ఉన్నాయి. మహిళలు తెగువ చూపించడమే వీటన్నిటికి పరిష్కారం. ఎవరిపైనా ఆధారపడకుండా తననుతాను రక్షించుకునే శక్తిని పొందాలి. సామాజికంగా, ఆర్థికంగా మహిళలకు పురుషులతో సమానంగా తగిన ప్రాధాన్యత పొందాలి. మనకు చట్టాలు ఎన్నో ఉన్నాయి. కానీ, వాటిని అమలు పరచడంలో అధికారుల లోపం కనబడడంతో నిత్యం మహిళలపై అకృత్యాలు జరుగుతున్నాయి. మన పాలకులు చెబుతున్నవి ఆచరణలో జరగడం లేదు. ఇప్పటికైనా మహిళలకు మరింత భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉంది. కేవలం మహిళా దినోత్సవం రోజునే మహిళలపట్ల గౌరవం పాటిస్తే సరిపోదు. నిత్యం మహిళలలో ఆత్మవిశ్వాసం, చైతన్యం తెచ్చేందుకు సభలు, సమావేశాలు నిర్వహించి భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాల గురించి వారికి తెలియ జేయాలి. ఎన్ని అడ్డంకులు ఎదురైనా వాటిని అధిగమిస్తూ నిరాశను దరిజేరనీ యక, మొక్కవోని ఆత్మ విశ్వాసమే ఆలంబనగా మహిళలు ప్రగతిపథంలో పయనించాలి. తమ హక్కులను నిలబెట్టుకోవడం కోసం నిరంతర పోరాటం జరుపుతూనే ఉండాలి. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా మహిళలు అన్ని రంగాలలో పురుషులకు ధీటుగా సమైక్య శక్తులుగా, సాహస మూర్తులుగా ఉద్యమించాలని కోరుకుంటూ..

**- కాయల నాగేంద్ర.**

# పంచుకోవడమూ ప్రేమే !



**భర్త బయటపనులు చూసుకుంటే భార్య ఇంటిపనులు చేయాలి.** నాన్న ఉద్యోగం చేసి వస్తే, అమ్మ వంట చేసి పెట్టాలి. ఇప్పటివరకూ మనం చూసినవీ, విననవీ ఇవే కానీ, రోజులు మారాయ్ కదా! భార్యాభర్తలద్దరూ జాబ్ చేస్తోన్న పరిస్థితి. మరి ఇలాంటప్పుడు ఒక్కరమే అన్ని పనులూ చేసుకోలేం. అది మనపై తెలియని భారాన్ని మోపడమేకాకుండా, భార్యాభర్తల మధ్య ఒకరిపై ఒకరికి గౌరవాన్నీ తగ్గిస్తుంది. అలా కావొద్దంటే...

**చెప్పకుండా తెలీదు...** నేనే ఇంటి పనంతా చేసుకుని ఆఫీసుకి వెళ్తున్నా. ఆయన కొంచెం కూడా అర్థం చేసుకోరు. పనులు నేను కూడా చేస్తా అనొచ్చు కదా.. అనుకుంటూ మనలో మనం బాధపడిపోతుంటాం. కానీ, అసలు విషయం మాత్రం వాళ్లకు చెప్పం. అడగందే అమ్మయినా పెట్టదు.. అన్నట్లు, చెప్పందే ఏ భర్త వచ్చి సాయం చేయరు.కాబట్టి, ఇంట్లో ఏమేం పనులున్నాయి? దానికి ఎంత సమయం పడుతుంది? నేను ఎన్ని చేయగలను, ఎన్ని తనకు అప్పగించగలను.. ఇలా అన్ని కోణాల్లో ఆలోచించుకోవాలి. వాటిని భాగస్వామితో స్పష్టంగా చర్చించాలి. ఈ సమయంలో కాస్త సంయమనాన్నీ పాటించి, ఎదుటివాళ్లు చెపేది వినాలి, అర్థం చేసుకోవాలి. అప్పుడే ఇద్దరూ ఏ ఇబ్బంది లేకుండా పనులు విభజించుకోగలుగుతారు... జాబితా పెట్టుకుంటే.. క్లీనింగ్, లాండ్రీ, బెడ్‌షీట్‌లు మార్చడ.. ఇలా అన్ని పనులకీ జాబితా సిద్ధం చేసుకోవాలి. వాటిలో ఎవరికి ఏది వీలవుతుందో, ఏది చేయగలరో చూసుకోవాలి. అవసరమైతే ఒకరిసాయం మరొకరు తీసుకునేలానూ చూసుకోండి. రోజూ ఒకరే ఆ పనుల్ని చేయలేం అనుకుంటే.. అప్పుడప్పుడూ పనులను మార్చుకుంటూ ఉండండి. దాంతో బోర్ కొట్టదు, భారంగానూ అనిపించదు.

**టెక్నాలజీని వాడుకుందాం..** ఇంటిపనులను మేనేజ్ చేసుకోవడానికి వీలు అనేక యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. వాటి సాయంతో మన పనిని తేలిగ్గా ట్రాక్ చేసేసుకోవచ్చు. అంతేకాదు, ప్రస్తుతం అనేక రకాల హోమ్ అప్లయెన్సెస్ అందుబాటులోకి వచ్చాయి. వాషింగ్‌మెషీన్, వాక్యూమ్ క్లీనర్ కిచెన్‌లో సాయపడే అనేక పరికరాలు ఉన్నాయి. వాటిని వాడుకుంటే మీకు పనిభారం తగ్గడమే కాదు, ఒకరితో ఒకరు గడపడానికి సమయమూ మిగులుతుంది.

**.. సర్దుకుపోతేనే..** పనులు విభజించు కున్నాం కదా అని.. ఈ రోజు మీ డ్యూటీ మీరే చేయాలి అన్న మొండిపట్టు పట్టకండి. ఒక్కోసారి అవతలి వారికి ఆఫీస్ నుంచి అనుకోని అసైన్‌మెంట్‌లు ఏవో రావొచ్చు.. దాంతో ఆ పని మీరు చేయాల్సి రావొచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో సర్దుకుపోవడం, ఒకరికొకరు సపోర్టుగా ఉండటం చేస్తేనే ఆ బంధం బావుంటుంది. అంతేకాదు, సమయంతోపాటు పిల్లల అవసరాలు, జీవనశైలి పద్ధతులు కూడా మారిపోతుంటాయి. వాటికి తగ్గట్టు పనుల విభజనలోనూ మార్పులు చేసుకుంటూరావాలి. ఇది నిరంతర ప్రక్రియగా ఉండాలి తప్ప కొద్ది రోజులు చేసి మానేసేలా ఉండకూడదు.

**పొగడ్త అవసరమే..** ఏ బంధంలో అయినా సరే.. ఎదుటివాళ్ల శ్రమను గుర్తించడం కీలక అంశం. అది తన పనేకదా.. చేశాడు. అందులో ఏముంది? అనుకోవద్దు.. పనులు పంచుకోవ డమూ ప్రేమే మనం ఇచ్చే ఓ చిన్న ప్రశంస బహుమతి లేదా చెప్పే థాంక్యూ.. ఇవన్నీ సంతోషాన్నీ సంతృప్తినీ ఇచ్చేవే. వాళ్ల ఇంత కష్టపడేదీ బంధాన్ని బలపరచుకోవడానికే అన్న విషయం గుర్తుంచుకుంటే చాలు! సంసారం సాఫీగా సాగిపో తుంది. ◻

# కోమలమైన చర్మానికి !



**వాతావరణం ఎలా ఉన్నా సరే.. కొందరి చేతులు, కాళ్లు.. పొడిబారి పగులుంటాయి. ఇలాంటప్పుడు ఈ సింపుల్ చిట్కాలు మేలు చేస్తాయంటు న్నారు సౌందర్య నిపుణులు.**

◆ కాళ్లు, చేతులపై మృతకణాలు పేరుకున్నప్పుడు కూడా చర్మం పొడిబారి నిర్జీవంగా కనిపిస్తుంది. అందుకే వాటిని తొలగించు కునేందుకు ఇంట్లో తయారుచేసుకునే కొన్ని ప్యాక్స్, స్క్రబ్స్ అప్లై చేసుకుంటే ఫలితం ఉంటుంది. చర్మం కూడా ఆరోగ్యంగా మారు తుంది.

◆ రాత్రి పడుకునే ముందు కొబ్బరినూనెను చేతులు, కాళ్లు, పాదాలకు దాసుకొని మర్దన చేసుకోవాలి. ఆ తర్వాత సాక్సులు వేసుకోవాలి. ఇలా ప్రతిరోజూ చేయడం వల్ల పొడిబారిన చర్మం తిరిగి మృదువుగా మారుతుంది.

◆ గోరువెచ్చని నీటిలో కొద్దిగా వంటసోడా, ఏదైనా కొన్ని చుక్కల అత్యవసర నూనెను వేయాలి. కొన్ని గులాబీ రేకలూ వేసుకోవచ్చు. ఇందులో చేతులు, కాళ్లను ఓ పది నిమిషాల పాటు ఉంచి తీసేయాలి. ఇలా చేయడం వల్ల కాళ్లు, చేతుల చర్మం మృదువుగా మారుతుంది.



◆ గోరువెచ్చని నీటిలో కొద్దిగా ఎప్సమ్ సాల్ట్ వేసుకుని అందులో చేతులు కాళ్లను కాసేపు ఉంచాలి. పదినిమిషాల తర్వాత బయటికి తీసి కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఆయా భాగాలకు రక్తప్రసరణ మెరుగై కాంతి వంతంగా మారతాయి. తేమను సంతరించుకుంటాయి.

◆. సగం నిమ్మచెక్కను తీసుకుని చక్కెరలో ముంచి.. దాంతో కాళ్లు, చేతులను రుద్దుకోవాలి. అలాగే రాత్రి పడుకునే ముందు ఆలివ్‌నూనెను రాసుకొని. మర్దన చేసుకున్నా ఫలితం ఉంటుంది. ఈ రెండు చిట్కాలు చర్మాన్ని కోమలంగా మారుస్తాయి. ◻

# ఈ పూలు ప్రేమను పంచుతాయి !

ప్రేమకు చిహ్నంగా భావించే ఎర్ర గులాబీలకు ఉండే డిమాండ్ అంత ఇంతా కాదు.కానీ ప్రేమకు ప్రతి రూపంగా భావించే మరికొన్ని పూల రకాలూ ఉన్నాయి. అవేంటో తెలుసుకుందాం..

**చామంతులు :** ఎక్కువ సమయం తాజాగా ఉండే ఇవి శాశ్వత ప్రేమ, విధేయత, ఆనందాన్ని సూచిస్తాయి. ముఖ్యంగా ఎరుపు రంగు చామంతి రొమాంటిక్ ఫీల్‌కి సంకేతం. అందుకే, ప్రేమి కుల రోజున జపాన్, కొరియా, చైనాల్లో ఎరుపు రంగు చామతిని భాగస్వామికి కానుకగా ఇస్తారట.



**కార్నేషన్లు :** తెలుపు రంగు కార్నేషన్లు స్వచ్ఛమైన ప్రేమకు నిదర్శనం.

**తులిప్స్ :** ఈ పూలను ప్రేమకు చిహ్నంగా చెప్పే ఓ అందమైన కథ.. పర్షియన్ పురాణాల్లో కనిపిస్తుంది. యువరాజు పర్హాద్-పనమ్మాయి షిరీన్‌ల అమర ప్రేమకు గుర్తుగానూ వీటిని భావిస్తారు. తులిప్స్ పరిపూర్ణ ప్రేమను సూచిస్తాయి. ముఖ్యంగా ఎరుపు రంగు తులిప్స్ ఉద్వేగభరితమైన ప్రేమకు సంకేతంగా భావిస్తారు. తుర్కియేలో వాలెంటైన్స్ డేకి తులిప్‌లదే హవా.

**. లైలాక్ పువ్వులు :** గ్రీక్ పురాణాల ప్రకారం అడవులకు రాజైన పాన్.. ప్రకృతి కన్య సిరింగాతో ప్రేమలో పడ్డా రట. ఆ సమ యంలో తన మాయ లను ప్రదర్శించే క్రమంలో లైలాక్ పొదగా మారి పోయిందట. అందుకే లైలాక్‌ని అమాయకత్వానికీ, తొలిప్రేమలోని భావోద్వేగాలకూ ప్రతీకగా భావిస్తారు.

**లావెండర్ :** ఈ పూలను కూడా ప్రేమకు ప్రతీకగా ఎంచుకుంటారు. యుకె, ఫ్రాన్స్ దేశాల్లో గులాబీ పూలకు బదులుగా వీటిని కొందరు ప్రేమికులు ఇచ్చిపుచ్చు కుంటారట. దీని సువాసనతో కూడిన పర్‌ఫ్యూమ్‌లనూ వాడుతుంటారు. ◻



# అసహాజ భూతం..

**కోటి కలలతో కొత్త కాపురంలోకి అడుగు పెట్టిన అమ్మాయి... వేల ఆశలతో దాంపత్య జీవితాన్ని పండించుకోవాలనుకునే వేళ.. 'అసహజ భూతం కోరలు చాస్తే! ప్రేమ విండాల్సిన మనిషిలో క్రూరత్వం కట్టలు తెంచుకుంటే**



సహించొద్దు. మౌనంగా భరించొద్దు... భర్త అయినా సరే... నో మీన్స్ నో! తాజాగా విశాఖలో జరిగిన యువతి ఆత్మహత్య ఉదంతం ఈ అంశాన్ని మరోసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరాన్ని లేవనెత్తుతోంది. పోర్న్ వీడియోలు చూడటానికి అంవాటు పడిన ఓ భర్త... అసహజ శృంగార ప్రవృత్తి విశాఖపట్నం యువతి ప్రాణాలు తీసింది.

కొన్నాళ్లక్రితం హైదరాబాద్ కి చెందిన ఓ తండ్రి... అశ్లీల చిత్రాల వీక్షణకు బానిసై కన్నకూతుర్నే బలాత్కరించబోయాడు. ప్రతిఘటించడంతో ప్రాణాలే తీశాడుగతేడాది ఆర్జీకర్ ఆసుపత్రిలోని వైద్యురాల్ని చెరబట్టిన నిందితుడూ ఈ వ్యసనం బారిన పడటం వల్లే ఇంతటి ఘాతుకానికి పాల్పడ్డాడని పోలీసు నివేదికలు చెబుతున్నాయి. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే... 2023లో నిర్వహించిన అలో హెల్త్ సర్వే మనదేశంలో 57శాతం మందికిపైగా లైంగిక విద్యకోసం అశ్లీల చిత్రాలపై ఆధారపడుతున్నా రంటోంది. మరికొన్ని అధ్యయనాలూ ఈ విషయాన్ని నొక్కి చెబుతున్నాయి. ఈ అలవాటు మహిళలను లైంగిక వస్తువుగా చూపిస్తుందనీ, ఇది ఆడవారితోపాటూ పిల్లల జీవితాల్నీ చిదిమేస్తుందనీ, దీన్ని నియంత్రించాలనీ హక్కుల కార్యకర్తలు నినదిస్తున్నారు.

**ఎందుకిలా..** అంతర్జాలం అందరికీ అందుబాటులో ఉండటం, సోషల్మీ డియా, ఇతర మాధ్యమాలు పోర్నోగ్రఫీని పూర్తిస్థాయిలో నియంత్రించలేక పోవడం వంటి కారణాల వల్ల దీని ఉనికి రోజురోజుకీ పెరిగిపోతోంది. దీని బారిన పడిన వారు... లైంగిక హింసను ఆస్వాదించడం, మితిమీరిన కోరికలతో అత్యాచారాలకు తెగబడటం చేస్తున్నారట. వాస్తవం ఏమిటనే ఆలోచన లేకుండా తాము చూసినవీ, విన్నవీ తమ దాంపత్య జీవితంలో పాటించాలని భాగస్వామిపై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో సున్నితమైన ఈ విషయాన్ని బయటకు చెప్పుకోలేక కొందరు మహిళలు కుంగిపోతున్నారు మరికొందరు ఆత్మహత్యే శరణ్యమనుకుంటున్నారు. ఇటీవలి కాలంలో అబ్బాయిలే కాదు, అమ్మాయిలూ పోర్నోగ్రఫీ చూడటానికి అలవాటు పడు తున్నారు. అయితే, దీనికి బానిసలుగా మారుతున్నవారిలో మగవారే ఎక్కువ పోరికి పడేసిన వ్యక్తిని గుర్తించడం చాలా క్లిష్టమైనది, కొన్ని లక్షణాలను గమనించి అర్థం చేసుకోవచ్చు. ఫోన్, ట్యాబ్లని అతిగా అతుక్కుపోతున్నా ఎక్కువ సమయం ఒంటరిగా ఉండటానికి ఇష్టపడుతున్న ఓ కంట కనిపెట్టండి డిప్రెషన్, ఆత్మన్యూనతాభావంతో బాధపడేవారూ పోర్నోగ్రఫీ బారిన పడొచ్చు, అసహజ శృంగారం, ఫాంటసీ వీడియోల ఆధారంగా తమ వైవాహిక జీవితం ఉండాలనుకోవడం వల్లే సమస్యలు తీవ్ర స్థాయికి చేరుకోకముందే తగిన చికిత్స అవసరం. వీరికి కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపీ అందిస్తాం అయితే, ఈ విషయంలో కుటుంబ సభ్యుల మద్దతూ అవసరం. ◻

# జ్ఞానభక్తి, ప్రేమభక్తి

ముగ్గురు స్నేహితులు అడవిలో నడుస్తున్నారు. హఠాత్తుగా పెద్దపులి ఎదురుపడిది. మొదటి వ్యక్తి భయపడిపోతూ 'మిత్రులారా! మనకు కాలం తీరిపోయింది ఇక బతికి బట్టకట్టటం అసాధ్యం' అని నీరుగారిపోయారు. రెండో వ్యక్తి 'భయపడాల్సిన పనిలేదు. భగవంతుడున్నాడు. ఆయన్ని ప్రార్థిస్తే ' తప్పకుండా మనల్ని రక్షిస్తాడు అని భరోసా ఇచ్చాడు. మూడో వ్యక్తి జోక్యం చేసుకుని ఇంత చిన్న విషయానికి భగవంతుణ్ణి ఎందుకు ఇబ్బంది పెట్టాలి? ఇదిగో ఈ చెట్టునెక్కి ప్రాణాలు కాపాడుకుందాం అన్నాడు. గృహస్థభక్తులకు ఈ కథను చెప్పిన రామకృష్ణపరమహంస 'కాలం వీరిపోయింది' అని ప్రాణాలపై ఆశలు వదులుకున్న వ్యక్తి నాస్తికుడు అతడికి భగవంతుడి ఉనికే తెలియదు ప్రార్థించి రక్షణ కోరదామన్న వ్యక్తిది జ్ఞానభక్తి. భగవంతుడు ఉన్నాడని, సర్వవ్యాప్తి అయిన ఆయనే మనల్ని కాపాడతాడని తెలిసినవాడతను. పరమాత్మను ప్రేమిస్తూ, తనను రక్షి స్తాడన్న నమ్మకం ఉన్నప్పటికీ, ఆయన్ను కష్టపెట్టకూడదన్న భావనతో స్వప్రయత్నానికి కూడా ప్రాధాన్యం ఇచ్చేవాడిది ప్రేమభక్తి అంటూ వివరించారు. సాధారణ భక్తుల్లో చాలామంది జ్ఞానభక్తుల విభాగంలోకి, బృందావన గోపికల వంటివారు ప్రేమభక్తుల వర్గంలోకి వస్తారని ప్రవచించారు. జ్ఞాన భక్తులు పరమాత్మ రాజ ప్రాసాదం వరకు వెళ్లగలరు, కానీ ప్రేమభక్తి ఉన్నవాళ్లు ఆయన అంతఃపురంలోకి కూడా ప్రవేశించగలరని పరమహంస స్పష్టం చేశారు. ◻



ఆధ్యాత్మికం

# మాల్పువా



**కావలసినవి**

మైదాపిండి ఒకటిన్నర కప్పులు, యాలకులపొడి, అర టీస్పూను, సోంపు టీస్పూను, పాలు: ఒకటిన్నర కప్పులు, నెయ్యి వేయించడానికి సరిపడా, పాలపొడి లేదా కోవా : 3 టేబుల్‌స్పూన్లు పంచదార, పంచదార పాకం కోసం: పంచదార అరకప్పు, మంచినీళ్లు పావుకప్పు, నిమ్మరసం: 2 టీస్పూన్లు

**తయారుచేసే విధానం:** ఓ గిన్నెలో పాలు పాలపొడి లేదా కోవా వేసి కలపాలి తరవాత అందులోనే మైదా, సోంపు, యాలకులపొడ వేసి కలపాలి. అవసరమైతే మరికాసిని పాలు పోసి పకోడీల పిండిలా జారుగా కలపాలి. ఇప్పుడు దీన్ని సుమారు నాలుగు గంటలపాటు నాననివ్వాలి. బాణలిలో పంచదార, మంచినీళ్లు పోసి మీడియం మంట మీద మరిగించి సన్నని తీగ పాకం రానివ్వాలి. తరవాత నిమ్మరసం కూడా కలిపి చిక్కలబడకుండా వేడినీటి గిన్నెలో ఉంచాలి. . బాణలిలో నెయ్యి వేసి కాగాక గరిటెతో మాల్పువాల్ని వేసి వేయించాలి. రెండువైపులా వేగాక తీసి వీటిని పంచదార పాకంలో వేసి పది నిమిషాలు ఉంచి తీసి పిస్తా ముక్కలతో అలంకరించాలి.

# బాదం లడ్డూ



**కావలసినవి :** బాదం: కప్పు, బెల్లం తురుము:అరకప్పు, ఎండుద్రాక్ష : రెండు టేబుల్ స్పూన్లు, యాలకులు : మూడు

**తయారుచేసే విధానం:** మందపాటి బాణలిలో బాదం వేసి సిమ్‌లో మెల్లగా వేయించాలి. అవి వేగాక దించి చల్లారనివ్వాలి. ఇప్పుడు వాటికి ఎండుద్రాక్ష, యాలకులు జోడించి మిక్సీలో వేసి మెత్తని పొడిలా చేయాలి. చివరగా బెల్లం పొడి వేసి మరోసారి తిప్పాలి. ఇప్పుడు వీటిని కోరిన సైజులో లడ్డూల్లా చుట్టాలి. ◻

# నేడే భారత్ సెమీ ఫైనల్




## ఛాంపియన్స్ ట్రోఫీలో పటిష్ట ఆస్ట్రేలియాతో తొలి పోరు

**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025 తుది దశకు చేరుకుంది. మరో మూడు మ్యాచ్‌ల్లో ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్స్ ఎవరో తేలిపోనుంది ఇండియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సౌతాఫ్రికా ఈ నాలుగు టీమ్స్‌లో ఏ జట్టు వరుసగా రెండు మ్యాచ్‌లు గెలుస్తుందో ఆ జట్టే ఛాంపియన్‌గా నిలుస్తుంది. ఇక ఈ నెల 4వ తేదీన దుబాయ్‌లో వేదికగా జరిగే ఈ కీలకమైన ఈ తొలి సెమీ ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా పటిష్టమైన ఆస్ట్రేలియాను ఢీ కొట్టనుంది. ఆస్ట్రేలియాను సెమీస్‌లో టీమిండియా ఓడిస్తే ఫైనల్‌లో సౌతాఫ్రికా లేదా న్యూజిలాండ్‌తో తలపడే అవకాశంఉంది. ఫైనల్ చేరాలంటే ముందు సెమీస్‌లో ఆసీస్ అనే గండాన్ని టీమిండియా దాటాల్సి ఉంది. గతంలో పలు ఐసిసి ఈవెంట్స్‌లో ఆస్ట్రేలియాను నాకౌట్ మ్యాచ్‌లలో ఓడించిన ఘనమైన రికార్డ్ టీమిండియాకు ఉంది. కానీ, 2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్‌లో మాత్రం రోహిత్ సేన ఆసీస్ చేతుల్లో ఓటమి పాలైంది. దానికి ప్రతీకారం తీర్చుకుంటూ ఈ ఛాంపియన్స్ ట్రోఫీ సెమీస్‌లో కంగారులను ఓడించాలని భారత్ జట్టు పట్టుదలతో ఉంది. ఇన్ని భావోద్వేగాలతో మధ్య జరగబోయే ఈ మ్యాచ్‌కు రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత్ జట్టు ఎలాంటి ప్లేయింగ్ ఎలెవన్‌తో బరిలోకి దిగుతుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక మ్యాచ్ జరిగే రోజు దుబాయ్‌లో ఉష్ణోగ్రత 24 సెంటీగ్రేడ్ చుట్టూ ఉంటుందని అంచనా. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని, కానీ, మ్యాచ్ సాగుతున్న కొద్ది స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుందని సమాచారం. ఒక వేళ రోహిత్ శర్మ టాస్ గెలిస్తే తొలుత బ్యాటింగ్ చేసేందుకు మొగ్గుచూపుతాడని తెలుస్తోంది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా టీమిండియా కేవలం 250 పరుగుల టార్గెట్‌ను రక్షించుకో గలిగింది. ఈ ఛాంపియన్స్ ట్రోఫీ సెమీస్‌లో కూడా రోహిత్ సేమ్ స్ట్రాటజీతో ముందుకు వెళ్లే ఛాన్స్ ఉంది. కానీ, ఈ పిచ్‌పై 63 శాతం ఛేజింగ్ చేసిన జట్లు గెలుపొందాయి. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో సెకండ్ ఇన్నింగ్స్ అంత సులువుగా కనిపించడం లేదు. ఇదే విషయాన్ని న్యూజిలాండ్‌తో మ్యాచ్ తర్వాత కూడా రోహిత్ ప్రస్తావించాడు. ఇక ఛాంపియన్స్ ట్రోఫీలో ఇండియా, ఆస్ట్రేలియా ముఖాముఖి రికార్డ్ చూసుకుంటే టీమిండియాదే ఆధిపత్యం కనిపిస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో ఈ రెండు జట్లు నాలుగు సార్లు తలపడ్డాయి. రెండు సార్లు టీమిండియాగెలిచింది. ఒక మ్యాచ్‌లో ఆసీస్ గెలవగా, ఒక మ్యాచ్‌లో ఫలితం తేలలేదు.

ఇక టీమిండియా న్యూజిలాండ్‌పై ఆడిన జట్టుతోనే ఆసీస్‌పై కూడా బరిలోకి దిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇద్దరు క్వాలిటీ స్పిన్నర్లు, ఒక పేసర్, ముగ్గురు ఆల్‌రౌండర్లతో భారత్ ఆడే ఛాన్స్ ఉంది. కాగా టీమిండియా ప్లేయింగ్ 11 ఈ విధంగా ఉండే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, అక్షర్‌పటేల్, కేఎల్ రాహుల్, హార్దిక్‌పాండ్యా, రవీంద్రజడేజా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, షమీ.మరోపక్క ఆస్ట్రేలియా ప్లేయింగ్11 అంచనాల ప్రకారం మాథ్యూ షార్ట్, ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ (కెప్టెన్), మార్నస్ లబు షేన్, అలెక్స్ కారీ, జోష్ ఇంగ్లిస్, గ్లెన్ మాక్స్వెల్, బెన్ ద్వార్షియస్, నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా, స్పెన్సర్ జాన్సన్.



## జర్మన్ ఓపెన్ బ్యాడ్మింటన్ నుండి భారత్ జోడీ ధ్రువ్, తనీషా నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** జర్మన్ ఓపెన్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నుండి భారత్ నిష్క్రమించింది. ఈ సెమీ ఫైన్స్‌లో భారత ద్వయం ధ్రువ్ కపిల, తనీశా క్యాస్ట్రో పోరాటం ముగిసింది. జర్మనీలోని ముల్హీమ్‌లో జరిగిన జర్మన్ ఓపెన్ సూపర్ టోర్నీలో మిక్స్‌డ్ డబుల్స్ సెమీ ఫైనల్లో ధ్రువ్, తనీశ జోడీ 23-25, 21-10, 15-21తో ఇండోనేషియా జంట రేహాన్ నౌఫాల్, గ్లోరయా ఇమాన్యుయెల్ చేతిలో ఓటమిపాలైంది. గంట పాటు సాగిన పోరులో ఎనిమిదో సీడ్ జోడీ ప్రత్యర్థికి దీటైన పోటీనివ్వడంలో విఫలమైంది. ఎనిమిదో సీడ్‌గా ఉన్న భారత జంట తొలుత అద్భుతమైన పోరాటాన్ని ప్రదర్శించినా, మొదటి గేమ్‌లో ఓడిపోయి రెండో గేమ్ గెలిచింది, కానీ నిర్ణయాత్మక గేమ్‌లో అదే జోరును కొనసాగించలేకపోయింది. సరిగ్గా ఒక గంటలో 15-21 తేడాతో ఓడిపోయింది. భారత్ జోడీ ధ్రువ్, తనీశా ద్వయం బలమైన ఆరంభం చేసి 42 ఆధిక్యంతో ముందుకు సాగారు. అయితే, ప్రపంచ 10వ ర్యాంక్ మిక్స్‌డ్ డబుల్స్ క్రీడాకారిణి గ్లోరియా విడ్జాజా మరియు 26వ ర్యాంక్ రెహాన్ కుషార్జాంటో 12 7 ఆధిక్యంలోకి దూసుకెళ్లడంతో భారత ద్వయం త్వరలోనే వెనుకబడిపోయింది.

భారత ద్వయం ఎదురుదెబ్బ తగిలి, వరుసగా ఐదు పాయింట్లు గెలుచుకుని 12-12తో సమం చేసింది. ఆ తర్వాత తనీషా మరియు ధ్రువ్ నాలుగు గేమ్ పాయింట్లను కాపాడుకుని చివరికి ఐదవ పాయింట్‌ను వదులుకున్నారు. మొదటి గేమ్‌లో లాగానే, తనీషా మరియు ధ్రువ్ రెండవ గేమ్‌ను దూకుడుగా ప్రారంభించారు. అయితే, ఈసారి, భారత జంట తమ బలమైన ప్రారంభాన్ని బ్రేక్‌కి ఐదు పాయింట్ల ఆధిక్యంగా మార్చుకుని, గేమ్‌ను నమ్మకంగా కైవసం చేసుకుంది. కానీ నిర్ణాయక జట్టులో గట్టి పోటీ నెలకొంది, విరామ సమయానికి భారత జంట ఒక పాయింట్ ఆధిక్యంలో ఉన్నారు. 13-13తో, ఇండోనేషియా జట్టు తమ జోరును పెంచుకుని వరుసగా ఐదు పాయింట్లతో మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. అంతకుముందు క్వార్టర్ ఫైనల్స్‌లో తనీషా, ధ్రువ్ జోడీ చైనాకు చెందిన గావో జియా జువాన్, వు మెంగ్ యింగ్‌లను వరుస గేమ్‌లలో ఓడించింది. దీంతో 240,000 యూఎస్ డార్లు (2,09,93,160 రూపాయలు) ప్రైజ్ మనీతో కూడిన బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్ 300 ఈవెంట్ అయిన జర్మన్ ఓపెన్‌లో పాయింట్లతో భారత్ కథ ముగిసింది. ఈ టోర్నీలో ఇప్పటికే భారత్ షట్లర్ మన్నెపల్లి తరుణ్, మహిళల సింగిల్స్ క్రీడాకారిణులు ఉన్నతి హుడా, రక్షిత రామ్‌రాజ్ మరియు తస్నీమ్ మీర్ అందరూ తొలి రౌండ్లలోనే ఓడిపోయారు. కాగా భారత బ్యాడ్మింటన్ జట్టు ఫ్రాన్స్‌లో వచ్చే వారం ప్రారంభమయ్యే ఓర్లీన్స్ మాస్టర్స్ తీజూనీ సూపర్ 300 టోర్నమెంట్‌లో పాల్గొననుంది.

## యూకీ, అలెక్సీ జోడీకి దుబాయ్ టైటిల్



**న్యూఢిల్లీ:** భారత టెన్నిస్ స్టార్ యుకీ భాంబ్రీ, ఆస్ట్రేలియా స్టార్ ప్లేయర్ అలెక్సీ పాప్రిన్ జోడీ సత్తా చాటారు. దుబాయ్ ఎటిపి - 500 టోర్నీలో అలెక్సీ పాప్ర టన్‌తో కలిసి యుకీ డబుల్స్ విజేతగా నిలిచాడు. దుబాయ్‌లో జరిగిన పురుషుల డబుల్స్ ఫైనల్లో యుకీ, అలెక్సీ జోడీ 36,76, 108తో ప్రపంచ 14వ ర్యాంక్ ద్వయం హ్యారీ హెలీవోరా, హెన్రీ ప్యాటెన్‌పై అద్భుత విజయం సాధించింది. 51 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన పోరులో తొలి సెట్‌ను ప్రత్యర్థికిచేజార్చుకున్న యుకీ, అలెక్సీ ద్వయం వరుస సెట్లలో మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయం ద్వారా ఏటీపీ ర్యాంకింగ్స్‌లో యుకీ, అలెక్సీలు తమర్యాంక్‌ను మరింతమెరుగు టపర్చుకునే అవకాశముంది.

## టెన్నిస్ ప్రొఫెషనల్స్ టోర్నీ విజేతగా రిత్విక్, నికోలస్ జోడీ

**న్యూఢిల్లీ:** అన్‌సీడెడ్‌గా బరిలోకి దిగి అంచనాలకు మించి రాణించిన హైదరాబాద్ టెన్నిస్ యువతార బొల్లిపల్లి రిత్విక్, కొలంబియాకు చెందిన నికోలస్ బరియెంతోస్ జోడీ అద్భుతంచేసింది. సాంటియాగోలో జరిగిన అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి)-250 టోర్నీలో రిత్విక్, నికోలస్ జోడీ డబుల్స్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. లాటిన్ అమెరికాలో క్లేకోర్టులపై ఎటిపి టైటిల్ నెగ్గిన తొలి భారతీయ ప్లేయర్‌గా గుర్తింపు పొందాడు. పురుషుల డబుల్స్ ఫైనల్లో రిత్విక్ (భారత్)-నికోలస్ బరియెంతోస్ (కొలంబియా) ద్వయం 6-3, 6-2తో టాప్‌సీడ్ మాక్సిమో గొంజాటా లెజ్- ఆండ్రెస్ మొల్తాని (అర్జెంటీనా)జోడీని బోల్తాకొట్టించి టైటిల్‌దక్కించుకుంది. 53 నిముషాల్లో ముగిసిన ఈమ్యాచ్‌లో రిత్విక్- నికోలస్ ద్వయం పూర్తి ఆధిపత్యం చలాయించింది. ఫస్ట్‌సర్వ్‌లోని 30 పాయింట్లకుగాను 26 పాయింట్లు, సెకండ్ సర్వ్‌లోని 13 పాయింట్లకు గాను 10 పాయింట్లు ఈ జంటగెలిచింది. మ్యాచ్‌మొత్తంలో ఒక్క బ్రేక్‌పాయింట్ అవకాశం కూడా ఇవ్వని ఈ ఇండో-కొలంబియన్ జంట ప్రత్యర్థి ద్వయం



సర్వీస్‌ను మూడుసార్లు బ్రేక్‌చేసింది. ఈ టోర్నీలో అన్‌సీడెడ్‌గా పోటీ పడ్డ రిత్విక్-బరియెంతోస్ తొలి రౌండ్లో 7-6 (7/5), 7-6 (9/7)తో డ్రెజ డ్రెజెవ్‌స్కీ-పీటర్ మత్సు జెవస్కీ (పోలాండ్)లపై, క్వార్టర్ ఫైనల్లో 3-6,7-6 (7/2),10-8తో మార్సెలో డెమోలైనర్- మార్సెలో జోర్మాన్ (బ్రెజిల్)లపై, సెమీ ఫైనల్లో 4-6, 7-6 (9/7), 10-5తో మూడో సీడ్ గిడో ఆండ్రెజీ (అర్జెంటీనా)-థియో అరిబెజ్ (ఫ్రాన్స్)లపై గెలుపొందారు.

## కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్‌గా అజింక్య



**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) ఫ్రాంఛైజీ కోల్‌కతా నైట్ రైడర్స్ కీలక ప్రకటన చేసింది. తమ జట్టు కొత్త కెప్టెన్‌గా టీమిండియా వెటరన్ క్రికెటర్ అజింక్య రహానేను నియ మించినట్లు సోమవారం ప్రకటించింది. అదేవిధంగా వెంకటేశ్ అయ్యర్‌కుకూడా కీలక బాధ్యతలు అప్పగించినట్లు తెలిపింది. ఐపిఎల్-2025లో రహానే సారధ్యంలో కోల్‌కతా టీమ్‌కు వైస్ కెప్టెన్‌గా వెంకటేశ్ అయ్యర్ సేవలు అందించనున్నాడు. కాగా గౌతం గంభీర్ కెప్టెన్సీలో 2012, 2014లో చాంపియన్గా నిలిచిన కోల్‌కతా జట్టు పదేళ తర్వాత గత ఏడాది మరోసారి ట్రోఫీని ముద్దాడింది. టీమిండియా మిడిలార్డర్ స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ సారధ్యంలో నైట్ రైడర్స్ 14 మ్యాచ్‌ల్లో 9 గెలిచింది. క్వాలిఫైయర్1లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టును ఓడించి ఫైనల్ చేరుకున్న కోల్‌కతా ఫైనల్లోనూ ఇదే ఫలితం పునరావృతం చేసింది. ప్యాట్ కమిన్స్ బృందాన్ని 8 వికెట్ల తేడాతో చిత్తు చేసి విజేతగా అవతరించింది. ఈ మ్యాచ్‌లో వెంకటేశ్ అయ్యర్ (26 బంతుల్లో 52 నాటౌట్) విధ్వంసకర ఇన్నింగ్స్‌తో విరుచుకుపడి మరో 57 బంతులు మిగిలి ఉండగానే జట్టు విజయాన్ని ఖరారు చేశాడు. అయితే, ఐపిఎల్ 2025 మెగా వేలానికి ముందు శ్రేయస్ అయ్యర్‌తో పాటు, వెంకటేశ్ అయ్యర్ కోల్‌కతా ఫ్రాంఛేజీని వీడారు. అయితే వెంకటేశ్‌ను కోల్‌కతా మళ్లీ భారీ ధర పెట్టి దక్కించుకుంది. అతడి కోసం ఏకంగా రూ.23.75 కోట్లు ఖర్చు చేసింది. ఇక రూ.1.50 కోట్లతో అజింక్య రహానేను కొనుక్కున్న నైట్ రైడర్స్ అతడిని సారథిగా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగా టీమిండియా టెస్టు జట్టు వైస్ కెప్టెన్‌గా పనిచేసిన రహానే దేశవాళీ క్రికెట్లో ముంబైకి విజయవంతమైన కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు.

## క్రిప్టో మార్కెట్లో ట్రంప్ జోష్!

**వాషింగ్టన్, మార్చి 3:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఒక్క ప్రకటన క్రిప్టో మార్కెట్లోకి 300 బిలియన్ డాలర్లను చొప్పించింది. ఆయన ఆదివారం రాత్రి ఐదు క్రిప్టో కరెన్సీలను అమెరికా వ్యూహాత్మక రిజర్వులుగా ఉంచాలనుకొంటున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఈ మేరకు ప్రెసిడెన్షియల్ వర్కింగ్ గ్రూప్ క్రిప్టో వ్యూహాత్మక రిజర్వులుఏర్పాటు చేసేలా పని చేయాలని మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ రిజర్వుల్లో ఎక్స్‌ఆర్‌పి, ఎస్‌వొఎల్ (సోలాన), ఎడిఎ (కార్డనో) కరెన్సీలను చేర్చాలన్నారు. ఆ తర్వాత గంటన్నరకు బిట్‌కాయిన్, ఎథర్‌ను కూడా చేర్చాలని పోస్టు పెట్టారు. గతంలో ట్రంప్ క్రిప్టోలపై ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేసిన సమయంలో కాయిన్ల పేర్లను ప్రస్తావించలేదు. ఇక వీటిని అమెరికా ఎలా నిల్వలు చేస్తుందనే అంశంపై మాత్రం వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. ఎక్స్‌ఆర్‌పి, ఎస్‌వొఎల్, ఎడిఎ విలువ 62శాతం పెరగ్గా, బిట్‌కాయిన్, ఎథర్ విలువ 10 శాతానికిపైగా పెరిగింది. వాస్తవానికి బిట్‌కాయిన్ ఫిబ్రవరి నెలలో కొంత విలువ కోల్పోయింది.



ఇప్పుడు మళ్లీ వేగంగా పుంజుకొంది. ఎన్నికల ప్రచారం సందర్భంగా కూడా ట్రంప్ క్రిప్టోలను బాగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. అప్పటికే అధ్యక్షుడిగా ఉన్న బైడెన్ మాత్రం మనీలాండరింగ్, మోసాల భయంతో వీటిని అణచి వేసేందుకు యత్నించారు. ఇక ట్రంప్ విజయం తర్వాత బిట్‌కాయిన్ ధర దూసుకెళ్లింది. ఆయన అధ్యక్ష కార్యాలయంలోకి రాగానే క్రిప్టోలపై పని చేయడానికి ఓ ప్రెసిడెన్షియల్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేశారు. ఈ సంస్థ అవసరమైన చట్టాలు, నిబంధనలు, తయారు చేయనుంది. ట్రంప్ అధికారంలోకి వచ్చాయ గతంలో క్రిప్టో కంపెనీలపై జరుగుతున్న చాలా వరకు దర్యాప్తులు నిలిచిపోయాయి.

## సెబి మాజీ చీఫ్‌కు హైకోర్టులో ఊరట

**ముంబై, మార్చి 3:** మాధవి పురి బుచ్‌కు కాస్త ఊరట లభించింది. మాధవి, మరో ఐదుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్న ముంబై ప్రత్యేక కోర్టు ఆదేశాలపై చర్యలు తీసుకోవద్దని బాంబే హైకోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. స్టాక్ మార్కెట్ మోసాలు, నియంత్రణ సంబంధిత ఉల్లంఘనల ఆరోపణలపై మాధవి పురిబుచ్, మరో ఐదుగురిపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని ఏసీబీని ముంబై ప్రత్యేక కోర్టు శనివారం ఆదేశించిన విషయం తెలిసిందే. దీనిపై మాధవి, హోల్ టైమ్ సభ్యులు అశ్వని భాటియా, అనంత్ నారాయణ్ జి, కమలేష్ చంద్ర వర్ష్నీ, బీఎస్ఈ చైర్మన్ ప్రమోద్ అగర్వాల్, సీఈవో సుందర రామన్ రామమూర్తిలు హైకోర్టులో వ్యక్తిగతంగా పిటిషన్లు దాఖలు చేశారు. వీరు దాఖలు చేసిన పిటిషన్లను బాంబే హైకోర్టు అత్యవసర విచారణకు స్వీకరించింది. ఈ నేపథ్యంలో ముంబై ప్రత్యేక కోర్టు ఆదేశాలపై మంగళవారం వరకూ చర్యలు తీసుకోవద్దని మహారాష్ట్ర అవినీతి



నిరోధక విభాగాన్ని జస్టిస్ శివకుమార్ డిగే ఆదేశించారు. సెబిమాజీ చీఫ్‌పై ఎఫ్ఐఆర్ స్టాక్ మార్కెట్ మోసాలు, నియంత్రణ సంబంధిత ఉల్లంఘనల ఆరోపణలపై సెబి మాజీ చైర్‌పర్సన్ మాధవి పురి బుచ్, మరో ఐదుగురిపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని ఏసీబీని ప్రత్యేక కోర్టు శనివారం ఆదేశించింది. నియంత్రణకు సంబంధించిన లోపాలు జరిగినట్లు, కుమ్మక్కు అయినట్లు ప్రాథమిక సాక్ష్యాధారాలు ఉన్నాయని, వీటిపై న్యాయమైన, నిష్పాక్షిక దర్యాప్తు అవసరమని తెలిపింది. దర్యాప్తును తాను పర్యవేక్షిస్తానని జడ్జి తెలిపారు. ఓ మీడియా రిపోర్టర్ దాఖలు చేసిన ఫిర్యాదుపై ఈ ఆదేశాలను ఇచ్చారు. ఓ కంపెనీని స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో మోసపూరితంగా లిస్టింగ్ చేశారని, ఇదంతా రెగ్యులేటరీ అథారిటీస్ చూసీ చూడనట్లు వ్యవహరించడం వల్ల జరిగిందని తెలిపారు. అదానీ విదేశీ ఫండ్లలో స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబి' ఛైర్ పర్సన్ మాధబీ పురీ బుచ్, ఆమె భర్తకు వాటాలు న్నాయని షార్ట్ సెల్లింగ్ సంస్థ, మార్కెట్ రీసెర్చ్ కంపెనీ హిండెన్‌బర్గ్ నివేదిక దేశవ్యాప్తంగా పెనుదుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సెబి చీఫ్‌కు పార్లమెంట్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమన్లు కూడా జారీ చేసింది. అయితే, ఆ తర్వాత విచారణ అనంతరం ఆమెకు క్లీన్‌చిట్ ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి.

## దలాల్‌స్ట్రీట్‌కు రెండు ఐపిఓలు!

**ముంబై, మార్చి 3:** ప్రముఖ టెలికం కంపెనీ భారతీ ఎయిర్‌టెల్ నుంచి త్వరలో రెండు పబ్లిక్ ఇష్యూలు రాబోతున్నాయి. ఎయిర్‌టెల్‌పేమెంట్స్ బ్యాంకు ఒకటి కాగా, డేటా సెంటర్ వ్యాపారమైన ఎన్ఎక్స్‌ట్రా రెండోది. ఇందులో ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంకు తొలుత ఐపిఒకు రానుంది. డేటా సెంటర్ వ్యాపారం తర్వాత పబ్లిక్ ఇష్యూగా వచ్చే అవకాశం ఉంది. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు ఈ విషయాన్ని వెల్లడించారు. ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంకు 2017లో కార్యకలా పాలు ప్రారంభించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసి కంలో రూ.700 కోట్ల ఆదాయాన్ని,రూ.18.5 కోట్ల నికరలాభాన్ని నమోదు చేసింది. 10యేళ్లలో లిస్టింగ్ కావాల్సి ఉన్నందున తొలుత ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంకు ఐపిఒగా తీసుకురానున్నారు. రాబోయే రెండేళ్లలో ఈ ఐపిఒ ఉండే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు భారతీ ఎన్ఎక్స్‌ట్రా పేరుతో డేటా సెంటర్ వ్యాపారం నిర్వహి స్తోంది. ఇందులో 75 శాతం వాటా ఎయిర్‌టెల్‌కు ఉండగా, కార్లే ఈక్విటీ సంస్థ 24 శాతం వాటా ఉంది. ప్రస్తుతం డేటా సెంటర్ వ్యాపారంలో ఈ కంపెనీకి



12శాతం మార్కెట్ వాటా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 231.8 కోట్లు లాభాన్ని ఆర్జించిన ఈ సంస్థ, 1,826 కోట్లు ఆదాయాన్ని నమోదు చేసింది. రాబోయే రోజుల్లో ఈ విభాగంలో మరింత పోటీ ఉండబోతోందని, తాము కూడా మరిన్ని పెట్టుబడులు పెట్టనున్నట్లు కంపెనీ తెలిపింది. ఎప్పుడో ఒకప్పుడు మోనటైజ్ చేయాలన్న ఆలోచనలో కంపెనీ ఉంది.

## వెయ్యి మందికి ఓలా ఎలక్ట్రిక్ ఉద్వాసన!

**ముంబై, మార్చి 3:** గత ఏడాది స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ తర్వాత భవిష్ అగర్వాల్ కలల ప్రాజెక్ట్ ఓలా ఎలక్ట్రిక్ లాభాల బాట పట్టేందుకు ప్రయత్నిస్తోంది. పెట్టుబడిదారుల నుంచి వస్తున్న హీట్ తగ్గించుకునే క్రమంలో స్టాక్ కొన్ని స్టెప్స్ ప్రారంభించింది. ఇందులో భాగంగా ఖర్చులను తగ్గించుకునేందుకు ఓలా ఎలక్ట్రిక్ మోబిలిటీ 1,000 మందికి పైగా ఉద్యోగులు, కాంట్రాక్ట్ వర్కర్లను తొలగించిందని వెల్లడైంది. దేశంలో ప్రముఖ స్కూటర్ తయారీ సంస్థ ఓలా భారీగా పెరిగిన నష్టాలను తగ్గించుకోవటానికి ఈ చర్యలకు ఉపక్రమించింది. సోఫ్ట్‌బ్యాంక్ గ్రూప్ కార్పోరేషన్ పెట్టుబడి మద్దతు పొందిన ఈ సంస్థ ప్రస్తుతం ప్రొక్యూర్మెంట్ నుంచి ఛార్జింగ్ ఇన్‌ఫ్రా వరకు అన్ని విభాగాల్లోనూ ఉద్యోగుల తొలగింపులు చేపట్టింది. గడచిన 5 నెలల కాలంలో కంపెనీ రెండోసారి జరుగుతున్న ఉద్యోగుల తొలగింపులు కావటం గమనార్హం. సంస్థ ఈనెల ఆగస్టులో స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అయిన తర్వాత ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్న క్రమంలో ప్రస్తుత పరిస్థితులు కొనసాగుతున్నాయి. గత డిసెంబరు త్రైమాసికంలో సంస్థ నష్టాల్లో 50శాతం పెరుగుదలను నమోదు చేయటం తెలిసిందే. అలాగే ఇటీవల భారతదేశ మార్కెట్ రెగ్యులేటర్ అండ్ వినియోగదారుల రక్షణ సంస్థల నుండి కంపెనీ విమర్శలు ఎదుర్కొంది. గత ఏడాది నవంబరులో సుమారు 500 మంది ఉద్యోగులు తొలగించబడ్డారు. అలాగే ఓలా తమ కస్టమర్ సంబంధాల కార్యకలాపాలను ఆటోమేటింగ్ చేయడానికి చర్యలు తీసుకుంటుంది. ఈ తొలగింపు ప్రణాళికలు వ్యాపార అవసరాల ప్రకారం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. కంపెనీ తన కార్యకలాపాలను ఆటోమేటెడ్ చేయడం ద్వారా మెరుగైన మార్జిన్లు, తగ్గిన వ్యయాలు మెరుగైన




కస్టమర్ అనుభవం అందించాలని చూస్తున్నట్లు ఓలా ప్రతినిధి వెల్లడించారు. మెరుగైన ఉత్పాదకత అందించడానికి ఇది దోహదపడుతుందని తెలుస్తోంది. ఓలా తన షోరూమ్‌లు, సర్వీస్ సెంటర్లలో ఉన్న ఫ్రంట్‌ఎండ్ సేల్స్, సర్వీస్ అండ్ వేర్‌హౌస్ సిబ్బందిని కూడా తొలగిస్తోంది. బెంగళూరులోని ఈ సంస్థ తాము సరఫరా, డెలివరీ వ్యూహాలను మార్చుకుంటూ వ్యయం తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నట్లుచెప్పారు. ప్రస్తుతం స్టాక్‌మార్కెట్లలో ఓలా ఎలక్ట్రిక్ షేర్లు తమ ఆల్‌టైమ్ హై స్థాయిల నుంచి 60శాతం క్షీణించాయి.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్న సూచీలు, స్వల్ప నష్టాలతో ట్రేడింగ్‌ను ముగించాయి. ముఖ్యంగాహెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్‌లో అమ్మకాలు సూచీలను పడేశాయి. రంగాల వారీగా చూస్తే ఐటి, మెటల్, ఆటో, ఫార్మా, రియాల్టీ, హెల్త్‌కేర్ రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించగా, బ్యాంకింగ్, ఆయిల్ అండ్ గ్యాస్ షేర్ల అమ్మకాలు ఒత్తిడి ఎదుర్కొన్నాయి. చివరికి సెన్సెక్స్ 112.16 పాయింట్లు నష్టపోయి 73,085.94 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 5.40శాతం నష్టపోయి 22,119.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 2 పైసలు పుంజుకొని రూ.87.35 వద్ద నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, అదానీ పోర్ట్స్, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టపోయాయి. అల్ట్రాటెక్ సిమెంట్, భారతీఎయిర్‌టెల్, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ దర 72.42 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 2877 డాలర్ల వద్ద ట్రేడయింది.



# వాణిజ్యం

## బోనస్, వేతన పెంపుపై కాగ్నిజెంట్ సిఇఒ క్లారిటీ!

**ముంబై, మార్చి 3:** కాగ్నిజెంట్ సిఇఒ రవికుమార్ ఇటీవల జరిగిన టౌన్ హాల్ సమావేశంలో సంస్థ ఉద్యోగులకు బోనస్, ఆలస్యం అయిన జీతాల పెంపుల పత్రాల గురించి ఉద్యోగులతో మాట్లాడారు. వాస్తవానికి ఇది ఉద్యోగుల ఆందోళనలను పరిష్కరించడానికి, సంస్థ పరిహారం ప్రణాళి కలపై స్పష్టత ఇవ్వడానికి ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశంలో సీఈవో ఉద్యోగుల ఆందోళనలను అంగీకరించారు. ముఖ్యంగా వేతన పెంపులపై మాట్లాడుతూ, వాస్తవానికి వీటిన ఏప్రిల్‌లో జరగాలని నిర్ణయించబడినప్ప టికీ, ప్రస్తుతం కొన్ని కారణాల వల్ల ఆగస్ట్ వరకు వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆలస్యానికి కారణాన్ని వివరిస్తూ, కంపెనీ ఆర్థిక లక్ష్యాలు, మార్కెట్ పరిస్థితులతో సరిగ్గా సరిపోలడానికి ఒక వ్యూహాత్మక నిర్ణయమని చెప్పుకొచ్చారు. అయితే సంస్థ హామీ ఇచ్చిన పెంపులను గౌరవించడంలో నిబద్ధత




ఉందని, అయితే ఇది కొంత మేరకు ఆలస్యంగా జరుగుతోందని స్పష్టం చేశారు. ఇదే సమయంలో సిఇఒ రవి కుమార్ బోనస్ నిర్మాణంపై కూడా కీలక కామెంట్స్ చేశారు. కంపెనీ అర్హత గల ఉద్యోగులు తమ బోనస్‌లను ప్రణాళిక ప్రకారం అందుకుంటారని తెలిపారు. సమయానికిగాను చెల్లింపులు జరిపేందుకు కృషి చేస్తున్నట్లు ఉద్యోగులకు హామీ ఇచ్చారు. మాఉద్యోగులు వారి కష్టపడి పనిచేసిన దానికి తగినంత న్యాయం చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. కంపెనీ ఈ మార్చి నెలలో బోనస్లు అందజేయనున్నది. ఈ బోనస్‌లు పొందడానికి అర్హులైన ఉద్యోగులు మార్చి 10 నాటికి బోనస్ లెటర్స్ మెయిల్ ద్వారా పొందుతారని స్పష్టం చేశారు. ఎలాంటిసవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ కంపెనీ వృద్ధి, ఆవిష్కరణలపై దృష్టిని తప్పించటం లేదని వెల్లడించారు. కంపెనీ ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకుని భవిష్యత్తు విజయాలను సాధించటానికి ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ వంటిరంగాల్లో వ్యూహాత్మక పెట్టుబడులపై దృష్టి పెట్టడంపై నమ్మకంగా ఉన్నట్లు తెలిపారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.